
ఆంధ్ర
సచిత్రవార
పత్రిక

40 పైసలు

14-11-69





నేడే చూడండి!
సురేష్ మూవీస్ సమర్పించు
సిపాయి చిన్నయ్య
నిర్మాత డి. రామానాయుడు
దర్శకత్వం. జి.వి.ఆర్.శేషగిరిరావు సంగీతం యం.యస్.విశ్వనాథం మాటలు భమిడిపాటి, ఆత్రేయ పాటలు ఆత్రేయ, ఆరుద్ర, దేవులపల్లి, దాశరథి

ఉత్తరాలు

కథలు

రచయిత్రి భర్త' అన్న కథ ఎంతో సహజంగా హృదయం కదిలించేదిగా వుందో చెప్పలేము. ముందు ముందు గూడా మీ పత్రికలో ఇంత సహజమైన కథలే ఎందరో రచయిత్రులకు కనువిప్పు కల్గించేవిగా వుండే కథలనే ప్రచురించ గలరని మా అందరి విశ్వాసము. పోతే రచయిత్రి భర్త రచన చేసిన వారు తమ స్వీయగాథనే, రాయలేదు కదా అన్న అనుమానం గూడా రాక మానటం లేదు! ఇంత సహజమైన కథను చదివిన మీదట ఎవరికైనా ఈ రకం అనుమానమే వస్తుందేమో! ఏమైనా మా అందరి శుభాకాంక్షలను, మా అందరి సానుభూతిని కూడా రచన చేసిన వారికి అందజేయ మనవి.

ఈ కథ చదివి నప్పటి నుంచి కుక్కల్ని, పిల్లులను, పిట్టలను చూస్తుంటే గత జన్మలో ఇవన్నీ రచయిత్రుల భర్తలేమో అన్న భావనతో బాధ, సానుభూతి కలుగుతున్నాయి.

ఈ భావం గల రచయిత్రుల భర్తలకు కనీసం వచ్చే జన్మలో నైనా తాము కోరే జన్మలను ప్రసాదించాలని సృష్టికర్తను కోరుతూ, ఈ వుత్తరం ముగిస్తున్నాము.

కృతజ్ఞతతో—కొందరు పతితలు, పాఠకులు,
అరుణాబాస్కర్, కవితాలలిత్, వినయ
కుమార్, భానుమతీచంద్రనాథ్, లక్ష్మీరాజ్,
పాండు, కేశవ్. వినాయక్‌రావ్,
రామ్మూర్తి, పద్మారావు, రంగనాధ
శాస్త్రి & కేవల్ కిశోర్,
(హైదరాబాద్)

* * *

"కనువిప్పు" కథ చాలా బాగుంది. కథలోని పాత్రలు కళ్ల ఎదుట కదిలినట్లున్న చదువుతున్నంత సేపూ ఒక కుటుంబము ఎదురు గుండా కనిపిస్తున్నట్లున్న అనిపించింది. యిటువంటి కథలు చదివి చాలా రోజులు అయిందనుకుంటా. నిజంగా, కళ్యాణి వంటి కోడళ్ళు, పార్వతమ్మ లాంటి ఉత్తమ తల్లులు ఎందరు వున్నారో కదా. పాత్రలకు జీవం పోసి, కథను చివరికంటా ఆసక్తిగా చదివించి సుఖాంతము చేసిన రచయిత్రి, సోదరి వలివేటి నాగచంద్రావతి గార్కి అభినందనలు తెలియపరుస్తున్నాను. యీ కథ అందర్కి కనువిప్పు కాగలదని, ఆశిస్తున్నాను.

చాగంటి మల్లికాంబ
(ఎనమదుర్రు.

* * *





బందీ గోడ్రెజ్ నం.1లో చేయబడింది

గోడ్రెజ్ నం.1 యొక్క మృదు మధురమైన గులాబీ పరిమళం, స్నానంచేసిన తరువాత, చాలా సేపు మీ వెనువెంట తారాడుతూ ఉంటుంది. మీగడ వంటిదాని పుష్కలమైన నురుగు మీచర్మాన్ని లాలిస్తుంది; దానిని అధిక సౌందర్యవంతం చేస్తుంది.

గోడ్రెజ్ నం. 1 విస్తారమైన మన్నిక గల సౌందర్యపు సబ్బు.

Interpub: G. S. No. 1/IA

ఉత్తరాలు

కుమారి పరిమేటి నాగచంద్రావతిగారు వ్రాసిన "కనువిప్పు" ఎంతో ఆహ్లాదకరంగా వుంది.—[20—10—69] కటికచేదు క్వయినాకు చక్కెరవు పూతబెట్టి పిల్లలచేత మిటాయి తినిపించిన రీతిగా అందరిచేతా నవ్వుతూ మింగించేలాగా, కాపురాలను బాగుపరచ చేయగల్గిన మాటలను మధ్యపెట్టి పిల్లలకు ఉత్సాహకరమైన "కల్యాణి" పలుకులు వాటికి విరుగుడుగా "కమల" మాటలు.

శిరం మారుతి, (కొల్లూరు)

ముఖచిత్రం

ఈ నా లేఖను మీ పత్రికలో ప్రచురించకపోయినా ఫర్వాలేదు. ప్రచురించరనీ నాకు తెలుసు. కాని ఈ లేఖను మీ చెత్తబుట్టకు దాఖలు చేసే ముందు ఒకసారి సాంతం చదివితే చాలు.

గాంధిజీ శతజయంతి ఉత్సవ సందర్భంగా చాలా పత్రికలు గాంధిగారి ముఖచిత్రంతో వెలువడ్డాయి. కాని మీ [మా] పత్రిక అందుకు విభిన్నంగా మానవుడు సాధించిన వైజ్ఞానిక ప్రగతికి ప్రతిబింబమైన ఫొటోతో ప్రచురితమయింది. అది మాకెంతో ఆనందాన్ని కలిగించింది. గాంధి ఆశయాలు నామరూపాలు లేకుండా పోతున్న ఈరోజుల్లో, మహాత్ముని పేరు తలవడానికే సిగ్గుపడవలసిన ఈ రోజుల్లో ఆ మహానుభావుని ముఖచిత్రంతో మీ పత్రికను వెలువరించక పోవడమే మీరు మాకు చేసిన మేలు. కాని మీరు ప్రచురితం చేసిన ముఖచిత్రం కూడ నేటి మనదేశ పరిస్థితులకు తగినట్లుగా లేదేమో!? అదే నేడు మనదేశానికి స్లోగన్‌గా నిల్చిపోయిన, కుటుంబ నియంత్రణ చిహ్నంను ముఖచిత్రంగా వేసి వుంటే మేమింకా ఆనందించే వాళ్ళం.

ఆరణి అప్పారావుగారు గాంధివి బూజు భావాలన్నారు. చిన్నసవరణ పవిత్రమైన గాంధి భావనలకు మనవారు ఏనాడో బూజు పట్టించేశారు. అంత మాత్రాన అవి బూజు భావాలు కానేరవు. బూజు మరుగున నిల్చిపోయిన భావాలు మాత్రమే.

ఇందుకూరు బాలకృష్ణారెడ్డి. (మెప్పాడి)



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 14—11—'69
శ్రీ సౌమ్యనామ సం॥ కార్తీక మా॥ శుద్ధ పంచమి

సంపుటము: 63 సంచిక: 9

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

'భలేతమ్ముడు'లో కె. ఆర్. విజయ

కథలు:


కర్త—కర్మ—క్రియ — 24
మనిషికి మరో మలుపు — 52

సీరియల్ నవలలు:

పరిలిప్తం — 16
మనుషులూ—మమతలూ
(కొత్త సీరియల్ ప్రారంభం) — 32
ఆశలూ—అనుభవాలూ — 40

వ్యాసాలు, శీర్షికలు. సినిమా:

ఉత్తరాలు — 2, ఊమెన్ కార్టూన్ — 5, న్యూఢిల్లీ లేఖ — 6, శుక్రవారం విపరీతం — 8, తెలంగాణా ఎందుకు వేరుపడాలి ? — 10, ధర్మపథం — 23, వారఫలం — 38, ప్రశ్నావళి — 50, లేఖావాణి—60, చిత్రసమీక్ష — 61, మీకుతెలుసా ?, సినిమా—62, సినిమాడైరీ—63,


కాంగ్రెసు
పడవలో ఉన్నప్పుడు మార్క్సిస్టు నేతల భారం
బెంగాల్ యునైటెడ్ ఫ్రంట్
పడి పోతానేమోనని భయంగా ఉంది
బాట్స్‌మన్‌కి క్లిష్ట పరిస్థితి
దినేష్ సింగ్
విదేశ విధానం
అనిశ్చిత పరిస్థితి
OOMMEN

మ్యాకవిల్లీ లేఖ

1971 లోనే ఎన్నికలకి మేడమ్ గాంధీ ఎత్తు

ఆ రోజుల్లో సెంట్రల్ లెజిస్లేటివ్ ఎసెంబ్లీ ఉండేది. అందులో చమత్కారంగా మాట్లాడ గలిగేవారు ఉండేవారు. సభ కార్యక్రమం వీరి మూలంగా ఎంతో సరసంగా ఉండేది. అసలు అప్పటి సభలో కొందరి సభలలోని గౌరవ మర్యాదలె వేరు.

మాంటెగ్ ఫోర్డ్ సంస్కరణలు జరిగిన తర్వాత ఏర్పడిన శాసనసభ [రెండవ కేంద్ర శాసనసభ లేక లెజిస్లేటివ్ ఎసెంబ్లీ] నిండా ఎందరో మేధావులు ఉండేవారు.

భారతదేశంలో పేరు సంపాదించిన వారు లేరని అన్నా అతిశయోక్తి కాదు. ప్రభుత్వం పక్షం నుంచి సర్ సాలెప్ జర్మాహాయిరి ఉండేవారు. [వారు ఇటీవలే మరణించారు.] ప్రతిపక్షం నుంచి నేటి ప్రధానమంత్రి తాతగారు పండిత మోతీలాల్ నెహ్రూ ఉండేవారు. సభలో కెల్లా ప్రసిద్ధి పొందిన చమత్కారం కబీరుద్దీన్ అనే అహ్మద్ అనే ఆయన నవ్విస్తూ ఉండటంచేత అందరూ ఆయన్ని 'స్నైబాల్' లేక సంయుమొక్క అని పిలిచేవారు!

పనికేది ఎప్పుడు ?

ఒకసారి పండిత నెహ్రూగారు మాట్లాడుతూ— 'పొద్దునా, మధ్యాహ్నం, సాయంత్రం వేళ ప్రభుత్వం తలుపులు తెరుస్తున్నాము. రాత్రివేళలకూడా..' అంటూ ఉండగా శ్రీ కబీరుద్దీన్ లేచి— 'అయితే పండిట్ జీ, మీరు పనిచేసేది ఎప్పుడు?' అని అడిగారు. సభ నవ్వులతో మారు మోగింది. పండిత నెహ్రూగారు కూడా ఒక్కక్షణం నిరుత్తరులైపోయారు!'

ఈకథ ఇక్కడ చెప్పవలసిన అవసరం ఏమిటి? మన ప్రధానమంత్రి చేసే ఉద్యోగం గురించి— ఈ ఉద్యోగం కోసం భారతదేశ ప్రజలు వారికి జీతం ఇస్తున్నారు కదా!— తగిన ప్రశ్నలు ఉదయిస్తే మోనని. 1969లో వారూ, వారి సహచరులూ విదేశాలు విరివిగా తిరిగారు. వారు దక్షిణ అమెరికా సందర్శించారు. ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, జపాన్, ఇండోనేషియా, మలేసియాలు తిరిగి వచ్చారు. ఇక బెంగుళూరు కాంగ్రెసు సమావేశం తర్వాత వారు తమ కీర్తి ప్రతిష్ఠల అభివృద్ధిలో మునిగి ఉన్నారు. రాళ్లు పగలగొట్టేవారు, బళ్లులాగే వారు, బళ్లు తోలేవారూ వారిని గురించి ఏమనుకుంటున్నారోనని వారు యోచించి నడుచుకుంటున్నట్టు తోస్తుంది. అందుకోసమే కొందరు కమ్యూనిస్టులు ఏర్పరచిన సమావేశాలలో బాంకుల జాతీయకరణం గురించిన ప్రశంసలు వారిమీద వర్షించటం జరిగింది. ఇది ఇలా ఉండగా వారికీ, 'సిండికేట్' అనబడే పాత కాంగ్రెసు నాయకుల వర్గం ఒకదానికీ కుదరని విరోధాలు పెరిగాయి. ఈ విరోధాలు అంతకి ముందే, అంటే బెంగుళూరు కాంగ్రెసు సమావేశం జరుగక ముందే, మొదలయ్యాయి. ఏమంటేనేమి, సిండికేట్ వర్గంవారు నేటి దాకా ప్రతియుద్ధంలోనూ ఓడిపోయారు. ఈ విరోధాలవల్ల ప్రధానమంత్రి కాలం అంతా ఉపాయాలని ఆలోచించటంలోనే సరిపోయింది.

కీర్తి వృద్ధి

కీర్తి పెరగటానికి వారు ఉత్తరప్రదేష్, త్రిపురా, లక్కదీవులు, మదరాసు, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రాలని పర్యటించారు. ఇంకా నాలుగు రాష్ట్రాల పర్యటనలు ప్రారంభం అవుతున్నాయి.

కబీరుద్దీన్ ఆలీ నారి తాతగారిని, 'మీరు పనిచేసేది ఎప్పుడు?' అని అడిగారు. నేడు ప్రధానమంత్రిగా, ఆర్థికమంత్రిగా కూడా పనిచేసే మేడమ్ ఇందిరాగాంధి గారిని ప్రజలు 'మీరు మీ ఆఫీసు పని ఎలా చేస్తున్నారు?' అని అడగవచ్చుకదా! నేటి పరిపాలనా పద్ధతుల ప్రకారం ప్రభుత్వరంగంలో ఎవరినయినా నియమించాలన్నా, తీసివేయాలన్నా వీరి సంతకం కావాలి. వారు విదేశాలు తిరుగుతూ ఉంటే ఇది ఎలా సకాలంలో వీలవుతుంది? అన్నీ ఆలస్యం అవుతాయి కదా?

పరిపాలన

పరిపాలన దృష్ట్యా నేడు కాంగ్రెసులో జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం ముగియటం అవసరం. కాంగ్రెసు నాశనం అవటమేకాక దినసరి పరిపాలన కూడా దీనివల్ల చెడిపోతోంది.

ఈ హడావుడిలో, తమ విజయసాధన కోసం, మేడమ్‌గాంధిగారు దేశాన్ని, సామాన్య ప్రజని పూర్తిగా మర్చిపోయారనవచ్చు, అసలు బెంగుళూరు సమావేశం తర్వాత వీరు సామాన్య భారత పౌరుని పేరుని తమ ప్రయోజనాల కోసం చక్కగా వినియోగించుకుంటూ వస్తున్నారు.

ధరలు, రాజకీయాలు

ఢిల్లీ గురించి కొంచెం చెప్తాను. పశ్చిమబెంగాలు పరిస్థితికన్నా మెరుగుగా ఉన్నప్పటికీ రాజధానిలో శాంతిభద్రతలు సంతృప్తికరంగా లేవు. దానికితోడు జీవనవ్యయాలు అతి శీఘ్రంగా పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితులలో సామాన్య పౌరుడికి కాంగ్రెసు అధ్యక్షుడు గెలిస్తే ఏమిటి? ఓడిపోతేనేమిటి? అసలు కాంగ్రెసు ఉంటే ఏమిటి,' పోతే ఏమిటి? సామాన్య పౌరుడికి కావలసినది సవ్యమయిన పరిపాలన, తినేందుకు తిండి, కట్టుకునేందుకు బట్టలు, ఉండేందుకు ఇల్లు— ఇవే. ప్రధానమంత్రిగారు ఎప్పుడూ పేదవారిని గురించి మాట్లాడుతారు, వారు ఇంతదాకా ఢిల్లీలో ఒక్క మురికివాడకి కూడా వెళ్లి చూసి రాలేదు. . . . . . .

సిండికేట్ ప్రధానమంత్రితో పోట్లాడే నేర్పు లేదు. ఈ వర్గంవారికి పార్టీలో కావలసినంత పట్టు లేదు. డబ్బు లేదు, అధికారం లేదు.

బ్రాహ్మణ నియమాలు

ఒక కాలంలో బ్రాహ్మణులు అనేవారు—బ్రాహ్మణులు బట్టలు ఆరవేసినవీధి వెంబడి శూద్రులు నడవరాదని. పిష్టాలు కొందరు ఈ సిద్ధాంతాన్ని అనుసరించి బ్రిటిషు సైనికులు వచ్చేదారి మీద తమ ధోవతులు ఆరవేశారుట. కాంగ్రెసు అధ్యక్షుని విధానాలు ఇలాగే ఉన్నాయి. ఆయన ఆరోగ్యం ఎప్పుడూ బాగుండదు. కాని చురుకుగా మాట్లాడుతూ ఉంటారు. సంతకాల యుద్ధం తప్పు, అని శ్రీముఖాలు వెలువరించారు. ఈ విధంగా మాట్లాడి ఆయన తమకి తామే హాని చేసుకుంటున్నారు. ఒకసారి ఓడిపోయిన తర్వాత ఆయన ఊరికే ఉండవలసింది. అలాకాక శాంతి రాయబారాలు చేయిస్తున్నారు. శ్రీ హితేంద్రదేశాయి ద్వారా కబురుపెట్టారు. దీనిని మేడమ్‌గాంధిగారు లెక్కచెయ్యలేదు. తర్వాత శ్రీటి. టి. కృష్ణమాచారిగారి ద్వారా కబురు పెట్టారు. ఆ తర్వాత మైసూరు ముఖ్యమంత్రి వెళ్ళి మాట్లాడి చూసి ప్రధానమంత్రి అలక్ష్యానికి పాలయ్యారు. అంతేకాదు, బాద్‌షాఖాన్ సహాయం కూడా శ్రీ నిజలింగప్పకి కావలసి వచ్చింది. ఇదీ వ్యర్థం అయింది. కాంగ్రెసు అధ్యక్షుడు పరువు పోయేట్లుగా నడుచుకో కూడదు.

. మేడమ్‌గాంధిగారు తమ విజయం ఖాయం అని తిరిగి చూడకుండా ముందుకి వెళ్ళిపోతున్నారు.

సంతకాల ఉద్యమం

ఒక చిన్న జోక్ ఉంది. అది ఏమిటంటే, నాయకులందరిమందికి సరిగా అ. భా. కా. సం. వారు త్వరలో సమావేశం ఒకటి కావాలని కోరుతున్నారు

స్తాని సంతకాల ఉద్యమం ద్వారా గ్రహించవచ్చు. ఈ సమావేశం ముఖ్యోద్దేశం శ్రీ నిజలింగప్పని పనిలో నుంచి తీసివెయ్యటమే. మేడమ్ ఇందిరాగాంధిగారు శ్రీ నీలం సంజీవరెడ్డిగారి దాఖలు పత్రంమీద తమ సంతకం పెట్టారు. కాని, వారి ఓటమికి కారకు లయ్యారు. సంతకాలు, పెట్టినవారంతా మేడమ్ గాంధిగారి శ్రీముఖాన్ని స్వీకరిస్తారా?

ఏది ఎలా ఉన్నా, ఆమె తమ ఉపాయాన్ని స్పష్టంగా చెప్పారు. తమకి అనువుగా ఉండే కార్యాచరణసంఘం ఆమెకి కావాలి. శ్రీయుతులు కామరాజు, నిజలింగప్ప, మొరార్జీదేశాయి, ఎస్. కె. పాటిల్, రామ్‌సుభాగ్ సింగ్‌లని ఆమె తమ కొత్త కార్యాచరణ సంఘంలో ఉండనివ్వరు. అసలు ఆమె ఉండనిచ్చినా వీరు ఉండ రాదు, వారు ఏ మాత్రం అభిమానం కలవారయినా. సుభాష్‌చంద్రబోసు కార్యాచరణ సంఘంలో మహాత్మా గాంధి, శ్రీ నెహ్రూ, సర్దార్‌పటేల్‌లు చేరలేదు.

మేడమ్‌గాంధీ అసలు ఎత్తు

మేడమ్‌గాంధి ఉపాయం చాలా పెద్దది. 1971 లో కేంద్రసభలకి సార్వత్రిక ఎన్నికలు జరపాలని వారి ఎత్తు. (అంటే నియమిత కాలంకన్నా ఒక ఏడాది ముందు) కాంగ్రెసుకార్యాచరణ సంఘం చేజి క్కితే ఆమె నిలబెట్టిన ప్రత్యర్థులే కాంగ్రెసు తర పున పోటీ చేస్తారు. అయితే వారందరూ గెలు స్తారా? గెలిచి ఆమెనే మళ్లీ ఎన్నుకుంటారా? సం. సో. పా., ప్ర. సో. పా., స్వతంత్ర పార్టీలు పెద్దగా బలం కలవి కావు— వాటి నాయకులు ఎంత గొడవ చేసినప్పటికీ. జరగపోయే యుద్ధం చీలి పోయిన కాంగ్రెసు వారు, కమ్యూనిస్టులు, జన సంఘం వీరిమధ్యనే జరుగుతుంది. బీహారులో పాత కాంగ్రెసువారు అధికార అభ్యర్థికి ఎదురుగా తమ అభ్యర్థులని నిలబెట్టేవారు, లేదా అధికార అభ్యర్థికి ఎదురుగా పని చేసేవారు.

ఎప్పుడు ప్రధాని...

మేడమ్ గాంధిగారు ఎన్నో వివాదాలు సృష్టించ వచ్చు, వారి దుస్తుల రంగులు మార్చుకొనవచ్చు, కాని, వారి ముఖ్యోద్దేశం ఎన్నికల తర్వాత ప్రధాన మంత్రిగా ఉండటమే. ఈ రకం హామీకోసం ఆమె నెమ్మదిగా అడిగి చూశారు. అది ఆమెకి దొరకలేదు. 1972 దాకా ఆమెకి భయం లేదని శ్రీ నిజలింగప్ప అన్నారు. ఆమెమాత్రం సంవత్సరాల తరబడి పదవి లోనే ఉండాలనుకుంటున్నారు.

శ్రీ కామరాజు తప్ప తమకి తాముగా వెళ్లిపోయే కాంగ్రెసు వారు ఎవరూ లేరు. వారిని ఎవరయినా గెంటాలి, లేదా దేవుడు పయికి పిలవాలి.

కాంగ్రెసు అవసానదశలో ఉంది. పాత పోయి కొత్త రావటమేమంచిదేమో!

* * *

తుదిమాట— ఆరు నెలల క్రిందనే ఈ విలేఖరి అన్నాడు, మేడమ్‌గాంధి నాయకత్వం కాంగ్రెసు వినాశానికి కారణంకాగలదని. కాంగ్రెసు నాశనం చురుకుగా సాగుతోంది.

—శ్రీ కృష్ణ

కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య

కడుపునొప్పి భరించలేని ఎనిమిది నెలల పూర్ణ గర్భిణి తాయమ్మాళ్ [21 సం. వయస్సు] నూతిలో దూకి ఆత్మహత్య చేసుకుందట. ఇది కావేరీపట్నానికి చెందిన మిట్టఅళ్ళి అనే వూరులో జరిగింది. బుర్రున చంద్రమండలానికి ఎగరడం మానేసి, యిలాటి వ్యాధులకు మందు కనిపెట్టకూడదూ యీ విజ్ఞాన శాస్త్రవేత్తలు? అదేమన్న ముక్క! మనం చెప్పినట్టు వాళ్ళు వినాలా!

* * *

కడమద్దై అనే వూళ్ళో శ్రీనివాసన్ అనే అతను తన భార్య కణ్ణు అమ్మాళ్‌కూ, అదే వూరుకు చెందిన సుబ్బన్ అనే అతనికీ అక్రమ సంబంధం వున్నట్టు పసిగట్టి, వారి మీద నిఘా వేసి ఇద్దరూ కలిసి వుల్లాసంగా వున్నపుడు పట్టుకుని, కోపావేశంతో సుబ్బన్‌ని కొడవలిలో నరికేశాడట. ఆసుపత్రిలో చేర్పించిన సుబ్బన్ కాస్సేపటికి చనిపోయాడట. కోర్టు శ్రీనివాసన్‌కు యావజ్జీవ శిక్ష విధించింది.

* * *

కొడుకు పెళ్ళి ఊరేగింపు [పెళ్ళికిముందు] లో నడుస్తున్న తండ్రి వున్నట్టుండి క్రిందపడి చనిపోయాడట. రామనాథపురానికి చెందిన ఉలఘుం పేట గ్రామవాసి 45 ఏళ్ళ మాణిక్యం సెట్టియార్ కి అసలు గుండెజబ్బు వుందట. ఊరేగింపు జనంతో నడుస్తుండగా గుండె నొప్పి వచ్చి, క్రిందపడి, అక్కడికక్కడే చనిపోయాడట ఆయన. తండ్రి శవం మీద పడి ఏడ్చినా, పెళ్ళికొడుకు పెళ్ళిని వాయిదా వేయక, మిగతా శుభకార్యాన్ని కానిచ్చేసి, పెళ్ళి అయ్యిందని అనిపించుకున్నాడట.





బలాత్కారం—భయం—కత్తిపోటు

ఆరూర్ తాలూకా ఆలరపట్టి అనే వూరుకు చెందిన 18 ఏళ్ళ కావేరి అనే అమ్మాయి వంటరిగా ఒక చేనులో గడ్డి కోసుకుంటుంటె గోవిందన్ అనే యువకుడు ఆమెను బలాత్కరించబోయాడట. దాంతో ఆమె కేకలు వేసేసరికి, భయపడి గోవిందన్ ఆమెను యిష్టారాజ్యంగా చేతులమీద, ముఖం మీద కత్తితో పొడిచి పారిపోయాడట. చావు బ్రతుకుల మధ్య కావేరి ఆసుపత్రిలో వుంది.

అధికారిని శిక్షించాలని 600 మంది ఆందోళన

ఢిల్లీ రాజేంద్ర ప్రసాద్ రోడ్డులో 25నవతేదీన రయ్యిన పోతున్న కారొకటి తనకు ఎదురు వచ్చిన సైకిలును గుద్ది, ఆసైకిలు తొక్కుతున్న 60 ఏళ్ళ వృద్ధుణ్ణి పొట్టన పెట్టుకుందట. పోలీసులు వెంటనే అక్కడికి వచ్చి శవాన్ని తీసేసి నేల శుభ్రంకూడా చేసేశారట. ఇంతకీ ఆ కారు నడిపిన ఆయన పెద్ద హోదాలోవున్న ప్రభుత్వ అధికారట. ఆయనను వదిలేయడం అన్యాయమనీ ఆయన చేతికి అరదండాలు వేసి శిక్షించాలనీ ఓ ఆరువందల మంది పౌరులు అల్లరి చేస్తే పోలీసు వారిమీద బాష్పవాయుప్రయోగం చేసిందట. బెయిలు మీద ఆయనను విడిచిపెట్టడం చట్ట విరుద్ధం కాదని అధికారం చెప్పిందట.


* * *

అశాంతి—ఆత్మహత్య

తిరుపత్తూరు కాకా కంగర్రై అనే వూరులో 22 ఏళ చిన్నత్తాయ్ అనే ఆమెకూ, ఆమె భర్తకూ అనునిత్యం పడేదికాదట. ఈ దెబ్బలాటకూ అశాంతికి భరించలేక చిన్నత్తాయ్ తన ఆరునెలల పసిగుడ్డును, రెండున్నర సంవత్సరాల పిల్లాడినీ నూతిలో పడేసి, తనూ దూకి ఆత్మహత్య చేసుకుందట. మొత్తం ముగ్గురూ చనిపోయారు. పిల్లల్ని చంపిన ఆ తల్లి బ్రతికుంటే మాత్రం చట్టం వూరుకుంటుందా! పిల్లల్ని కనినందుకు పారితోషికం అనేది యివ్వక పోయినా, చంపితేమాత్రం చట్టం శిక్షిస్తుంది. —ఇటీజ్ ది డ్యూటీ ఆఫ్ లా— అట!

భార్యా భర్తల ఆత్మహత్య

మాపక్కింట్లో భార్యా భర్తలిద్దరూ చనిపోయి వున్నారు. ఆవటాని యిరుగు పొరుగులు యిచ్చిన రిపోర్టుతో వచ్చిన పోలీసులు ఆ జంట చావు ఆత్మహత్య అని తేల్చారట. 28 సంవత్సరాల హరి



సింగ్ కొన్నాళ్ళుగా ఏదో దీర్ఘవ్యాధితో బాధపడుతున్నాడని, కనుక భార్యాభర్తలావిధంగా తమ జీవితాలను అంతం చేసుకుని వుండవచ్చనీ పోలీసు కథనం. ఇది మీరట్‌కు చెందిన ఈశ్వర్‌పూరిలో జరిగింది. గాపోయినా, తను వ్యాధితో బాధపడి ఆత్మహత్య చేసుకుంటూ కూడా భార్యనూ తీసుకు పోవటం ఏమిటి? ఏమిటో!!!

* * *

50 ఏళ్ళ కాళియప్పన్ అనే అతనికి, అతని తమ్ముడు 45 ఏళ్ళ వెంకట రామన్‌కూ భూమి విషయంలో తగాదా వచ్చి అది రగడగా మారిపోయిందట. దాంతో కాళియప్పన్ ఒక పని ముట్టుతో తమ్ముని తలమీద శక్తికొద్దీ బాదాడట. వెంకటరామన్ తల పగిలి నెత్తురు వరదలై, ఆసుపత్రిలో చికిత్సకు ముందే చనిపోయాడట—

ఆశి వెంతటి రక్తసంబంధాన్నయినా లక్ష్యపెట్టదు. ...మూలమిదం జగత్.


వంటరితనాన్ని భరించలేక యువతి ఆత్మహత్య

25 సంవత్సరాల స్త్రీశవం ఉత్తర ఢిల్లీకి చెందిన హౌజ్ కాస్ అనే ప్రాంతంలో ఒకనూతిలో దొరికిందట. ఆమెపేరు విజయలక్ష్మి అనీ, అసలు వూరు నాగపూర్ అనీ కస్టమ్స్, ఎక్సయిజు శాఖలో ప్రొబెషనరుగా పని చేస్తోందని తెలిసింది. ఈమె తండ్రి రెండు నెలల్రకితం చనిపోవడం వల్ల యీమె ఏకాకి అయి, తన వంటరి తనాన్ని భరించలేక, ఆత్మహత్య చేసుకుని వుండి వుండాలని ఆధారాలు దొరికాయట. కొన్నాళ్ళక్రితం నాగపూర్ లోని తన మేనమామకి రాసి, పోస్టు చేయని వుత్తరంలో ఆయనని ఒక్కసారి రమ్మని రాసివుందట. రెండో వుత్తరంలో తనకు నా అన్నవాళ్ళు ఎవరూ లేరని, ఎవరికీ చెందని బ్రతుకు వ్యర్థమనీ రాసి వుందట—కనుక యిది ఆత్మహత్యే నన్నారు తత్సంబంధ శాఖవారు.

• * *



'టెక్నికల్ ట్రయినింగు కావాలా ..... సెక్షన్ ఆఫీసరుగా కావాలా......మా సర్టిఫికెట్ల బ్రిటిష్ సంస్థలో చేరండి ప్రాసె చేయుటకు దరఖాస్తుల పోస్టలు ఆర్డరు నేడే పంపండి''అని మద్రాసుకు చెందిన ఒక దినపత్రికలో ఒక ప్రకటనపడిందట. దానితో నిరుద్యోగులూ, ఆశావాదులూ పుంజాకుని డబ్బు పంపించేశారట. అయితే చూసిన మద్రాసులోని బ్రిటిష్ డెప్యూటీ హైకమిషనరు ఆప్రకటన చూసి, తనకు తెలీని యీ బ్రిటిష్ సంస్థ ఏమిటి చెప్మా అని అనుమానించి పోలీసులకు తెలియజేశారట. సదరు పోలీసులు తీసిన కూపీలో కోలారు జిల్లాలోని ఒక గ్రామంలో ఒకవ్యక్తిని పట్టుకున్నారట. నిరుద్యోగాన్ని, బీదరికాన్ని మాపుకోడానికి అతను యీ పథకాన్ని అమలులో పెట్టాడు— పాపం! కూటికోసం కోటి విద్యలు అన్నారేగాని, ఆ కోటి విద్యలనూ ప్రభుత్వం ఆమోదించినట్లు ఎక్కడా చెప్పలేదు—కదూ.



Agents for Andhra Pradesh: M/s PRAGATHI AGENCIES, Vijayawada-1.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి

ప్రత్యేక తెలంగాణా ఎందుకు?

1-11-69 తేదీ 'ఆంధ్ర పత్రిక' దిన పత్రికలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు రాసిన వ్యాసం ఒకటి పడింది. దానిని ఈ కింద తిరిగి అచ్చు వేస్తున్నాము:- సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వార పత్రిక.

తెలంగాణా ప్రాంతంలో నడుస్తున్న ప్రస్తుత ఉద్యమం ఎందుకు తలెత్తిందంటే దానికి కారణాలు ఎంతో క్లిష్టమైనవి. తెలంగాణాలో వివిధ స్థాయిల్లో పరిపాలక, రాజకీయ పదవులను ఆంధ్రులు ఆక్రమించుకున్నారు. ఈ కారణాలన్నీ దీనికి సంబంధించినవే. ఎలా అని చెబితే వింతగానే ఉంటుంది. తమ స్వంత ప్రయోజనాలను, ఆ ప్రాంతం యొక్క ప్రయోజనాలను పెంపొందించుకోవడానికి, సుస్థిరం చేసుకోవడానికి వారు ఎన్నో అవకాశాలు లేకుండా, ఏమాత్రం అనుమానం లేకుండా నిర్దాక్షిణ్యాన్ని ప్రదర్శించారు. ఇలా పన్నెండేళ్ళుగా వివిధ రంగాలలో అన్నిస్థాయిల్లో వేస్సేరుగా జరుగుతూ వస్తున్నది. ప్రతిఒక్కరు మవునంగా బాధలు అనుభవించారు. రాష్ట్రంలోని బలమైన రాజకీయ, పరిపాలనా యంత్రాంగాన్ని ఎదిరించి నిలబడటానికి తాము దీటు కాగలమని ఎవరికీ అనిపించలేదు. ఈ యంత్రాంగంలో కీలక స్థానాలన్నిటినీ ఆంధ్రులే ఆక్రమించుకున్నారు. ఎవరైనా ఎదిరించి నిలబడితే అతడిని బహిరంగంగా కాని కుట్రద్వారా కాని అణిచివేసి ముక్కలు ముక్కలుచేసి పారేశారు.

ప్రభుత్వం వల్లకాదు

దీనిని తెలంగాణాకు చెందిన వ్యక్తులకు మాత్రమే పరిమితం చేయలేదు. సంస్థలను కూడా ఇలాగే చేశారు. అభివృద్ధికి సంబంధించిన విషయాలను పరిశీలిస్తే యావత్తు తెలంగాణాకు ఇటు గ్రామీణరంగంలోను, అటు పట్టణ రంగంలోను గొప్ప అవరోధం ఏర్పడింది. గడచిన పన్నెండేళ్ళలో తెలంగాణాలో ఏమాత్రం అభివృద్ధి జరిగినా అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవల్ల కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవరోధంగా ఉన్నప్పటికీ ఆ అభివృద్ధి జరిగింది. ఈ అభివృద్ధికి, తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధికి ఉన్న సహజమైన సంపద లేక ద్రవ్యాధారాలకు ఎక్కడా పొత్తు లేదు. దీనికి తోడు, అధికారంలో ఉంటూ వస్తున్న రహస్యంగా పని జరిగించే 'రాజకీయవేత్త' కావాలని మానవశక్తిని నిరూపించే విధానాలను చేపట్టడంతో స్థానిక ప్రజలదృష్టి, అభివృద్ధి వ్యవహారం నుండి మళ్ళింది. యువతరం వారిని చాలామందిని ముఖ్యంగా విద్యార్థులను బాధ పెట్టింది ఇదే. అందుకనే ఈ ఉద్యమాన్ని విద్యార్థులు ప్రజ్వలింప చేశారు. తెలంగాణాకు చెందిన పైతరగతులవారు, జనసమూహాలు— ఎన్. జి. వో. లు, పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, ఇంజనీర్లు, గెజిటెడ్ ఆఫీసర్లు, లాయర్లు,



రచయిత

డాక్టర్లు, కార్మికులు, రైతులు, గుమాస్తాలు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, శిల్పులూ, టాక్సీ యజమానులు, రిక్షా యజమానులు డ్రైవర్లు, తదితరులు, చివరకు రాజకీయ కార్యకర్తలు ఉద్యమానికి అనుకూలంగా మంచి ఉత్సాహాన్ని చూపించారు. వీరంతా ఏదోవిధంగా రాష్ట్రప్రభుత్వం వారి హస్తాలలో బాధలు పడ్డవారే.

ఉద్యమంలో అందరికన్నా ఆఖరున చేరిన వారు రాజకీయ కార్యకర్తలు, ఎందుచేతనంటే తాము ప్రాతినిధ్యం వహిస్తున్న తమ ప్రజల శాశ్వత ప్రయోజనాలు, తాము పనిచేసే రాజకీయ పార్టీల వైఖరి మధ్య తేడా ఉండటంతో వారు సందిగ్ధంలో పడిపోయారు. దానిలో నుండి బైటపడటానికి వారికి కొంత వ్యవధి కావలసివచ్చింది. తమ ప్రజల శ్రేయస్సే తమకు కావాలనుకున్న వారు ఉద్యమంలో చేరారు. మిగతావారు ఉదాసీనంగా ఫూరుకున్నారు. లేదా ఉద్యమాన్ని వ్యతిరేకించారు.

రాష్ట్రంలోని రాజకీయ యంత్రాంగంలోను, పరిపాలనా యంత్రాంగంలోను ఆంధ్రులకు సంఖ్యాబలం ఎక్కువగా ఉన్నది. 1956వ సంవత్సరంనుండి సంపాదించిన అనుభవం, ఆంధ్రులు తమకున్న ఈ ఆధిపత్యాన్ని తెలంగాణా ఏమైనా సరే ఆంధ్ర శ్రేయస్సును పెంపొందించుకోవడానికి, రక్షించుకోవడానికి మాత్రమే వినియోగించుకున్నట్టు స్పష్టం చేస్తున్నది. నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టుల విషయంలో వారు వ్యవహరించిన తీరు ఈ విషయాన్ని స్పష్టంగా బైటపెట్టింది. ఈ రెండు ప్రాజెక్టులు తెలంగాణా వ్యావసాయిక ఆర్థిక సంపదకు మూలకందకంగా ఉన్నాయి. ఇదేవిధంగా తెలంగాణా సర్వీసుల్లో, తెలంగాణాలో విద్య విషయంలో, తెలంగాణాలోని క్షామప్రాంతాల విషయంలో ఏ అంశాన్ని తీసుకున్నా సరే తెలంగాణా శ్రేయస్సును ఎన్నడూ మనస్సులో పెట్టుకోలేదు.

ప్రజల కోరికలు

ఆ కారణంగా ఏ ప్రాంతం ఆ ప్రాంతం యొక్క స్వంత ప్రయోజనాలను సంరక్షించుకోవడానికి వీలు కలిగిస్తూ ప్రస్తుత ఏర్పాటును పునర్వ్యవస్థీకరించాలని తెలంగాణా ప్రజలు తొమ్మిది నెలలుగా కోరుతున్నారు. ప్రత్యేక తెలంగాణా కోర్కెకు ఈ అంశాలన్నీ కారణం. మాకు శుష్క వాగ్దానాలు చేస్తున్నారు లేదా ఇంతకన్నా మించి రక్షణలు కల్పిస్తామంటున్నారు. కాని మా ప్రయోజనాలకు ఇతరుల హస్తాలలో రక్షణ లేదని ఒకసారి ఋజువైనాక, మా ప్రయోజనాలను మమ్మల్నే ఎందుకు కాపాడుకోనివ్వరు, మా భవితవ్యాన్ని మమ్మల్నే ఎందుకు రూపొందించుకోనివ్వరు అని మేము అడుగుతున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పన్నెండేళ్ళపాటు కావాలని చెడ్డ పరిపాలన సాగించింది. ఇప్పుడు స్వయం ప్రభుత్వానికి సంబంధించిన మా హక్కును వినియోగించుకునే హక్కు మాకు ఉన్నది. స్వయం ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే

హక్కుకు మన రాజ్యాంగం రక్షణ యిచ్చింది. ఫజలాలీ సంఘం కూడా దీనిని ఆమోదించింది. అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కూడా వాగ్దానం చేసి వున్నారు.

ఈ ఉద్యమంలో విభజన ధోరణి ఎంత మాత్రం లేదు. క్రియాత్మకంగా చెప్పుకోవాలంటే, మా ప్రతిభను బట్టి, మా ప్రజల అవసరాలు, ఆశయాలనుబట్టి మా భవితవ్యాన్ని తీర్చి దిద్దుకునే బాధ్యతను మా హస్తాలలోకి తీసుకోవడమే ఈ ఉద్యమంలోని ఉద్దేశం. ఆంధ్రప్రదేశ్ సంయుక్త రాష్ట్రం ఏర్పడినప్పుడు, ఆధిపత్య స్థానంలో ఉన్నవారు ఫలితంగా పరిస్థితులను నడిపిస్తున్నవారు సంయుక్తరాష్ట్రం పట్ల తెలంగాణా ప్రజల విశ్వాసం క్రమేపీ ఎక్కువయ్యేట్లు చేయకపోయినా ఆ విశ్వాసం అలాగే నిలబడిపోయేట్లు చేయాలి. అది నైతికంగా వారి బాధ్యత ఇందులో వారు ఘోరంగా విఫలులైనారు. తెలంగాణా ప్రజలు ఏం కోరుకోవచ్చునో ఏం కోరుకోకూడదో చెప్పగల నైతికమైన అధికారాన్నంతటినీ వారు పోగొట్టుకున్నారు ఆంధ్ర నాయకత్వం తమ హస్తాలలో ఉన్న రాజకీయాధికారాన్ని కాపాడుకుంటూ, 'పాలకులు'గా ప్రవర్తిస్తూ, సంకుచితమైన పద్ధతిలో, స్వార్థాన్ని, స్వలాభాన్ని అపేక్షించే పద్ధతిలో నడుచుకుంటూ తమకు బొత్తిగా రాజనీతిజ్ఞత లేదని నిరూపించుకున్నారు. ఈ విషయాన్ని వేరే చెప్ప నక్కర్లేదు.

ప్రజల నాడి

చెప్పింది వినిపించుకునే పరిపాలనా, రాజకీయ ఏర్పాటు ఉన్నప్పుడు 'ప్రత్యక్ష చర్యల'కు భిన్నమైన 'రాజ్యాంగబద్ధమైన పద్ధతులు' సాధ్యం అవుతాయి. ఈ పదమూడేళ్ళు తెలంగాణా ప్రజలు తెలంగాణాకు జరుగుతున్న నష్టాన్ని సవరించుకోవడానికి తమ ఎన్నుకోబడిన ప్రతినిధుల ద్వారా మామూలు మార్గాలను అనుసరించారు. తెలంగాణా ప్రాంతీయ సంఘం రిపోర్టుల, రికార్డుల నిండా ఇటువంటి ప్రయత్నాలు ఎన్నో కనబడతాయి. ప్రజల నాడిని పట్టి తెలుసుకుని వారికి అనుకూలంగ ప్రవర్తించకుండా ఆంధ్ర రాజకీయవేత్తలు, పరిపాలకులు తెలంగాణా ప్రజలను మోసగించడానికి, వారి నాయకులను దెబ్బతీయడానికి వారిని బోల్తా కొట్టించే పద్ధతులను, తమ చాకచక్యాన్ని చూపించే పద్ధతులను అనుసరించడం మొదలు పెట్టారు. ఇది చాలదన్నట్టు, తమ ఆధిపత్యాన్ని ఊతగా చేసుకుని, తమ కార్యకలాపాల పద్ధతులు, ఉద్దేశాల్లో ఎటువంటి ప్రమాదం దాగి ఉన్నదో పసికట్టి వారు తెలంగాణా నుండి సమిష్టిగా రాజకీయ సంబంధమైన సవాలు ఎన్నడూ రాకుండా ఉండేట్లు తెలంగాణా రాజకీయ నాయకత్వాన్ని విభజించడం

తెలంగాణా...

ప్రారంభించారు. తెలంగాణా ప్రాంతం సర్వసామాన్యంగా వెనకబడి ఉన్నది. ఆంధ్ర, తెలంగాణా మధ్య ఏ సంఘర్షణ వచ్చినా ఆంధ్రులకు విస్తారమైన మెజారిటీ ఉన్నది కాబట్టి తెలంగాణా ప్రాంతంనుండి ఎన్నుకోబడిన ప్రతినిధులు నిస్సహాయ స్థితిలో ఉంటారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుంటే ఆంధ్రులు ఈ పని ఎలా చేస్తున్నారో బోధపడుతుంది.

ఇదిలా ఉన్న, అనేకమంది శాసనసభ్యులు, పంచాయతీరాజ వ్యవస్థలను నడిపిస్తున్న రాజకీయ కార్యకర్తలు అనేకులు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలన్న ప్రజల కోర్కెకు మద్దతు నివ్వడానికి ముందుకు వచ్చారు. అది ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నది. కొంతమంది శాసనసభ్యులు ఇంకా ఆ 'వర్గం'లోనే ఉండి పోదలచుకున్నారు. అది విచారకరమైన విషయం. ముఖ్యమంత్రి రాజీనామా యిచ్చినా ఆయనను వేరే ఏర్పాటు చేసుకునేంతవరకు 'కొన్నాళ్ళు' మాత్రమే ఉండమని అడిగారట. ఆ ముఖ్యమంత్రి రాజకీయ యాత్ర చివరి ఘట్టంలో మంత్రివర్గం విస్తరింపబడినప్పుడు ఈ శాసనసభ్యుల్లో కొందరు మంత్రివర్గంలో చేరిపోయారు.

తేడాలు...

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య భావనమైక్యత, ఈ రెండు ప్రాంతాలు రెండు వేర్వేరు రాష్ట్రాలుగా ఏర్పడినప్పుడు మాత్రమే సాధ్యం. ఆంధ్రులు తెలంగాణాను 'కొల్లగొట్టుకునే 'యజమానులు'గా తెలంగాణా 'రాజకీయ పరిపాలకులు'గా ఉంటూ ఉన్నంత కాలం తెలంగాణా ప్రజలు భావోద్రేకాల విషయంలో ఆంధ్రులతో కలిసి ఎన్నటికీ సంతోషంగా ఉండలేరు. ఇన్ని సంవత్సరాలుగా, ఇటు అధికార వర్గాలలోను, అటు ప్రయివేటు వర్గాలలోను ఒక క్రమపద్ధతిలో ఆంధ్రులే తమను ఇటువంటి రూపంలో చూపించుకున్నారు. తెలంగాణా ప్రజలు, ఆంధ్రప్రాంతం ప్రజలను సమైక్యపరిచే అంశాలు, హిందీ మాట్లాడే రెండు రాష్ట్రాల ప్రజలను కలిపి వుంచే అంశాల కన్నా ఎక్కువా లేవు, తక్కువా లేవు. ఉభయ ప్రాంతాల వారిని ఒకటిగా ఉంచే అంశాలు ముఖ్యంగా సామాజిక, సాంస్కృతిక సంబంధమైనవి— చారిత్రికాంశాల వల్ల తెలంగాణా ప్రజలకు భారత్‌లోని పలు ఇతర రాష్ట్రాల ప్రజలకు ఇవి ఒక్కటిగానే ఉన్నాయి. తెలుగు భాష [తెలంగాణాలో మాట్లాడే భాష, శబ్దాలలోను, ఉచ్చారణలోను తేడా ఆంధ్రలో మాట్లాడే భాషకు తేడాగా ఉంటుంది] ఉభయులను కలిపి ఉంచే మరో అంశంగా ఉండేదే. కాని తెలంగాణాలోని తెలుగు మాట్లాడే ప్రజల ఉచ్చారణ, మాటలను గురించి ఆంధ్రులు తక్కువగా మాట్లాడుతుంటారు. ఇది ఉభయ ప్రాంతాల ప్రజల సామాజిక సంబంధాన్ని మరింత పాడుచేసింది. అంతేకాకుండా మంచి ఏది జరగడానికి వీలున్నా, అన్నిటినీ తలదన్నిన సామాజిక, ఆర్థిక అంశాలు మంచి జరక్కుండా చేశాయి.

ఇన్ని సంవత్సరాల పాటు తెలంగాణాను కొల్లగొట్టుకోవడం జరిగింది. దానిని 'పరిపాలనా సంబంధమైన అవకతవకలు, లోపాలు' అని భావించలేం. దీనివల్ల తెలంగాణా వ్యావసాయిక, ఆర్థికాభివృద్ధి లోను, అభివృద్ధి సాధనలో తెలంగాణా ప్రజలు పాల్గొనడంలోను విస్తృతమైన పరిణామాలు ఏర్పడ్డాయి. తెలంగాణా సర్వీసులకు జరిగిన అన్యాయాలు ఎంత తీవ్రంగా ఉన్నాయంటే తెలంగాణాకు వేరే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తేనే కాని ఆ అన్యాయాలను తొలగించలేము.

కేంద్రం, రాష్ట్రం

పెద్దమనుష్యుల ఒప్పందానికి భంగం కలిగింది. దీనిలో కేంద్రం బాధ్యత ఎంతో, ఏమిటో కనిపెట్టడం, గుర్తుపెట్టడం చాలా కష్టం. ఇందులో కేంద్రం— రాష్ట్రం సంబంధాలు యావత్తు రాజకీయ ఈక్వేషన్సు ఇమిడి ఉన్నాయి. రాష్ట్ర పరిపాలనలోకి వచ్చే విషయాలలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం వారి సిఫార్సులు, నివేదికలపై ఆధారపడి ఉండాల్సి వస్తుంది. దానికితోడు కేంద్రానికి జాతీయస్థాయిలో విస్తారమైన బాధ్యతలు ఉన్నాయి. అందువల్ల సదుద్దేశాలే ఉండనీ, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంవారి దినదిన కార్యకలాపాలను సమర్థంగా పర్యవేక్షించలేదు. తెలంగాణా శ్రేయస్సును కాపాడటానికి కేంద్రం పర్యవేక్షణ చేస్తూ ఉండాలనే ఇటువంటి ఏర్పాటు ఆచరణయోగ్యం కాదని ఎస్. ఆర్. సంఘం త్రోసిపుచ్చింది. ఇది గమనించదగ్గ విషయం. ఈ సంఘం ప్రత్యేకరాష్ట్రాన్ని సృష్టించాలని సిఫార్సు చేసింది.

నిపుణాల సంఘం చేసిన సిఫార్సులకు, మా అభీష్టానికి వ్యతిరేకంగా మేము బలవంతంగా, ఆంధ్రప్రాంతంలో చేరిపోవలసి వచ్చింది. సుఖంగా లేని ఈ కలయికతో సరిపెట్టుకుని ఉండటానికి దశాబ్దానికి పైగా ప్రయత్నించాం. ఈ కాలంలో తెలంగాణాలో సాధనసంపత్తికి తగిన అభివృద్ధి జరగలేదు. అభివృద్ధి విషయంలో మేము ఇంత కాలాన్ని పోగొట్టుకున్నాం. మేము ఇంకా కొన్ని ప్రయోగాలు చేసే ధోరణిలో లేం. అందువల్ల వేరే రాష్ట్రం తప్పించి మరో పరిష్కారమార్గ మేదీ మాకు అంగీకారం కాదు.

పండుగ తరుణానికి


అనేక రకాల షర్టులు, బుష్-షర్టులు, స్లాక్‌లు
అతి విస్తారంగా తయారు చేసేది ఎవరు?



FOR THE GO-GO-GUYS-
Daring, superbly masculine



FOR THE COMMONER-
Traditional and enduring



FOR EXCLUSIVE ELEGANCE-
Classic and distinguished




FOR THE YOUNG ONES-
Alluring patterns, lively prints

శాంసన్స్

నిస్సందేహంగా!

- పెద్దలకు షర్టులు, బుష్ షర్టులు, ట్రౌజర్లు-రు.6 లు మొదలు రు. 50 లు వరకు.
- చిన్న పిల్లలకు పైజామాలు, నిక్కర్లు, షర్ట్‌లు, బుష్ షర్టులు, ట్రౌజర్లు, బాబా సూట్లు, ఫ్రాక్‌లు—రు. ? మొదలు రు. 25 లు వరకు.
- కాటన్, టెరీన్/కాటన్ షర్టులు, మీడియం – ఫైన్ కాటన్ ట్రౌజర్లు, టెరీన్, టెరీన్/కాటన్ ట్రౌజర్లు పాప్లిన్, డిప్-డ్రై, చేనేత—అద్దకపు బుష్ షర్టులు, మరియు షర్టులు.
- సంకీర్ణమైన ప్రింట్‌లు, మనోహరమైన ప్లెయిన్ రంగులు, నదరైన చారలు చెక్స్



SAMSONS DRESSES
for men's and boys' wear and hosieries

4 A M-1098

దీ బెంగళూర్ డ్రెస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. బెంగుళూరు-27.

తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సమస్య సమిష్టి రాష్ట్రం వల్ల తెలంగాణాకు జరిగిన నష్టం ఎంతో మదింపు వేయడం. రెండవది, మా అవసరాలు, సాధన సంపత్తికి సరిపడే విధంగా పరిపాలనా వ్యవస్థను, మెరుగుపరచడం,మూడవది మా మానవ శక్తి అవసరాలను మదింపు వేయడం, వాటికి మా విద్యావ్యవస్థతో సంబంధం ఉంచడం. చివరకు మా సాధన సంపత్తిని దృష్టిలో ఉంచుకుని సమగ్రమైన అభివృది పథకాన్ని రూపొందించి దానిలో అంచెలవారీ కార్య [illegible] వేసుకోవాలి. మొదటి కొద్ది సంవత్స [illegible] తెలంగాణా మిగులు నిధులను బాగా ఆలోచించుకుని ఏర్పాటు చేసుకున్న పద్ధతిలో పెట్టుబడికి ఖర్చుపెట్టాలి. అందువల్ల తెలంగాణా రాష్ట్రానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు రావు.

చివరకు, తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ఇంత సబబైన కారణాలు ఉండగా ప్రత్యేక రాష్ట్రం కోర్కెను కేంద్రప్రభుత్వం త్రోసి వేస్తుందని అనుకోను. ప్రస్తుతానికి త్రోసి పుచ్చినా ప్రజలు నిరంతరం కోరే ఈ కోర్కెకు తలవొగ్గాల్సి వస్తుంది. మాకు సంబంధించి నంతవరకు ఉద్యమాన్ని శాంతియుత మార్గాలలో నడిపించడానికి మేము ప్రయత్నిస్తున్నాం. ఇకముందు కూడా ప్రయత్నిస్తాం. కాని ఇదివరలో మాదిరిగా రాష్ట్రప్రభుత్వం తన అధీనంలో ఉన్న పోలీసులను ఉపయోగించుకుని ప్రజలను రెచ్చగొడితే మాత్రం మేము హామీ యివ్వలేం.

శ్రీ కె బి. రెడ్డి...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రపంచంలో ఎక్కడెక్కడ జరిగిన పోలీసు అత్యాచారాల వెనకటి రికార్డు లన్నిటినీ అధిగమించింది. ఇదొక పెద్దకథ. ప్రజాసమితి న్యాయవిచారణ జరిపించాలని కోరుతున్నది. కాని దర్యాప్తు జరిగాక వారు ఏం చెబుతారో అని ప్రభుత్వం భయపడుతున్నది. అందువల్ల మా అభ్యర్థనలను ప్రభుత్వంవారు వినిపించుకోరు. సికింద్రాబాదులో జరిగిన పోలీసు కాల్పులపై అధికార స్థాయిలో దర్యాప్తు జరిగినా ఆ దర్యాప్తును గురించి ప్రభుత్వం ప్రకటించలేదు. తొమ్మిది నెలలుగా తెలంగాణా పోలీసు శిబిరంగా ఉంటున్నది. ఇది ఎవరికైనా కనబడుతుంది. అయినా ముఖ్యమంత్రి మామూలు పరిస్థితులు ఏర్పడినట్టు మాట్లాడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక నియమింపబడిన మొదటి వేతన నిర్ణయ సంఘానికి ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ కె. బి. రెడ్డి అధ్యక్షులు. తెలంగాణా, ఆంధ్ర ఉద్యోగాల ఈక్వేషనుకు సంబంధించిన సూత్రాలను తయారు చేసింది ఈ సంఘమే. తర్వాత సంఘాలు వారి పద్ధతులను అనుసరించడం మాత్రమే చేశాయి. ఆ కారణంగా తెలంగాణా సర్వీసులకు జరిగిన 'అన్యాయాలకు పిత' ఆయనే అని చెప్పుకోవచ్చును. ఆంధ్ర అధికారులపట్ల పక్షపాతాన్ని చూపించి నందుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవలి తీర్పు యిస్తూ ఆయనపై వ్యాఖ్యానాలు చేసింది.

అన్నిస్థాయిల్లో తెలంగాణా రాజకీయ నాయకత్వాన్ని చీలగొట్టడానికి అన్నిరకాల పద్ధతులను అనుసరించిన ప్రాథమిక బాధ్యత ప్రస్తుత ముఖ్యమంత్రిది. తన స్థానాన్ని ఉపయోగించుకుని, ఆయన పంచాయతీ అధ్యక్షుల ఎన్నికలో కూడా జోక్యం కల్గించుకున్నారు. 1956 వ సంవత్సరం నుండి దాదాపు ఎనిమిదేళ్ళు ఆయన ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రిగా పని చేశారు. అందువల్ల తెలంగాణా మిగులు నిధుల మళ్లింపుకు అందరికన్నా ఆయనే ఎక్కువ బాధ్యుడు. ముఖ్యమంత్రి అయ్యాక ముఖ్యమైన విధానాలు, కార్యక్రమాలకు సంబంధించిన ప్రతి వివరంలో ఆయన కలుగజేసుకున్నారు. ఇవన్నీ తెలంగాణాకు వ్యతిరేకంగానే పని చేశాయి. పోయిన రెండేళ్ళలో కొత్త ప్రభుత్వ కళాశాలలను ప్రారంభించడంవంటి విషయాలలో కూడా ఆంధ్రప్రాంతంలో పది ప్రారంభమైనాయి. తెలంగాణాలో ఒక్కటీ లేదు. ఇదంతా ముఖ్యమంత్రి కోర్కె పైనే జరిగింది. ఇటువంటి మామూలు విషయాల్లోనే ఆయన కలుగజేసుకుంటే అభివృద్ధి చెందిన భారీరంగాలలో ఏం చేసి ఉండరో ఆలోచించుకోవచ్చును.


తెలంగాణాను అశ్రద్ధ చేయడం ప్రస్తుత ముఖ్యమంత్రి ముందున్న వారి కాలం నుండి జరుగుతున్నదే. అయితే ఈయన పాత్ర ఎక్కువగా ఉన్నది. ఈయనకు ఎక్కువ సంబంధం ఉన్నది. ఈయన ఎప్పుడూ కీలక స్థానాలను అలంకరిస్తూ ప్రధాన వ్యక్తిగా ఉంటూ వస్తున్నారు. రాజకీయ, పరిపాలనా స్వరూపమే తెలంగాణాను అశ్రద్ధ చేయడానికి అనుకూలంగా ఉంది. ఎందుకంటే దీనిలో ఆంధ్రులు విస్తారంగా ఉన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఈ పనిని మాత్రమే మరింత చురుకుగా చేయించారు. అంతకు ముందు కూడా ఆర్థిక మంత్రి హోదాలో ఆయన ఇతరుల మార్గదర్శకత్వంలో ఈ పనే చేస్తుండేవారు. 1964 వ సంవత్సరంలో ఆయన ముఖ్యమంత్రి అయినారు. అప్పటి నుండి తనంతట తానే ఆయన ఈ పని నడిపించడం ప్రారంభించారు. ప్రభుత్వాన్ని గురించి ఆయనకు క్షుణ్ణంగా తెలుసు. తెలంగాణా రాజకీయ వ్యక్తిత్వాన్ని ఆయన నాశనం చేసి వేశారు. దానితో ఆయన తెలంగాణా పట్ల అశ్రద్ధ చూపించడం ఎక్కువ విశ్వాసంతోను, ధైర్యంతోను సాగించారు.

గొడ్డలి పెట్టు

ఈ పన్నెండేళ్ళలో రాష్ట్ర కాంగ్రెసులో నడిచిన రాజకీయ వ్యవహారాలను పరిశీలిస్తే తప్ప గడచిన పన్నెండేళ్ళలో తెలంగాణా కాంగ్రెసు నాయకులు నిర్వహించిన భూమిక అర్థంకాదు. పెద్దమనుష్యుల ఒప్పందం అనబడే ఒప్పందంలో ఉన్న ఏర్పాటుకు భిన్నంగా హైదరాబాదు [తెలంగాణా] పి. సి. సి.ని ఏ. పి. పి. సి. సి.లో విలీనం చేసి వారు పెద్ద గొడ్డలిపెట్టు పెట్టారు. తర్వాత మనకు తెలంగాణా రాజకీయ జీవితంలో ఉత్సాహం నశించిపోయింది. ఏ. పి. పి. సి. సి ఆంధ్రులకు పెట్టని కోటగా తయారైంది. వారు మనతో దాగుడుమూతలు ఆడటం ప్రారంభించారు. అధికార వర్గాలలో తెలంగాణా సమస్యను సమర్థంగా ముందుకు తెచ్చి చూపించడానికి ఎవరు ప్రయత్నించినా ఆంధ్ర రాజకీయవేత్తల దృష్టిలో అతడు అంగీకారమైన వ్యక్తి కాడు. వారిలో చాలా మంది అతడికి వ్యతిరేకంగా పని చేయడం ప్రారంభించేవారు. అప్పటికీ లోపల నుంచే వ్యవహారాలను సరిదిద్దుకోవటానికి మనం ప్రయత్నించాం. వ్యవహారాలను మనం బైటికి రానివ్వలేదు. వాటిని బాగుచేస్తారన్న తలంపుతో మనం ఇలా చేశాం. కాని అనేక రంగాలలో, అనేక స్థాయిల్లో నష్టం జరిగిపోతున్నది. అందువల్ల మొత్తం ఎంత నష్టం జరుగుతున్నదో తెలుసుకోవడం కష్టం.

రెండేళ్ళ నుండి వివరాలను చురుకుగా సేకరించడం జరుగుతున్నది. ఇప్పుడు మొత్తం పరిస్థితి ఏమిటో బైటపడుతున్నది. ఇప్పటికీ, జరిగిన నష్టం అంతా పూర్తిగా బైట పడిందని చెప్పడం కష్టమే. యదార్థాలను, లెక్కలను వెలిబెట్టి మా ముందు ఉంచారు.

ఏమైనా, ఏ ప్రజోద్యమం విజయవంతం కావడానికయినా, అన్యాయాల భాండాగారం అవసరం. సరిహద్దు గాంధి అన్నట్టు సమాజంలో తగినంత కారణమూ, ఆధారమూ,



అనుభవాలు లేకపోతే ఏ వాంఛ అయినా, బహుకాలం నిలవదు. త్యాగానికి కూడా ఎవ్వరూ సిద్ధపడరు. సమస్యలు పరిష్కారం కాగలవని ప్రతి దశలోను మేము భావించాము. కాని, ప్రతిదశలోను కొత్త చిక్కులు, కొత్త సమస్యలు ఏర్పడ్డాయి. ప్రజలకు విషయాలు తెలిసినప్పుడు, ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం కోసం ప్రజల నుంచి వచ్చే మహోద్యమాన్ని ఎవ్వరూ ఆపలేరని మనకందరికీ తెలుసు. లోపలవుండి న్యాయం చేయలేకపోయినందున, వెలుపలి నుంచి మా హక్కుల కోసం పోరాడక తప్పిందికాదు.

నేను, నా సహచరులు 1957—59 లోనే తెలంగాణా ప్రాంతానికి జరిగిన పెక్కు అన్యాయాలను తెలియజేశాము. 1960 లో శ్రీ డి. సంజీవయ్య ముఖ్యమంత్రిగా వున్నారు. మొదటి మూడు సంవత్సరాలలోపుగానే తెలంగాణా ప్రాంతపు రాబడి నుంచి 20 కోట్ల 70 లక్షలు ఆంధ్రప్రాంతానికి బదిలీ చేసినట్లు, వాటిని తెలంగాణా మిగులు నిధులుగా పరిగణించి మామూలు బడ్జెటుకు అదనంగా తెలంగాణా ప్రాంతంలో ఖర్చుపెట్టబడాలని మా నివేదిక ఆధారంగా అంగీకరించబడింది. ఈలాటి పోరాటం లోలోపల జరుగుతూనే వుంది. కాని, ఆ స్థాయిలోనే వుండేది. కాని, ఈ విషయాలు సంఘంలోని విభిన్నవర్గాల అనుభవానికి వచ్చినప్పుడు, ఇప్పుడు జరిగినట్లుగా ప్రజోద్యమంగా మారడం అనివార్యం.

మూలాభిప్రాయం


ఈ ఆంధ్ర పాలకులు తెలంగాణా ప్రజలకు కలిగించిన మూలాభిప్రాయం ఏమిటంటే, తమ నాడులోనే తాము రెండవతరగతి పౌరులుగా పరిగణించబడుతున్నామని, ఇది మానసికమూ, శారీరకమూ అయిన బావం గనుక ప్రజలు ఒక్కటిగా లేచి, తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్రత్వం సాధించడానికి నిశ్చయించుకున్నారు. ఈ విషయంలో తిరుగులేని స్థాయికి చేరుకున్నారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రావతరణతో— "ఆంధ్రపాలకుల" రాజకీయ, పరిపాలనా సంబంధమయిన ఉద్ధత వ్యక్తిత్వంవల్ల ఏర్పడిన చిక్కులన్నీ తొలగిపోయి, నూతన రాష్ట్రంలో అభివృద్ధి గతిని శీఘ్రతరం చేయడానికి, దారిద్ర్యాన్ని తొలగించడానికి, సంపన్నతను సంతరించడానికి కృషి జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో పది సంవత్సరాలలోగానీ, అంతకు పైగా గాని సాధ్యం కాని దానిని నూతన రాష్ట్రంలో ఐదు సంవత్సరాలలోగా సహేతుకంగా ఆశించే రీతిని ఈ కృషి జరుగుతుంది.

పరిలిప్తం

సీరియల్

శిఖా వెంకటరమణ



జరిగిన కథ

జయ మేనమామ కొడుకు కాళిదాసు. చదువుల కోసం మద్రాసుకి వస్తారు. అక్కడ జయకి పాంబు కనిపిస్తాడు. పాంబు జయని గుర్తు పడతాడుగాని, జయ పాంబుని ఎరగనంటుంది. పాంబు కాళిదాసుతో తన కథ చెబుతాడు. జయ పాంబుని గుర్తుపట్టినట్టు చెబుతుంది. మార్గరెట్ పాంబుని ప్రేమించిన వ్యక్తి. కాళిదాసు భారతి భార్యాభర్తలవుతారు. జయ గర్భవతి అవుతుంది. కాళి పాంబుకోసం వెతుకుతాడు. రఘురాంని కాళిదాసు కొడుకు అనుకుని తన స్వంతకొడుగ్గా పెంచుకుంటుంది జయ. రఘురాం నిజంగా జయ కన్న కొడుకే అని తెలుసుకుని భారతి కుమిలిపోతుంది. రఘురాం ఇల్లు విడిచిపెట్టి కన్నతండ్రిని వెదకడానికి బయల్దేరుతాడు పట్టపేంకు పాంబశివం జగు కళ్ళబడతాడు.

15

'నువ్వా తమ్ముడూ!' వీధిలో కారు ఆగిన చప్పుడు విని బయటికి వచ్చిన రాజ్యలక్ష్మి తమ్ముడిని చూసి మొహం సంతోషంతో చాటంత చేసుకున్నది.

కారుదిగి లోపలికి వస్తూ 'అవును నేనే అక్కయ్యా నువ్వు పిలవకపోయినా వచ్చేను. బావ కులాసాగా వున్నారా. మిగతా అంతా బావున్నారా' అంటూ కుశలం అడిగేడు.

రాజ్యలక్ష్మి ప్రసన్నవదనంతో తమ్ముడికి దారి చూపిస్తూ అన్నది: 'అవేం మాటలు తమ్ముడు. నిన్ను నేను ప్రత్యేకించి పిలవాలా? అప్పచెల్లెళ్ళను చూసేందుకు అనుమతిపత్రం కూడా కావాలా యేమిట్రా. అంతా బావున్నారు కద. మోహన్ వచ్చేడా'

'ఆఁ వాడు వచ్చేడక్కయ్యా. ప్రేమని చంపుకోలేకా శాసనాన్ని ధిక్కరించలేకా పెద్దవాడిని చూసేందుకు రాలేకపోయే విన్నాళ్ళూ. మీ అల్లుడూ, కూతురూ క్షేమంగా వున్నారా. నా రాక తెలుస్తే నీ అల్లుడు యింటికి రాడేమో'

'అవేం మాటలు? వాడెందుకు రాడు. విధి వైపరీత్యంవల్ల విడిపోయినవాళ్ళు కలుసుకోకుండా పోతారా!

'అదే అక్కయ్యా చిత్రం. అందరూ యెప్పుడో అప్పుడు యెక్కడో వో చోట పరిలిప్తం కాకుండా పోరు. కొంచెం ఆలస్యం కావచ్చును అంతే,' అన్నాడు హాల్లో వున్న సోఫాలో చేరగిలబడుతూ.

సాయంత్రం ఆరుగంటల ప్రాంతంలో మాధవరావూ, ఆవెనుక రఘురామ్ వచ్చేరు. హాల్లో అక్కాతమ్ముళ్ళు మాట్లాడుకోవడం చూసి రఘురామ్ దిగ్భ్రాంతుడయ్యేడు. మాధవరావు పలకరింపుగా నవ్వి అతనిపక్కనే సోఫాలో కూలబడిపోయి వాళ్ల సంభాషణలో పాలు పంచుకున్నాడు. రఘురామ్ తలెత్తి అయినా చూడకుండా మెట్లమీదుగా వెళ్ళిపోవడం కాళిదాసు క్రీగంట గమనిస్తూనె వున్నాడు.

'చిన్నతనం. కొన్నాళ్ళుపోతే వాడే మాట్లాడుతాడు' రాజ్యలక్ష్మి సమర్థింపుగా అన్నది.

రాత్రి డైనింగ్ టేబిల్‌దగ్గరికి యెన్నిసార్లు కబురు చేసినా రఘురామ్ రాలేదు. కాళిదాసు కంచంముందునించి లేచి నిలుచోబోతూంటే మాధవరావు బలవంతంగా ఆపాడు. హిమబిందు అఖరిప్రయత్నం చేసి 'బావ రానన్నాడు' అన్నది. తనూ వచ్చి కూర్చుంటూ.

రాజ్యలక్ష్మి లేచి వెళ్ళింది. తనగదిలో విచారంగా కుర్చీలో కూర్చున్న అల్లుడిని చూడగానే క్షణం బాధ అనిపించినా వెంటనే ముఖవళికల్ని మార్చేసుకుని కోపంగానే అన్నది: 'ఇంత' చదువు చదివి యేం ప్రయోజనం. తండ్రిలా పెంచి పెద్దచేశాడనే విశ్వాసం అయినా నీకు వున్నదా. యివాళ నీ మొహం చూసేందుకు పనిగట్టుకుని అంతదూరంనుంచి వచ్చేడనే జ్ఞానమే లేకపోయిందా రాఘవ్. నీ మంచికీ—చెడుకీ తనే బాధ్యుడై కష్టం, సుఖం అనుభవించేడే. ఇదేనా నీ మర్యాద. యిదేనా నువ్వు చదువుకుని ఆర్జించిన న్యాయం? సహపంక్తిని కూర్చునేందుకైనా పనికిరాకుండా పోయేడా? అంత కాని పనేం చేశాడు?

రఘురామ్ తలెత్తలేదు. ఒక్కప్రశ్నకూ జవాబు చెప్పలేదు. రాజ్యలక్ష్మి యెంత

హడావడిగా వచ్చిందో; అంతే సుడిగాలిలా వెళ్ళిపోయింది.

రాత్రి భోజనాలయేక కాళిదాసు వీధిలో మంచం వేయించుకుని సిగరెట్ కాలుస్తూ అక్కని పిలిచి అడిగేడు; 'వాడు కనీసం పాలైనా తాగలేదా' అని.

'వాడికి లేని ప్రేమ నీకెందుకురా తమ్ముడూ. పెద్దవాళ్లం బాధ్యతల్నీ బాంధవ్యాల్నీ వాళ్ళు వొదులుకున్నంత తేలికగా వొదులుకోలేక ప్రాకులాడి భంగపడుతున్నాం. వాడికేం వాడు విక్షేపంగానే వున్నాడు. కాకపోతే ఒక్కపూట భోజనం మానేశాడు. అంతలోనే తగ్గిపోడులే. ఆరోగ్యానికి కూడా మంచిది,' అన్నది రాజ్యలక్ష్మి విసురుగా.

కాళిదాసు లేచి పచార్లు చేస్తూ 'అక్కయ్యా ఒక్కసారి వెళ్ళి వాడితో మాట్లాడేందుకు వీలుంటుందా', అని అడిగేడు.

రాజ్యలక్ష్మి ఒక్కసారి తీక్ష్ణంగా చూసింది కాళిదాసు వైపు. 'సత్కారం తక్కువైతే అలాగే వెళ్ళు,' అన్నది తను లోపలికి వెళ్ళిపోతూ.

మెట్లు యెక్కి కొడుకు వున్న గదిలోకి వెళ్ళి తలుపు దగ్గరగా వేసి తన రాకని సూచిస్తూ చిన్నగా దగ్గేడు కాళిదాసు. రఘురావ్ తల పైకెత్తి 'మీరా', అన్నాడు కొంచెం ఆశ్చర్యంగా.

'ఆఁ...నేనే,' కాళిదాసు అన్నాడు.

'ఇక్కడికి యెందుకు వచ్చేరు'

కాళిదాసు నిర్లక్ష్యంగా తల యెగరేశాడు: 'అన్నట్టు యిక్కడికి యెందుకూ వచ్చేను. 'వత్తిగా ప్రాక్టీస్‌ని అషామాషీగా వదిలిపెట్టి వచ్చే మనిషినే అనుకుంటున్నావా'

'మీరు పెద్దలు. పైగా మంచి పేరున్న డాక్టరు. ఇక్కడ అందరూ నన్ను గురించి లీలగా చిత్రించుకునే మాటల్ని యదార్థాలని నిరూపించేందుకు వచ్చేరా. నేను యిలా బ్రతకడం కూడా మీకు యిష్టం లేదా,' రఘురావ్ మొహం పాలిపోయింది. అతని కళ్లల్లోకి దీనంగా చూస్తూ లేచి నిలుచుని దగ్గరగా వెళ్ళి రహస్యంగా అంటున్నట్టు అన్నాడు: 'మీరు నా జన్మ రహస్యాన్ని దాచిపెట్టి మీ స్వంత బిడ్డకన్నా యెక్కువ ఆదరణగానే చూశారు. కాదనను. మీరు నా తండ్రి కాదని తెలిశాక యెంత సమర్థించుకుందాం అనుకున్నా సాధ్యం కావడం లేదు. మిమ్మల్ని పూర్వపు మమతతో, ప్రేమతో పిలవడం నాకు చేతకావడం లేదు. ఒకవేళ అలా ప్రయత్నం చేసినా అది కేవలం కృత్రిమంగానూ, నాటకంలో రిహార్సల్స్ మాదిరిగానూ తోస్తోంది. నేను అక్కడికి రాను రాలేను.'

'రఘురావ్' కాళిదాసు గొంతు గాంభీర్యంగా వుంది: 'నిన్ను నలుగురికీ దోషిగా పరిచయం చేయడం వల్ల లాభం యేమిటో కొంచెం తెలియజేస్తావా'

'.........'

'మాట్లాడవేం ?'

'............'

'నువ్వేం మాట్లాడగలవు. యువకుడివి. మాంచి పొంగులో వున్నావు. నోటికి వచ్చినదల్లా పేలేందుకు స్వేచ్ఛను సంపాదించుకున్నావు. నీకు అడ్డూ — అపూ లేదు. మీ అమ్మ జయని నీ దగ్గరకి పంపించేస్తున్నాను. మోసినన్నాళ్ళూ నేను మోయగలిగేను. నీ కర్తవ్యం నువ్వు నిర్వర్తించుకో. మీ తల్లి ఆవిడ. ఆవిడ బరువు బాధ్యతలు నీమీద వున్నాయి.'

'డాక్టర్‌గారూ.'

'హాఁ', కాళిదాసు చిత్రంగా నవ్వేడు: 'యెంత చక్కగా సంబోధిస్తున్నావు. నాకు బాధలేదు రఘురావ్. బాధలేదు బాధ దేనికి? పుట్టినప్పటినుంచీ కృతజ్ఞతకోసం, మానవత్వంకోసం, ప్రపంచంకోసం, సమాజంలో బ్రతికేందుకూ యీ బాధలన్నీ దిగమింగినవాడిని. యివాళ నువ్వేదో అన్నావని నేనెందుకు లెఖ్ఖగా తీసుకోవాలి ? యింతక్రితం యేమిటీ మాట్లాడుతున్నాను ? మీ అమ్మ గురించి. అవును ఆవిడని తక్షణం పంపేస్తున్నాను తీసుకువెళ్ళు.'

'నేనా?'



'యేం ?'

'నేను ఆవిడని భరించలేను. అంత ధైర్యసాహసాలు నాకు లేవు. తల్లీ తండ్రీ లేరనే నిశ్చింతతో బ్రతుకుతున్న వాడిని. ఇప్పుడు వున్నవారూ వేలెత్తి చూపించడం లేదు. ఇదంతా అత్త చలువ. ఆవిడే చేరదీసి బిడ్డని యివ్వకపోయినట్లయితే మెడ్రాసు మహాసముద్రానికి యెప్పుడో అంకితం అయిపోయే వాడిని. మీకంత బరువుగావుంటే ఆవిడా డాక్టరేకద యే వూరికైనా అప్లై చేసి వెళ్ళిపొమ్మని చెప్పండి.'

'యెందుకనీ.'

'మీరూ వుంచుకుని పోషించలేనంటున్నారు కనుక.'

'బావుంది నీ ఆర్గ్యుమెంటు. అయినా లాయరువి కద. నువ్వు తీర్పుయిచ్చే విధానం నీకన్నా బాగా నాకేం తెలుస్తుంది.'

'..........'

'చూడు రఘురామ్, మీ అమ్మ అని నీకు తెలిసిపోయేక యింక దాచి లాభంలేదు. యెన్నో విషయాలు మాట్లాడాలని వచ్చేను. ముఖ్యంగా ఆవిడ గురించి.'

'నావల్లకాదు.'

'యెందుకు కాదు', కాళిదాసు రెచ్చిపోయాడు.

'నా చాటున ఎవరేమనుకున్నా నాకేం ఫరవాలేదు. ఇప్పుడు నేను మంచి పేరు ప్రతిష్ఠలున్న వ్యక్తిని. సంఘంలో నా మచ్చని కడిగేసుకునే ప్రయత్నంలో వున్నాను...అటువంటిది ఆవిడని నాతోటే వుంచుకుంటే...'

'హుఁ!' కాళిదాసు ఛీత్కారం చేశాడు. 'ఎంత స్వార్థం నీది. కన్నతల్లివి కాదనే నువ్వో ఓ మనిషివేనా? తల్లి కళంకిని అని చాటిచెప్పే నీది హృదయమేనా?'

'మీలా ప్రోత్సహించే స్వభావం కాదు నాది.'

'ఛ! మాటలు కూడా...ని తండ్రి యెవరు అనే ప్రశ్న వేశావా నన్ను? యెందుకు వేస్తావు. రెండు రెండూ నాలుగే అనుకున్నావు కానీ అలా యెందుకైందో ఆలోచించేవా.'

రఘురామ్ వింటున్నాడు.

'మీ అమ్మ సోమ్నాంబాలిజం జబ్బుతో బాధపడేది. అప్పుడే సాంబశివంతో పరిచయం దృఢం అయింది. అప్పుడు జరిగిన సంఘటన ఫలితం నువ్వు. ఆడపిల్ల కాలు జారిందని నలుగురూ నానామాటలూ అన్నారు. నిజాన్ని విప్పి చెప్పినా యెవరూ నమ్మి యేడవరు. అందుకే అన్నీ భరించేను. నీకు చెప్పవచ్చేదేమిటంటే నీ తండ్రి సాంబశివం యీ వూళ్ళోనే వున్నాడు. మీ అమ్మ పతితో; నువ్వు చరిత్రహీనుడివో తేల్చుకునేందుకు సమయం వచ్చింది. అతన్ని నువ్వు కలుసుకోవాలి...మీ అమ్మని ప్రపంచానికి సగర్వంగా పరిచయంచేయాలి.'

'నాన్నగారూ!', రఘురామ్ తలమునకలయ్యే ఆశ్చర్యంతోనూ, పశ్చాత్తాపంతోనూ తండ్రిని కౌగలించుకుని బావురుమన్నాడు. 'నన్ను క్షమించండి నాన్నా. నాకు విషయాలేవీ తెలియవు. అందరిలా అపార్థం చేసుకున్నాను. ఈ నిజాన్ని నాతో యెందుకు చెప్పారుకాదు? వివరంగా వినివుంటే అప్పుడు యిలా ప్రవర్తించి వుండేవాడినా. అమ్మకి సోమ్నాంబాలిజం అనే సంగతి యెవరూ అనలేదే.'

కాళిదాసు నెమ్మదిగా తప్పించుకుని కొడుకుని వోదార్చాలని ప్రయత్నం చేశాడు. కానీ సాధ్యంకాలేదు. 'నన్ను క్షమించండి నాన్నా. నేను చాలా హీనంగా ప్రవర్తించేను. బుద్ధిహీనుణ్ణి. మిమ్మల్ని అవమానపరిచేను. నాన్నా...నాన్నా', రఘురామ్ కొట్టుమిట్టాడుతున్నాడు.

చాలాసేపటివరకూ రఘురామ్ తండ్రి భుజంమీద తల వాల్చి యేడుస్తూండిపోయేడు: 'నన్నిలా వుండనివ్వండి నాన్నా. మిమ్మల్ని యెంత బాధపెట్టేను; నా పాపానికి నిష్కృతి వుందా.'

మాధవరావూ రాజ్యలక్ష్మి ద్వారందగ్గరే ఆగిపోయేరు. తండ్రీ కొడుకుల మధ్య యేదో రాద్ధాంతం జరుగుతుం దనుకున్న యిద్దరూ పూర్తిగా విని స్తంభించిపోయేరు.

రఘురామ్ తెప్పరిల్లి కళ్ళు తుడుచుకుని: 'రేపే వెడతాను. అన్నీ తేల్చుకుంటాను.' అన్నాడు.

'ఈజ్ యిట్' ఆశ్చర్యంగా చూశాడు మాధవరావు.

'అవును—నిజం. ఇన్నాళ్ళూ ఆ నిజం కాలుస్తూంటే భరించేను. నేనే స్వయంగా వెళ్దా మనుకొన్నాను మొదట్లో. అదంత మంచిపనిగా తోచలేదు. ముందు రఘురామ్‌ని పంపి తరువాత నేను వాడి వెనుక వుండడం మంచిదని నిర్ణయం చేసుకున్నాను.'

రాత్రి చాలా ప్రొద్దుపోయేవరకూ హాల్లో మాట్లాడుతూనే కూర్చున్నారు. రఘురామ్ తలెత్తి కాళిదాసు మొహంలోకి చూడలేకపోయేడు. తెల్లవారేందుకు సమయాన్ని వ్రేళ్ళమీద లెక్కపెడుతున్నాడు.

* * *

భళ్ళున తెల్లవారింది. రఘురాం ఒళ్ళు విరుచుకుని కిటికీలోంచి పడే సూర్య కిరణాలని దీక్షగా చూస్తూండిపోయేడు.

'కాఫీ బావా' హిమబిందు అన్నది.

కాఫీ అందుకుని 'చూశావా హిమా! మబ్బులు విడిపోయిన ఆకాశం యెంత తేట తెల్లంగా వుందో. నాకివాళ యెంతో హాయిగా వుంది. మనసు గాలిలోకి దూది పింజెకన్నా తేలికగా యెగిరిపోతుంది. ఇన్నాళ్ళకి నేనూ వో మనిషి ననిపించుకోవడం కన్నా గర్వం, తృప్తి ఇంకేం వుంటుంది?' అన్నాడు.

'క్రింద మావయ్య అప్పుడే రెడీ అయి, కూర్చున్నాడు. నువ్వేమో యేవేవేవో మాట్లాడుతున్నావు. మావయ్య పిలుస్తున్నాడు తెలుసా?' హిమబిందు కప్పు అందుకున్నది.

'ఇన్నాళ్ళూ వూరుకున్నాను. ఇక మీదట 'నువ్వు—నువ్వు' అంటే పలకను తెలుస్తోందా.'

హిమబిందు గలగలా నవ్వింది: 'నువ్వు నా బావవి. అలాగే అంటాను,' అంటూ క్రిందికి వడివడిగా దిగిపోయింది.

పెదవులమీద చేతి మునివ్రేళ్ళని నున్నితంగా అన్చుకుని తృప్తిగా నిట్టూర్చాడు. పది నిమిషాల్లో తెముల్చుకుని సిద్ధం అయి క్రిందికి వచ్చేడు.

'నువ్వు రెడీయేనా,' కాళిదాసు అడిగాడు రఘురాంని నిశితంగా చూస్తూ,

'యస్. నాదేమీలేదు నాన్నగారూ. యింక వెళ్ళడమే' పాంటు జేబులోంచి చేతుల్ని తీసేసి రాజ్యలక్ష్మికీ, మాధవరావుకీ పాదాభివందనంచేసి తండ్రికి కూడా చేశాడు. రాజ్యలక్ష్మి అతన్ని దగ్గరకి చేరదీసి 'వాడే




దగ్గు జలుబులు నీరసమును కలిగిస్తాయి — యితర వ్యాధులకు దారితీస్తాయి

బలము మరియు ఆరోగ్యమునకు వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి

దగ్గు, జలుబులతో రోగ నిరోధక శక్తిని గోల్పోతారు. మీరు నీరసముగా వుంటారు. అటువంటప్పుడు మీకు యితర వ్యాధులు సోకే అవకాశముంటుంది. గనుక వాటర్‌బరీస్ కాంపౌండ్ క్రమంగా త్రాగండి. దీనిలోగల ఓషధులు ఆకలిని వృద్ధి పరుస్తాయి. కోల్పోయిన శక్తిని తిరిగి చేకూరుస్తాయి. యితర వ్యాధులు కలగకుండా రోగ నిరోధక శక్తిని యిస్తాయి. దీనిలో చేర్చబడిన 'క్రియోసోట్' మరియు 'గయోకోల్' దగ్గు, జలుబులనుండి ఉపశమనము కలిగిస్తాయి.

వాటర్‌బరీస్ కాంపౌండ్ – అత్యంత నమ్మకమైన టానిక్



వార్నర్-హిందుస్తాన్ లిమిటెడ్

WH 8075 TL

మిటో మన్నుతిన్న పాములా వుండేవాడు. ఇప్పుడు యిలా మారిపోయేడు వున్నట్లుండి. నువ్వు జాగ్రత్తగా మాట్లాడు. ధర్మం యెప్పుడూ గెలిచి తీరుతుంది. న్యాయానికి యెప్పటికైనా స్థానం వుంది. వింటున్నావా' అన్నది.

'అలాగే అత్తా'

'నువ్వేమీ మితిమీరి ప్రవర్తించకు మర్యాదగానే మాట్లాడు. భగవంతుడు అమాయకుల్ని అన్యాయం చేయడు'

కాళిదాసు కదిలి వెళ్లి కార్లో కూర్చు న్నాడు.

'నేనుకూడా రానా' అన్నాడు మాధవ రావు తీరా వాళ్లు బయలుదేరు తూండగా.

ఒక్క నిమిషం ఆలోచించి 'అవును మీరూ వుండడం మంచిది. మీ ఒక్కరే కాదు బావగారూ, అక్కని కూడా తీసుకు వెడదాం, మనం తొందరపడి యింట్లోకి వెళ్లద్దు.' అన్నాడు. అనుకోకుండా రాజ్య లక్ష్మి మాధవరావూ కూడా బయలుదేరారు.

ఐదు నిమిషాల్లో డాక్టర్ సాంబశివం యింటిముందు కారాగింది. శబ్దం విని యింట్లోంచి బయటికి వచ్చేడు జయ రావ్. కార్లో వ్యక్తుల్నిచూసి కాళిదాసు వైపు దృష్టిని పోనిచ్చి 'మీకు యెవరు కావాలండీ' అని ప్రశ్నించేడు. అతని గొంతులో మార్దవం తొణికిస లాడుతోంది. కిటికీలోంచి తలని బయటికి తప్పించి సాంబ శివంలేడూ' అన్నాడు.

'యొంరూ! డాడీగారు లోపల వున్నారు.

పరిలిప్తం

రండి' అన్నారు సాదరంగా.

సమాధానం వింటూనే అవాక్కయి పోయాడు కాళిదాసు. వెనక్కాల తలుపు తెరుచుకుని రఘురావ్ చూస్తూనే వున్నాడు. యేమీ మాట్లాడే స్థితిలో లేడు. రఘురావ్ ఆలస్యం చేయలేదు. జయరావ్ వెనకే వెళ్లాడు: 'నాన్నగారు ఆగదిలో వున్నారు. మీరు వెళ్లండి' అన్నాడు జయ రావ్.

సాంబశివం తలెత్తి చూసేసరికి జయ రావ్ అంతపొడుగూ, లావూ వున్నమనిషి తనగదిలోకి రావడం కనిపించింది.

రఘురావ్ కాస్సేపాగి చుట్టూచూశాడు 'నేను ఈ వూళ్లో లాయరుగా పనిచేస్తు న్నాను. నా పేరు వినే వుంటారు. నన్ను రఘురావ్ అంటారు'

గురిచూసి పక్కలో బుల్లెట్ పేల్చి నట్లయింది.

'నువ్వు... నువ్వు యిలా యెందుకు వచ్చేవు?' అన్నాడు నీరసంగా.

'అయితే నేను మీకు తెలుసునన్న మాట'

'అవును యేం'

'మీతో కొన్ని వ్యక్తిగత విషయాలు మాట్లాడాలి. మీకు అభ్యంతరం లేక పోతే నేను అడిగే విషయాలు రెండు. వాటికి జవాబు చెబుతారా,' రఘురావ్ చాలా నెమ్మదిగా, మరీ శాంతంగా అడి



గేడు.

'అదుగు. నిలబడే వున్నావు. అలా కూర్చో,' అన్నాడు సాంబశివం.

'వీధిలోకి వచ్చి నన్ను లోపలికి తీసుకు వచ్చిన తను యెవరండి'

'వాడు మా జయరావ్. నా కొడుకు'

'నిజంగానాండీ'

'అవును.'

'అయితే...' సంశయంగా చుట్టూ చూసి: 'మీరు అన్యథా భావించకపోతే ఆవిడ వున్నారాండీ,' అన్నాడు.

'లేదు.'

'యిప్పట్లో వచ్చేస్తారా'

'ఈ జన్మకే రాలేదు'

'వ్హాట్' యించుమించు అదిరిపడ్డాడు రఘురావ్. అతని కళ్లల్లో బావాలని చదువుతున్నవాడిలాగా అన్నాడు: 'నాకు నిజా నిజాలు తెలియవండి. మిమ్మల్ని నొప్పించా లని నా వుద్దేశ్యంకాదు. నేను మెడ్రాసులో మీతోబాటు చదువుకుని, మిమ్మల్నే పెళ్లి చేసుకుంటానని మాట యిచ్చి 'సోమ్నాం బొలిజం' జబ్బుతో ఓ రాత్రి అన్యాయం అయిపోయి మీ గుర్తుగా నన్ను కన్న జయలక్ష్మి కొడుకుని నేను.'

సాంబశివం వెనక్కి వాలిపోయేడు విచ్చు కత్తులు విసురుతున్నట్లూ, పిడుగులు నిశ్శబ్దంగా వాకదాని వెనుక మరొకటి నెత్తిన పడుతున్నట్లూ, గుండెలమీద బండలు పేలి చెదిరి పడుతున్నట్లూ, బరిసెలు దిగేసినట్లూ రకరకాలుగా అనుభూతి కలగసాగింది. ఆయాసం అంత కంతకూ యెక్కువై అతని మొహంమీద స్వేదబిందువులు వెలిచేయి. జయరావ్ ఆఖరి మాటలు విని అర్థం కానివాడిలా గదిలో ప్రవేశించి తండ్రికి వుపచర్యలు చేస్తూండిపోయేడు, అయినా ప్రయత్నపూర్వ కంగా అన్నాడు: 'నేను నమ్మను'

రఘురావ్ తీక్షణంగా చూశాడు: 'మీ రెందుకు నమ్మరు? అసలు దేనికి నమ్మాలి? ఆడదంటే విలాస వస్తువుగా వుపయోగించుకునే మీలాంటి ఘనులు రక రకాలుగా ప్రవర్తిస్తూంటారు యిండి యాలో జయ ఎంట్రీ అయిపోయింది. మరో ఆవిడకోసం డివరెన్స్ కేస్ కోసం దేశం విడిచి బయలుదేరారు. మీరు సంపా దించు కోవాలనుకున్న సుఖం చేజిక్కింది.

యింకా మీరు చేసిన పనికి పశ్చాత్తాపం, సారీ కనీసంగా తలుచుకుందుకైనా టైము లేకపోయింది.'

సాంబశివం గతంలో కుమిలిపోతున్నాడు. అతనికి పాత విషయాలు స్మృతిపథంలో క్రమంగా తిరగ నారంభించాయి. జయ...జయ...తను అన్యాయమే చేశాడో అక్రమమే చేశాడో అంతు చిక్కడం లేదు. ఆనాడు...సాంబశివం అతని అంతరాత్మని ప్రశ్న వేసుకున్నాడు. జయ స్వప్నావిష్టురాలి మాదిరిగా వచ్చింది నువ్వు గ్రహించలేక పోయేవా ?

క్రమంగా వివేకం తలెత్తింది: 'యూ యిడియట్ నీ కెంత బుద్ధిలేదు. జయ అందాన్నీ, అనురాగాన్నీ, చిన్ననాటి చెలిమినీ ఒక్క రాత్రి అనుభవించేసి తన ఖర్మానికి తనని వదిలేసి బ్రతుకు దుర్భరం చేసి యెంత పనిచేశావు. ప్రేమ నటించి, వలపు పెంచి మార్గరేట్‌ని పెళ్లి చేసుకుని జీవితాన్ని పూర్తిగా చవిచూసి చివరికి...చివరికి నువ్వెంత పనిచేశావు. నువ్వు చేసింది ఈ జన్మది ఈ జన్మలోనే అనుభవించు...భగవంతుడు క్షమిస్తాడా విన్న సాంబశివం.'

'మనిషి యాదృచ్ఛికంగానో పరిపక్వం అయిన తలరాతవల్లనో యెందుకిలా జరిగిందో నిమిషం ఆలోచించి చూడడేం నిజాన్ని ఒకళ్లు చెప్పినా వినని వాడు ఒక్కళ్లు చెప్పిన అబద్ధానికి యెలా లొంగిపోగలుగుతున్నాడు ? యిప్పటికైనా మించిపోయింది లేదు. కుమిలించే నీ అంతరాత్మని యింకా యెందుకు ఆత్మవంచనలో ముంచేస్తావు. నిజాన్ని గుర్తుకు తెచ్చుకో. నీ ధర్మం, కర్తవ్యం ముందు వున్నాయి. చచ్చిపోయేముందు ఆలోచించదగినవి యిప్పుడే కళ్లు తెరుచుకుని గుర్తించుకో — అప్పటికే అతనికి తెలివి తప్పిపోయింది. తెలివి వచ్చేక చుట్టూ చూసి అక్కవైపుచూసి నెమ్మదిగా అన్నాడు.


'నేను చేసిన తప్పులకి భగవంతుడైనా క్షమిస్తాడంటావా ?'

రాజ్యలక్ష్మి కంట తడిపెట్టింది: 'ఛ! ఖర్మ యిది. కలిసిరాని కలయికకి మథనం చేస్తావు. వాడు...', జయరావ్‌ని చూపిస్తూ ఆగిపోయింది.

సాంబశివం చెంపలమీద రెండు నీటి బొట్లు జారిపడ్డాయి. 'విదేశాల్లో వుండగా మార్గరేట్ అని చెప్పేవాడిని గుర్తుందా అక్కయ్యా? ఆవిడని తిరిగి కలుసుకున్నాను. పెళ్లి చేసుకున్నాను. యేడాది తిరక్కుండా పోయింది. వాడు నా కొడుకు జయరావ్. వీళ్లంతా నా బంధువులు జయరావ్. అత్త, మావయ్య, బాబాయ్...', అంత వరకూ చెప్పి ఆపు చేశాడు సాంబశివం.

రాజ్యలక్ష్మి అన్నది: 'నాన్నగారిమీద ప్రమాణం చేస్తున్నాను. చచ్చిన వాళ్ల మీద ప్రమాణాలేమిటి అనుకోవచ్చును నువ్వు. ఆయనమీద మా అందరికీ యెలాంటి భయభక్తు లుండేవో నీకు తెలియదా సాంబశివం. వాడు జయకొడుకు — నీకు పుట్టినవాడు. నమ్మవా నా మాట'

'అది కాదక్కయ్యా !' సాంబశివం నెమ్మదిగా అన్నాడు. 'ధైర్యంచేసి మిమ్మల్ని పరిచయం చేయగలిగేను వీడు మార్గరేట్ కొడుకు. క్రిస్టియన్‌ని మిమ్మల్ని అందరూ చేరదీస్తారాక్కయ్యా యిన్నేళ్లు వచ్చేక తగుదునమ్మా అని జయని చేసుకోవడం యేం న్యాయం? వృద్ధాప్యం మీద పడుతోంది. నా కొడుకులు నా అంతటి వాళ్లయేరు. యిప్పుడా నేనూ జయా కలిసివుండడం.'



పరిలిప్తం

కాళిదాసు భాగ్యం చేసుకున్నాడు!

'యౌవనంలో వున్నారనీ సుఖాలు అనుభవించాలనీ మేం ఆటపట్టించే విధంగా నన్ను కోరడంలేదు సాంబశివం. జయ లోకాపవాదులకి తలవొగ్గి చేయని నేరాన్ని యిన్నేళ్ళు సంతోషంగా భరించింది. కళంకిని అని మొహం మీద నీళ్ళు చల్లినపుడు నిగ్రహంగా బ్రతకడం నేర్చుకుంది. లేడనుకున్న కొడుకు పెరిగి పెద్దవాడై తప్పుని యెత్తి చూపిస్తూ ప్రపంచం కన్నా హీనంగా చూసినపుడు చిరునవ్వుని చెరగనీయ లేదు.'

'గుండెల్లో గుడికట్టుకుని అందులో నీ ప్రతిమని ప్రతిష్ఠించుకుని నువ్వు వస్తావనే ఆశలో వూపిరి పోసుకుంది. దైవం దయనీయంగా జయ బ్రతుకులో వెన్నెలలు కురిపిస్తూ నిన్ను పంపేడు. నాకోసం కాక అయినా ప్రపంచం కోసం, మన సమాజం కోసం, జయ నీ భార్యే అని ఒక్కమాట పోను చాలు.'

రఘురామ్ మెల్లగావచ్చి సాంబశివం పక్కన కూర్చుని 'పెద్దకొడుకునని, తండ్రి పోయినా పెదప్ప పుట్టాక పుట్టేనని అందరూ గౌరవిస్తే పోస్తుంటే నాకోసం కాళ్ళు కడిగేను యెలాగైనా పెంపుడు పట్టుకుని పదుగురిలో నా పుని కని సగర్వంగా చాటి చెప్పాలని నిష్ఫలంగా ఆశించేను. నాబాధ యెటువంటిదో ఒక్కసారి ఆలోచించండి. అమ్మ... ఆవిడని ఒంటారివాటలు అన్నాను మా అందరికోసం పీడు అమ్మని...నలుగురికీ తెలియజెప్పండి ఆవిడ యెవరో'

జయరామ్ చూపులు రఘురామ్‌ని పరిశీలిస్తున్నాయి. అతని శరీరం కొన్ని సెకెన్లు గగుర్పాటు చెందింది. 'అన్నయ్య' అన్నయ్య, మనసులోనే అనుకుంటున్నాడు.

సాంబశివం మాటలు పెంచనీయకుండా మౌనంతోటే ప్రక్షాళితం అవుతున్నాడు. అందరూ సాంబశివం దగ్గర మాట తీసుకుని సెలవు తీసుకున్నారు.

*　　　*　　　*

కాళిదాసు యింటికి సున్నం వేయించి దేదీప్యమానంగా వెలిగిపోయే లైట్లతో భవంతిచుట్టూ తోరణాలు కట్టించేడు. బాజా భజంత్రీలతో మ్రేడాసు పురవీధులు దద్దరిల్లుతున్నాయి, శ్రీలతా, ఆమె భర్తా, మోహినీ, రాజ్యలక్ష్మి, మాధవరావు, హిమబిందూ, రఘురామ్ ఆ యింట ఒకేసారి అడుగుపెట్టేరు. ప్రముఖులందరూ ఆరోజు కాళిదాసుయింట్లో జరగబోయే విందుకు వచ్చేరు.

శ్రీలత గడుసుగా అంది: 'చూడు నీ కోసమే అది పెళ్ళిచేసుకోలేదు. అన్నయ్య మాటని తీసేయలేక తాంబూలాలు పుచ్చుకునేందుకు వచ్చేం. ఈసారి పారిపోయేవంటే మాట దక్కదు.'

మోహన్ ముసిముసిగా నవ్వుతూ క్రీగంట చూశాడు మోహినిని.

భారతి దూరంగా నిలుచుని చూస్తోంది. జయ గదిలోంచి అడుగు బయటికి వేయలేదు గతించిన జ్ఞాపకాలు మనసుని గజిబిజిగా ఆక్రమించుకున్నాయి. ఈ వృద్ధాప్యంలో సాంబశివంతో కలిసి వుండేదుకు సిగ్గుగా అనిపించినా బ్రతుకులో తన నిరీక్షణకి సార్థకత లభించినందుకు పొంగిపోసాగింది అంతరంగంగానే.

'అమ్మా' రఘురామ్ కేకకి హాలు ప్రతిధ్వనించింది. జయ గుండెల్ని చేత జిక్కించుకుంది.

'నన్ను క్షమించమ్మా నీ తరువాతే అందరూ' భారతిని కౌగలించుకుని ఆవిడ గుండెల్లోకి తల దూర్చేశాడు.

భారతి కళ్ళు చెమ్మగిల్లేయి 'నాబాబు నా బంగారు. నా తండ్రి' ఆశగా చాలా ఆబగా గుండెలకి చేర్చుకుని అన్నది. 'ఇప్పుడు కూడా మేడమీదికి వెళ్ళి జయని క్షమార్పణ కోరుకుంటే వుంటే నేను...నేను చచ్చిపోయేదాన్ని. ఆడదాని మనసుని యెంతబాగా అర్థం చేసుకున్నావు. ఈ గుండె కోత యెవరు భరించగలరు? నా కొడుకువే అనే భ్రమని యే జన్మలోనూ విశ్వసించను. నువ్వు నా బిడ్డవి.' భారతి అనురాగ ప్రపంతిలో కొట్టుకుపోతున్నాడు రఘురామ్.'

జయ చూస్తూ తృప్తిగా నిట్టూర్చింది. తలెత్తి చూసేసరికి రఘురామ్ చేరువలో నిలుచుని క్షణం తటపటాయించి భుజం మీద చేయివేసి క్రమంగా తల్లి వక్షస్థలంలో తల వుంచుకున్నాడు. 'నువ్వు అమ్మవి. మా అమ్మవి ... అమ్మా నన్ను క్షమించవూ'

జయరామ్, సాంబశివం వింటూ మెట్ల మీద ఆగారు.

జయరామ్ కళ్ళు చెమ్మగిల్లేయి మాతృప్రేమకు నోచుకోలేని ఆదౌర్భాగ్యానికి శూలాలతో పొడుస్తున్నంత బాధగా వుంది: 'డాడీ అందరికీ అందరూ వున్నారు. నేను స్టేట్స్...'

జయ కళ్ళు పైకెత్తి లతనివైపు నిశితంగా చూస్తూ 'నీకు నేను అమ్మని, యిలారా జయరామ్' అన్నది ప్రేమగా. జయరామ్ ఆలోచించి తండ్రివైపు క్షణం చూసి జయ దగ్గరగావెళ్ళి రఘురామ్ భుజం మీద చేయివేసి 'అన్నయ్య అమ్మ' అంటున్నాడు చిన్నపిల్లాడు పదాలు కొత్తగా వచ్చినప్పుడు వదేపదే అనుకుంటున్నట్లు. సాంబశివం క్షణం పరికించి చూశాడు.

జయ యిద్దరి బిడ్డలమీదా చేతులుంచి దీర్ఘంగా నిట్టూర్చింది. సాంబశివం రావడం గమనించి తెప్పరిల్లి అన్నదమ్ములు యిద్దరూ మోహన్ భుజాల చుట్టూ చేతులువేసి మెట్లమీదుగా క్రిందికి వెళ్ళారు.

సాంబశివం కళ్ళు అశ్రుసిక్తాలయ్యేయి. జయచుట్టూ బంధంవేసి అతను మౌనంగా వుండిపోయేడు. జయ అతన్ని సాధించలేదు. తిట్టి, ఛీత్కారంచేసి చదువుకున్న సంస్కారాన్ని మంట గలపలేదు. కొన్ని సుదీర్ఘ సంవత్సరాలు గడిచేక కలుసుకున్నాక ఒకళ్ళకొకళ్ళు కొత్తవాళ్ళ మాదిరిగానే కనిపిస్తున్నారు.

కాళిదాసూ, భారతీ గుమ్మంలోనే ఆగిపోయేరు. జయ తేరుకుని అడుగు వెనక్కు వేసింది.


'క్రిందహాల్లో అందరూ కూర్చున్నారు రా తల్లీ' కాళిదాసు అన్నాడు.

'షష్ఠిపూర్తి చేసుకుంటే బాగుండేదేమో?' రాజ్యలక్ష్మి, శ్రీలతా అంటున్నారు మెట్లమీదుగా వస్తూ, కమనీయ సంగీతం. మారుమ్రోగే బాండు వాయిద్యం హాయిగా మ్రేడాసు పురవీధుల్లో మరీ మరీ మ్రోగుతున్నది. కాలం వేసే శిక్షకి బాధ్యులు యెవరూ కారేమో! జట్లు జట్లుగా మేడమీదనుంచి అందరూ క్రిందికి దిగి కింది హాల్లోకి వచ్చేరు

(అయిపోయింది) ●

ధర్మపథం

బ్రహ్మచారి ఎలా ఉండాలి?



బులుసు వెంకటరమణయ్య

బ్రహ్మచారి అంటే 'పెళ్ళికాని వాడనే అర్థమే యిప్పుడు ప్రసిద్ధంగా వున్నది. వయస్సుతో నిమిత్తం లేదు. పెళ్ళి కాకుంటే సరి. ఏభైయేళ్ళ వాడయినా సరే, బ్రహ్మచారే! పూర్వం ఈ పదానికి 'విద్యార్థి' అనే అర్థమే ప్రసిద్ధంగా వుండేది. ఉపనయనంతోనే బ్రహ్మచర్యం ప్రారంభమయేది. విద్యకోసం గురువు సమీపానికి తీసుకు వెళ్ళడమే ఆ పదానికి అర్థం. బ్రహ్మచర్యంలో ముఖ్యమైనది విద్యాభ్యాసమే!

బ్రహ్మచారికి కొన్ని నియమాలు ఏర్పడి ఉన్నాయి. ఆ నియమాలన్నీ విద్యా సంపాదనకు అవసరమైనవే! ఆ నియమాలను అనుసరిస్తూ గురు శుశ్రూష చేసి విజ్ఞానం సంపాదించడమే విద్యార్థికి లక్ష్యం. ఇతర విషయాలతో సంబంధం ఉండేది కాదు.

అతడు ఎన్ని శ్రమలకయినా ఓర్చి వుండాలి. అలా సహించి వున్నప్పుడే మనస్సు విద్యయందే కేంద్రీకృతమై వుంటుంది. సుఖాపేక్ష ఏమాత్రమూ వుండకూడదు.

గౌతమధర్మ సూత్రంలో బ్రహ్మచారి వర్జించవలసినవి ఎన్నో చెప్పబడి ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి—మధుర పదార్థాలు పగటినిద్ర, అభ్యంగస్నానం. ఛత్రం, పాదరక్ష, వాహనం మొదలైనవి.

మధుర పదార్థాలు తింటే మనస్సు దానిమీదకే పోతుంది. పగలు నిద్రపోతే బద్ధకం ముదురుతుంది. విద్యమీద ఆసక్తి సన్నగిల్లుతుంది. వాహనంమీద ప్రయాణం చేస్తే—తర్వాత నడవడానికి బుద్ధిపుట్టదు. అభ్యంగ స్నానానికి ఎక్కువకాలం పడుతుంది. ఇలాంటి కారణాలవల్ల, వాటిని విడిచిపెట్టాలని చెప్పబడింది.

స్నానమూ, దంత ధావనమూకూడా విడవాలని ఉన్నది కాని, వాటిని విడిచి పెట్టాలనే అభిప్రాయంతో అలా చెప్పడం లేదు. వాటికోసం ఎక్కువకాలం వ్యయం చెయ్యకుండా త్వరగా ముగించుకోవాలనే ఆ నిషేధాల అభిప్రాయం. సర్వవిధాలా సుఖాన్నపేక్షించకుండా శ్రమకే అలవాటు పడాలనే, అప్పుడే విద్య లభిస్తుందనీ తలచి యీ ఏర్పాట్లు జరిగాయి.


సుఖంమీద బుద్ధి కలిగితే విద్య పూర్తయిందనే అభిప్రాయం. విద్య పూర్తి అయితేనే గాని విద్యార్థికి అట్టి బుద్ధి పుట్టేది కాదట! గురువు వెంటనే అట్టి విద్యార్థిని పంపివేసేవాడట!

ఒక శిష్యుడు గురువుగారి యింట్లోనే వుంటూ విద్యాభ్యాసం చేసేవాడు. ఆ గురువు కొంత ఉన్నవాడు కావడంవల్ల శిష్యుడికి తన యింట్లోనే భోజనం పెట్టి చదువు చెప్పేవాడు. విద్యార్థికి చదువుమీదనే ఆసక్తి వుండడంవల్ల గురుపత్ని ఏది పెట్టినా 'బాగున్నది—లేదూ' అని అనకుండా తింటూ వుండేవాడు. గురువు ఆజ్ఞ ప్రకారం అతనికి అన్నంలో నేతికి బదులుగా ఆముదపు బొట్టు రాల్చబడుతూ వుండేది. ఏమి వడ్డించినదీ ఆ శిష్యుడికి తెలియనే తెలియదు.

ఇలా కొన్నేళ్ళు గడిచాయి. చదువు పూర్తి కావచ్చింది. కొద్ది రోజుల్లో గురువు శిష్యుడికి ఇంటికి వెళ్ళిపోవడానికి అనుమతి ఈయనున్నాడు.

ఆనాడు మామూలు ప్రకారం గురువుగారి భార్య శిష్యుడికి అన్నంలో ఆముదమునే వడ్డించింది. శిష్యుడికి ఆముదం వాసన తగిలింది. చేతికి ఎక్కువ జిడ్డు తగిలింది. 'ఏమిటి? అన్నంలో ఆముదం వేశారు? నెయ్యి లేదా?' అని అన్నాడు.

అప్పుడు గురువు 'నాయనా! నీకిన్నాళ్ళా ఆముదమే వడ్డిస్తున్నాం. నెయ్యి వెయ్యలేదు. ఆ రెండిటి భేదమూ నీకు ఇప్పుడు తెలిసింది. అంటే చదువు పూర్తయిందన్న మాట! ఇక రేపే నీవు ఇంటికి వెళ్ళిపోవచ్చు' అన్నాడు. ●





ప్రైలుగోడలు దూరమవుతున్న కొద్దీ కిష్టప్పలో ఆవేదన ఎక్కువవుతోంది.

పళ్ళు పట పట లాడించాడు.

అక్కడే దారిపక్కనే పడుకున్న కుక్క చెవులు టపటప లాడించి తోక ముడిచింది. పారిపోతున్న ఆ కుక్కని మరో కుక్క ఎదుర్కొంది. ఎదుర్కొని వూరుకోలేదు. కయ్యానికి కాలుదువ్వింది. క వర్గాన్ట ఆరంభమైంది

నడుస్తున్న కిష్టప్పనే అనుసరిస్తూ కుక్కలు కొట్లాడుకుంటున్నాయి. నిజంగా వాటికి కిష్టప్పని అనుసరించాలని లేదు. కాని దెబ్బలాటలో ఒకచోట నిలకడ లేకుండా ఒక వైపుకు సాగిపోతున్నాయి. కాకతాళీయంగా అది కిష్టప్పనడిచే దారే అయింది!

అసలే కిష్టప్ప బుర్రలో జోరీగ లాడుతున్నాయి. మొదట్లో కుక్కల కవర్గాన్టని పట్టించుకోలేదుగాని వాటి గొడవ తనని అనుసరించేసరికి జోరీగలు జుయ్యిమని రేగాయి.

'ఛస్..., నీయమ్మ!...'

అంటూ ఒక కుక్కని గట్టిగా తన్నాడు. తన్నులిన్న కుక్క పరుగెట్టలేదు. వెనుదిరిగి ఒక కాటువేసింది. రెండో తన్నుకు

అందకుండా పరుగు లంకించుకుంది. ప్రత్యర్ధి కుక్క దాన్ని వెంబడించింది.

కాలు పట్టుకొని చూసుకున్నాడు కిష్టప్ప.

పళ్ళు స్పష్టంగా కనిపించాయి; రక్తం స్రవిస్తూ రాజుతున్న కొరివిలా కనిపించాయి.

పెద్దచెట్టు విరిగి వొరిగిపోతున్న చప్పుడైంది. ఆ చప్పుడు చెట్టు విరిగిందానిది కాదు. కిష్టప్ప మళ్ళీ పటపటలాడించిన పళ్ళు!

కాలి చెప్పుతీశాడు. కుక్క కరిచినచోట తప తపా వాయించాడు.

కుక్కకాటుకి చెప్పుదెబ్బ! ... దూరంగా రైలుకూత వినిపించింది. 'వెంటనే కసి తీర్చుకో, వెంటనే కసితీర్చుకో, కసితీర్చుకో, కసి తీర్చుకో, కసితీ......' అన్న రైలు శబ్దం!

వెనక్కి తిరిగి చూశాడు. జైలుగోడలు ఇంకా కనిపిస్తూనే వున్నాయి.

'శంద్రిగా!...' అనుకున్నాడు కసిగా. అదేపేరు పైకికూడా అన్నాడు.

జేబులు వెతుక్కున్నాడు. బీడీ లెలా వుంటాయి? లేవు! ప్రక్కనేవున్న బడ్డీ కొట్టుదగ్గరి కెళ్ళాడు.

'సరుకుంది కిష్టా ... మంచిసరుకు' అన్నాడు బడ్డీకొట్టు శంకరయ్య పళ్ళికిలిస్తూ.

'ఛస్! నోర్మూసుకొని బీడికట్టిట పారేయ్...' అన్నాడు కిష్టప్ప.

'ఇంకా పులుసు సావలేదు' అని గొణుక్కుంటూ అగ్గిపెట్టెతో సహా బీడీకట్ట తెచ్చిచ్చాడు; శంకరయ్య.

శంకరయ్యవైపు అదోలా చూస్తూ బీడీ వెలిగించుకున్నాడు కిష్టప్ప.

ఆ చూపుకు మరోమరోడయితే హడిలి చచ్చేవాడేగాని శంకరయ్య జంకలేదు. ముఖంనిండా నవ్వు పులుముకుని 'సరుకు మాటేం జేశావ్...' అన్నట్టు చూస్తూ కూర్చున్నాడు.

బీడీ వెలిగించుకోవడమైన తరువాత అగ్గిపెట్టె శంకరయ్య ముఖానికేసి కొట్టాడు కిష్టప్ప.

నవ్వుముఖం మాడ్చుకొని ముక్కు తడుముకొని మామూలుగా కూర్చుండిపోయేడు శంకరయ్య.

అప్పుడే వచ్చిన గిరాకీని పరామర్శించ సాగాడు.

కిష్టయ్య అక్కడ్నించి బయల్దేరబోయేముందు సోడా ఒకటి తీసి 'టుంయ్య్' మనిపించి సగం తాగాడు. తక్కిన సగం కుక్క కాటు మీద పోశాడు. అక్కడ్నుంచి కదిలి వెళ్ళిపోయాడు.

వచ్చిన గిరాకీ చూసుకుంటున్నా శంకరయ్య కళ్ళన్నీ కిష్టప్ప మీదనే వున్నాయి.

బీడీ కట్టకి డబ్బు లివ్వకపోతే మానె సోడాకీ ఇవ్వలేదు. పోనీ—పోతేపోయింది అనుకుంటే—ఎదవ తాగేసిన సోడాకాయ పట్టుకుపోయాడు.'

సోడాకాయ పోయిందని చాల బాధపడ్డాడు శంకరయ్య.

'ఎవరది? సెల్లమ్మకి కావల్సినోడు కాదూ...?'

'అవును. నాకు మెల్ల మొగుడులా దాపురించాడు.'

గిరాకీ నవ్వాడు.

'అయితే జైలు యిడిసిపెట్టేసిందన్న మాట...?'

ఆఁ...ఆఁ...జైలు ఇడిసిపెట్టేసింది... సెల్లమ్మ యిడిసి పెట్టేసింది ... పొవరోసం జూస్తే బుసలుకొడుతున్నాది. ఏం జేత్తాడో చూద్దాం... యెదవనాయాలు ... అడుక్కుతినాల...!'

సోడాకాయ పట్టుకపోయాడన్న కోపం మాటల్లో చూపించాడు శంకరయ్య.

వచ్చి వచ్చి ఒక గుడిసె ముందాగాడు కిష్టప్ప. గుడిసెకో తలుపుంది. తలుపు వేసే వుంది గని తాళం లేదు

'శంద్రిగా...' అని పిలిచాడు. సమాధానం రాలేదు...లోపల అలికిడైనట్టు వినిపించింది.

'శంద్రిగా...' కాస్సేపూరుకొని మళ్ళీ పిల్చాడు. వాడి పేరు నోటితో పిలవకూడదనుకొన్నాడు. కాని తప్పడం లేదు. అందుకే తుపుక్కున వుమ్మేసినట్టుగానే బుదుక్కున 'శంద్రిగా' అని అంటున్నాడు. ఆ అనడంతోనే శంద్రిగాడి మీద వుండే అసహ్యం, జుగుప్స బహిర్గతమవుతున్నాయి.

లోపల అలికిడైనా... ఎవరూ తలుపు తియ్యడం లేదు కసిగా తలుపుని ఒక తన్ను తన్నాడు దభుక్కున క్రిందపడింది తడిక తలుపు.

అక్కడ దృశ్యం...?

కిష్టప్ప కళ్ళు చింతనిప్పు లయ్యాయి... ఆవేశంతో వూగిపోయాడు. వొళ్ళు మరిగిన కోపంతో సలసలా కాగిపోయాడు!

ఒక్క వురుకున లోపలికి జొరపడ్డాడు.

'సెల్లా!...' అని గర్జించి సెల్లమ్మ జుట్టు పట్టుకున్నాడు. సెల్లమ్మ హడిలిపోయింది, పూర్తిగా కొయ్యబారి పోయింది. ఆమె అలవోకగా చుట్టుబెట్టుకున్న చీర జారి పోయింది.

'స్సీ...ఎదవముండా' అని కోపాన్నంతా చేతిలోకి కేంద్రీకరించి ఒక గుద్దు గుద్దాడు; నెత్తిమీద.

సెల్లమ్మ స్పృహ తప్పి నేల కొరిగిపోయింది.

చుట్టూ కలియజూసాడు కిష్టప్ప. నరమానవుడ జాడ కనిపించలేదు.

'పారిపోయాడు ఎదవనాయాల...' అనుకున్నాడు గుడిసె వెనక్కాల సందుచేసిన వైపుచూసి.

ఆసందులోనుంచే తనూ బయటికి వచ్చాడు.

ఆ చుట్టునక్కలంతా గాలించాడు. ఎవరూ కనిపించలేదు.

'దాటిపోయాడు ఎదవనాయాలు' అనుకున్నాడు చేతిలో చేయివేసి గుద్దుకుంటూ.

మనుషుల్లో అజ్ఞానం అలుముకున్నట్లుగానే చీకట్లు ముసురుతున్నాయి...దిక్కులు నల్లనవుతున్నాయి.

చిన్నగా తుంపర ఆరంభమైంది. చల్లనిగాలి శరీరాన్ని కంపింప చేస్తోంది.

కిష్టప్పదగ్గర బీడీకట్ట అయిపోయింది.

ఆఖరి దమ్ములాగి శంకరయ్య బడ్డీ కొట్టువైపు నడకసాగించాడు.

దూరాన్నుంచే కిష్టప్పనిచూసి...గుండె దిటవు చేసుకున్నాడు శంకరయ్య సోడా కాయ తిరిగిస్తాడని.

తెల్లవార్లూవుండే బడ్డీ కొట్టది.

ఎక్కడా దొరకని సరుకంతా అక్కడే దొరుకుతుంది.

అందుకే రాత్రుళ్ళప్పుడు కూడ గిరాకీ ఎక్కువ.

తెల్లవార్లూ మనుషులు వచ్చిపోతూనే

వుంటారు.

బల్లమీద కూర్చున్నాడు కిష్టప్ప. పార్టిషన్ లాంతరు వెలుగులో అతని చేతుల్ని కళ్ళతోనే వెదికేసాడు శంకరయ్య.

ఫర్వాలేదు...సోడాకాయుంది!

ఎర్రటి ద్రవం గ్లాసులోకివంచి 'టుష్' మని సోడాకాయకొట్టి బలబలా అందులో పోసాడు శంకరయ్య.

దాన్ని కిష్టయ్యకి అందిస్తూ అన్నాడు.

'ఏం కిష్టా! బాంచి గుంట్రమున్నారు... విజవే సుమా...'

కిష్టప్ప వాడికి సమాధానం చెప్పలేదు. గ్లాసందుకుని గటగటా త్రాగేసాడు.

గ్లాసుతిరిగి తీసుకుంటూ సోడాకాయకేసి చేతులు జాపాడు ఇస్తాడేమోనని.

అబ్బే అలాంటి ధ్యాసే వున్నట్టులేదు.

ఇంకోగ్లాసు, ఇంకోగ్లాసు ఇంకోగ్లాసు నిండుగా ఎర్రద్రవాన్ని ఇచ్చాడు శంకరయ్య. ఇచ్చేకొద్దీ చేయి చాపుతూనే వున్నాడు కిష్టప్ప.

'ఇంకపోలు గురూ! ఇప్పటికే కానా అయిపోయింది' అన్నాడు డబ్బు ఖర్చాలిమరి అన్నట్టుగా.

గళ్ళలుంగీ మడతల్లోకి చేయిపోనిచ్చాడు కిష్టప్ప. శంకరయ్య ఆశగా చూశాడు.

బొడ్డుదగ్గర మడతల్లో భద్రంగా దాచిన దాన్ని బయటకి తీసేశాడు కిష్టప్ప. గుడ్డి వెలుతురులోకూడా అది జిగేలుమంది.

మంగళ సూత్రం.

వుస్సురని నిట్టూర్చాడు శంకరయ్య అటువా ఇంకా ఆశ చావలేదు.

మంగళసూత్రాన్ని శంకరయ్య కళ్ళ ముందు పెట్టాడు.

శంకరయ్య గుండెలు గుబగుబ లాడాయి బిక్కుబిక్కుమంటూ చూశాడు.

'శంద్రిగాడెక్కడ...?' మాట స్పష్టంగా రాలేదు—కృష్ణప్ప తూలాడు.

గుడ్లు మిటకరిస్తూ చూసాడు శంకరయ్య సమాధానం చెప్పలేదు.

'సెప్పవేం?' ఉరిమాడు కిష్టప్ప.

'నువ్వెళ్ళావుగా ... అవళ్లేదూ ? ... అన్నాడు నంగినంగిగా శంకరయ్య.

'ఎవరధీః కిష్టప్పే... ! ఎప్పుడొచ్చావురా... ? యేందీఃత ... వత్తావత్తానే పూటుకినావు...?' అన్నాడు కిష్టయ్యని పరామర్శిస్తున్నట్టుగా అక్కడికొచ్చిన ఒకడు.

పక్కవాళ్ళ మాటలు ఆలకించేంత స్థిమితంగా లేడు కిష్టప్ప. ఒకసారి అవైపు చూశాడు.

నాయుడిగారి పాలేరు సింగన్న.

శంకరయ్య సోడాబుడ్లు, సారాకాయలు అందించాడు. సంచిలో వేసుకుంటూ—

'నిషామీదున్నట్టున్నావ్ ... నిసా తగ్గాక రా...నాయుడుగారు నీకోసం సూస్తున్నారు' అన్నాడు సింగన్న.

'ఊఁ...' బరువుగా మూలిగాడు కిష్టప్ప. సింగన్న వెళ్ళిపోయాడు.

'యేరా...సెప్పు... శందిరిగాడెక్కడ?' అన్నాడు సింగన్న దాకతో దాచిన మంగళ సూత్రాన్ని బయటికి తీసి.

'ఇదో కిష్టా! అయిందేదో అయిపోయింది. ఇంకా ఎందుకు సెప్పు...' అన్నాడు శంకరయ్య కిష్టప్పని చల్లబరచాలనే వుద్దేశ్యంతో.

'శ్శ...నోర్మూయవే...పిరికినాయాలా.. పిరికి కబుర్లాని...' అన్నాడు విసుగ్గా కిష్టప్ప.

'ఒకసారి జైలుకెళ్ళొచ్చావుగందా ... ఇప్పుడొచ్చావో లేదో మళ్లీ ఎళ్లడమెందుకావి...'

చివరిమాటలు వాన్నేకాడు.

కిష్టప్ప చేతిలోని సోడాకాయని బల్లకేసి కొట్టాడు కోపంగా— మట్టూడిపోయింది. రెండు కత్తుల్లా మొనదేలింది సీసా.

దాన్ని శంకరయ్య కంఠం దగ్గరగా పెట్టాడు.

'మంగళసూత్రం మాసయినా గావకం తెచ్చుకోరా యెదవ నాయాలా! ఒకసారి జైలుకెల్లినా వందసార్లు ఎల్లినా ఒకటేరా...! తప్పేదియ్యా... శందిరిగాడు దొంగనాయాలు ... మళ్లీ జైలు కెళ్లాలి...'

అన్నాడు ఆవేశంగా ఆయాసంగా.

'అన్నా అన్నా ... అదే కూడదంటూంట...ఇంకా ఎందుకు గొడవ ... నాయుడిగారి దగ్గర కుర్రుడూ: రోజా మొల్లుపోద్ది...'

'శ్శ...నోర్మూయ్ యెదవనాయాల... యెదవ నాయాలాని...' అని తుపుక్కున ఉమ్మాడు కిష్టప్ప.

మొహం తుడుచుకొని కిష్టప్పని కోపంగా చూసింది పక్కగా నిలబడ్డ ఎంకి.

'ఏంది మావా! యిదేనా రావడం...? ఎట్టా...?' అంది కిష్టప్పని ఎగాదిగా చూస్తూ.

ఆమె కంటికి కిష్టప్ప చేతిలో మంగళ సూత్రం నదరుగా ఆనింది,

'సూత్రావేంటి...! కట్టేయ్ ... నా మెళ్లో కట్టేయ్...నా కంటే సక్కనైందేటి ఆ రంకుల సెల్లమ్మ...'

అంది కిష్టప్ప చేత చాలకాలంగా మెళ్లో తాళి కట్టించుకోవాలని వువ్విళ్ళూరుతున్న యెంకి.

'పోదు ముయ్య సిగ్గులేందానా...? పెళ్ళంటే నాయుడి పక్కలో దొల్లడం కాదే...?'

అన్నాడు సరియ్యన లేస్తూ కిష్టప్ప.

క్రీనీడలో ఓ నీడ తారట్లాడ్డం గమనించాడు కిష్టప్ప. నీడని బట్టే మనిషిని వూహించాడు.

నరనరాలు వుద్రేకంతో పొంగిపోయాయి. అమాంతం లంఘించి పారిపోవాలని ప్రయత్నించే శంద్రిగాడి మీద పడ్డాడు. కత్తిలాంటి సోడాబుడ్డి చేతులోనే వుంది.

వాళ్ళు తెలియని ఆవేశం అతడ్ని హంతకుడ్ని చేసేసింది. మరుక్షణంలో రక్తం! రక్తం మడుగు!

కెవ్వున అరిచి అక్కడ్నుంచి పారిపోయింది యెంకి. శంకరయ్య పారిపోవటానికి పంచె యెగగట్టాడు. కిష్టప్ప లేచాడు.

'వురే కిష్టా ... ' ఎవరిదో బలహీనమైన కంఠం అతడ్ని కట్టేసింది. రక్తం మడుగులో చూశాడు. ఎవరిదో కాదు ఆ పిలుపు శంద్రిగాడిదే


'ఒక్కమాటరా...సివరగా ఒక్కమాట వినిపోరా ... ' అన్నది గొంతు ఎలానో పెగుల్చుకొని. రక్తపుమడుగు దగ్గరగా వెళ్లాడు కిష్టప్ప వెళ్ళకూడదనుకుంటూనే. వాడి ముఖం చూడకూడదనుకుంటూనే.

'సెల్లమ్మబతుకు అన్యాయం అయి పోయింది. నువ్వా అన్యాయం సెయ్యకురో...



విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది. ముక్కుదిబ్బడ పోగొడుతుంది తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాపహాయిగా, చక్కగా నిద్రపోతుంది.

విక్స్ వేపొరబ్ లో వున్న ఓ గొప్పగుణం: జలుబు బాధలు కలిగే ముక్కు, గొంతు, గుండె, వీపుల మీద రాయచ్చు. ముక్కుదిబ్బడ ఎంత తొందరగా పోయి, జలుబు బాధ తగ్గి పాప ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది:



బయట-చర్మం మీద



లోపల-ఊపిరి ద్వారా

1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది, హాయినిస్తుంది

2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందుఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చినప్పుడల్లా ఈ మందుఆవిరి వంట్లో ప్రవేశించి, ముక్కుదిబ్బడను పోగొడుతుంది. గొంతు నొప్పిని, గుండెల్లో బరువుని తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయంచేస్తుంది.

ప్రత్యేక గమనిక



బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.



విక్స్ వేపొరబ్-జలుబుబాధలకి ఆధునిక ఔషధం

కర్త కర్మ క్రియ

సెల్లమ్మ నా సెల్లెల్లాంటిదిరా... నువ్వు దానిబతుకు అన్యాయం సెయ్యకు.'

అన్న మరుక్షణంలో అతనినోరు పడిపోయింది. హంస ఎగిరిపోయింది.

కిష్టప్పలో మనిషి మేల్కొన్నాడు.

'సెల్లమ్మ... సెల్లెలు... సెల్లెమ్మ... సెల్లెలు' ఇవే అతని తలలో సుడిగుండాల్లా తిరుగుతున్నాయి.

ఆ సుడిగుండాల్లో పదేళ్ల క్రిందటి పెళ్లిపందిరి కనిపించింది — సన్నాయి వినిపించింది.

తను పెళ్లిపీటలమీద కూర్చున్నాడు. చుట్టూ అవిరేడు బొనలు. ఏదో వింతయిన ఆనందం...

పక్కన సెల్లమ్మ కూర్చునే సమయమయింది.

'సెల్లమ్మ కనపడ్డంలేదు' అన్నారెవరో...! కలకలం లేచింది.

చేతులో మంగళసూత్రంతో పరుగెట్టాడు. ఇల్లంతా వెదికాడు. సెల్లమ్మ కనిపించలేదు. ఏమయింది? ఏమయింది?

చెట్టూ పుట్టంతా వెదికేశాడు.

గడ్డిమేట్లో కనిపించింది సెల్లమ్మ.

బట్టలన్నీ తొలగిపోయున్నాయి

ఆమె నిండు యవ్వనం వెన్నెల్లో ఆరబెట్టినట్టుగా వుంది.

'సెల్లమ్మా... సెల్లా!' అని అరిచాడు తను.

దూరంగా పెద్దలైట్లు వేసుకుని నాయుడుగారు, పాలేళ్లు వచ్చారు.

ఆ వెలుగులో సెల్లమ్మ బాబు మల్లూ కనిపించాడు.

మల్లూ మల్లూలా లేడు. రక్తం గుడ్డలో చుట్టిన ముద్దలా పడివున్నాడు.

సెల్లమ్మ కోలుకుంది.

'నాబతుకు అన్యాయమయి పోయింది మావా...' అంది నీరసంగా.

'ఎవరాడు...? ఎవరాడు...?' ఆత్రంగా అడిగాడు తను.

'శంద్రిగాడు మా బాబుని సంపేశాడు' అంది. ఇంకా ఏదో చెప్పబోయి స్పృహతప్పిపోయింది.

శంద్రిగాడి కోసం వెదికాడు తను. నాయుడుగారు పాలేళ్లు వెదికారు. ఎక్కడా దొరకలేదు.

పోలీసులు వచ్చారు.

పోలీసులతో పాటు శంద్రిగాడు కూడ వచ్చాడు.

సెల్లమ్మ పుట్టినప్పట్నించి కిష్టప్ప పెళ్లామే. కిష్టప్ప చెడు తిరుగుళ్లు మల్లూకి నచ్చలేదు. శంద్రిగాడికిచ్చి చేయాలనుకున్నాడు. మల్లూని కిష్టప్ప భయపెట్టాడు. ఒకసారి పెద్ద కొట్లాట కూడా అయింది. అది పోలీసుల దాకా వెళ్లింది.

ఇప్పుడు మల్లూ హత్య! కిష్టప్ప పెళ్లి!

వెంటనే పోలీసులు కిష్టప్పని తీసుకెళ్లారు

శంద్రిగాడు బలమైన సాక్షి!

కళ్లు లేని న్యాయం కటకటాల్లోకి తోసింది!

ఒకటి కాదు, రెండు కాదు—పదేళ్లు! కఠిన శిక్ష!!

ప్రేమించిన నేరానికి, పెళ్లి చేసుకుంటున్న నేరానికి శిక్ష పదేళ్లు?

'ఏరా...మల్లూ మావని సంపేసని అబద్దం సాక్ష్యం చెప్పావుగా ... ఇప్పుడు శంద్రిగాడ్ని సంపా. నువ్వు సూత్తుండగా సంపా. సెప్పు సాచ్చెం...! తప్పాదియ్యా, నీ సావుకు నేను సాచ్చెం సెబుతాలే!...'

అంటూ శంకరయ్యమీదికి రాబోయాడు కిష్టప్ప.

శంకరయ్య ప్రాణాలు పైనే పోయాయి.

పరుగెత్తికెళ్లి నాయుడుగారి కాళ్ల మీద పడ్డాడు. అతడ్ని తరుముకు వచ్చిన కిష్టప్ప రూపం చూస్తూంటే నాయుడుగారికి కంపరం పుట్టుకొచ్చింది.

'ఏంట్రా కిష్టా ఎప్పు డొచ్చావ్ ... ఈ గొడవంతా ఏమిటి?' అన్నాడు నాయుడు తెచ్చి పెట్టుకున్న ధైర్యంతో.

నాయుడ్ని చూస్తూనే ఆగిపోయాడు కిష్టప్ప. నరనరాల్లోను హరాయించుకున్న పుప్పు స్వామి భక్తికి సలాం కొట్టింది.

వెనుదిరిగి పోయాడు.

పోయి శంద్రిగడింట్లోకి వెళ్లాడు.

సెల్లమ్మ వొంటిమీద చీర చుట్టబెట్టుకొని పడుకుని నీరసంగా మూలుగుతోంది.

అమెను లేపి కూర్చోబెట్టాడు.

'శెప్పే ముండా...శంద్రిగాడితో కులుకుతున్నావు కదూ...నన్ను జైలుకు సాగనంపినోడితో కులుకుతున్నావు కదూ...సెప్పవే' అంటూ లెంపలు వాయించాడు.

'అవును మావా...నిన్ను జైలుకు పంపినోడితోనే కులుకుతున్నా ... శంద్రిగాడితో కాదు......నాయుడు గారితో......' అంది సెల్లమ్మ ఓపిక చేసుకుని.

అసలు కథ అప్పుడర్థమైంది.

కిష్టప్ప పెళ్ళికి నాయుడు కూడా వచ్చాడు—పెళ్ళి పందిట్లోకి కాదు. గడ్డివామి దగ్గరికి. కిష్టప్ప అర్జంటుగా మాట్లాడాలి రమ్మంటున్నాడని శంకరయ్యతో సెల్లమ్మకి కబురెళ్ళింది.

సెల్లమ్మమీద కన్నేసి ఉంచాడు నాయుడు.

కిష్టప్ప అడ్డంగా ఉన్నాడు.

మల్నాని ఎగదోశాడు. కిష్టప్ప మీద చెప్పాలనివన్నీ చెప్పాడు. మల్నా మనసును విరిచేసాడు

కిష్టప్ప పెళ్ళి!

అంటే సెల్లమ్మ తనకు కాకుండా పోతుంది...? ఇంత అందమూ, ఇంత యవ్వనమూ, అంత ముగ్ధత్వము కిష్టప్ప సొమ్మయిపోతుం దన్నమాట.

పెళ్ళయ్యేలోపున ఏదో చేయాలి! ఎలా!

గడ్డివాము దగ్గర కాపేసి, శంకరయ్య సాయం తీసుకొన్నాడు.

కిష్టయ్య కాకితో కబురంపితే వచ్చేస్తుంది సెల్లమ్మ.

గడ్డివాముదగ్గరికి పరిగెత్తుకొచ్చింది నాయుడికి బలైపోయింది!

అకస్మాత్ సంఘటనకి స్పృహ తప్పి పడిపోయింది. తండ్రి మల్నా వచ్చాడు నాయుడితో కలపడ్డాడు.

శంద్రిగాడు సూశాడు.

స్వామి భక్తిని ప్రకటించుకోడానికిదే సమయం! మల్నాతో హోరాహోరీ పోరాటం సాగించి.

మల్నా రక్తం మడుగులో కుప్ప కూలాడు.

తర్వాత తెలిసింది—గడ్డివాములో సెల్లమ్మ సంగతి!

పొరపాటు తెలుసుకున్నాడు, మొత్తుకున్నాడు.

'పోలీసులు వస్తారు...పట్టుకుపోతారు'

అన్న నాయుడి మాట తుపాకీ దెబ్బలా పని చేసింది. కూలిపోయాడు శంద్రిగాడు.

సెల్లమ్మసంగతి ఎవ్వరికీ తెలియకుండా వుంటే హత్యా రహస్యాన్ని కాపాడుతానని నాయుడు మాటిచ్చారు. పోలీసులకు పట్టివ్వకుండా దయతలచి వదిలేసాడు.

హత్యానేరం తప్పిపోయింది.

కిష్టప్ప హంతకుడు.

తగినంత సాక్ష్యం బలంగా దొరికింది.

సెల్లమ్మ చచ్చిపోవాలనుకున్నది, కాని చావలేక పోయింది. శంద్రిగాడు ఆమెకు ధైర్యం నూరిపోసాడు. చెల్లెమ్మలా చూసుకుంటానని మాటిచ్చాడు. అతని ఆదరణ ఆమెకి కొండంతబలం ఇచ్చింది.

మానంపోయిన యిల్లాలు— మానాన్ని పోగొట్టినవాడ్నే భర్తగా నమ్ముకొంది. వాడికే సర్వస్వం అర్పించేస్తోంది! గుండె రాయి చేసుకుని తెలియని సంతృప్తితో శేష జీవితం గడిపేస్తోంది.

కర్త కర్మ క్రియ

నాయుడు సెల్లమ్మ బాగోగులు చూస్తూనే వున్నాడు.

వస్తూ పోతూనే వున్నాడు రహస్యంగా.

సెల్లమ్మ గర్భవతి అయినప్పుడు ఆమెకి భర్త కావలిసి వచ్చాడు.


శంద్రిగాడు శుద్ధ పిరికివాడు.

మల్లాన్ని చంపిన నేరానికి ఆ బాధ్యత తన నెత్తిన వేసుకున్నాడు. తనకి సెల్లెమ్మ చెల్లెలు లాంటిది! లోకం దృష్టిలో సెల్లమ్మ శంద్రిగాడి భార్య!

ప్రసవించింది సెల్లమ్మ నాయుడు పిల్లవాడి పోషణకి భయపడ్డాడు. శంకరయ్య సాయంతో సెల్లమ్మని సెల్లమ్మగానే మిగిల్చాడు.

పిల్లలుంటే అడ్డమని...!

శంద్రిగాడు చావలేక బ్రతుకుతున్నాడు.



చేసిన పాపానికి ప్రాయశ్చిత్తం కోసం ఎదురుచూస్తూ బ్రతుకుతున్నాడు కిష్టప్ప కోసం పడిగాపులు పడివున్నాడు.

వచ్చినిజం తెలిసింది.

కిష్టప్ప తప్పు తెలుసుకొన్నాడు.

జుట్టు పీక్కున్నాడు. తల గోడకేసి బాదుకున్నాడు. తను వచ్చేముందు కన్నం లోంచి పారిపోయింది నాయుడన్నమాట...!

'నాయుడూ...' అని గట్టిగా అరిచాడు.

పూరిపాక జవజవ లాడిందా అరుపుకి.

పాకలోంచి నాకటే పరుగు తీసాడు.

నాయుడింటికి వెళ్ళేదారిలోనే పోలీసు లడ్డొచ్చారు.

తప్పించుకోడానికి వీల్లేకుండా అడ్డొచ్చారు.

శంద్రిగాడి హత్యకి శంకరయ్య సాక్ష్యం...!

నాయుడిగారి అండదండలు.

మళ్ళీ శిక్షపడినరోజున తన జీవితం గురించి మధనపడలేదు కిష్టప్ప.

'సెల్లమ్మా...!' అని అరిచాడు.

అప్పటికే సెల్లమ్మ ఈలోకంలో లేదు.

ఏదో లోకంలోంచి సమాధాన మిచ్చింది. ఆ సమాధానాన్ని కోర్టుగోడలు ప్రతిధ్వనించాయి.

'నాయుడూ వస్తాను. మళ్ళీ నీ కోసం వస్తాను... నీసావు సూస్తాను...'

అన్నాడు కసిగా పళ్ళు నూరుతూ కిష్టప్ప. కుక్కకాటు, చెప్పుదెబ్బ రెండూ బాధపెడుతూనే వున్నాయి.

మళ్ళీ వస్తాడో రాడో ఆ న్యాయానికి తెలియాలి!

మళ్ళీ కసి తీర్చుకుంటాడో లేదో ఆ చట్టానికి తెలియాలి!

నాయుడుమాత్రం ఎప్పటిలా చీకూ చింతాలేకుండా వున్నాడు. సెల్లమ్మ లేని లోటు ఎంకి తీరుస్తూనే వుంది. శంకరయ్య సోడాకాయలు,సారాబుడ్లు సప్లయి చేస్తూనే వున్నాడు.

కసిగా దొర్లిపోతున్న కాలంలో— కిష్టప్ప కటకటాల్లో పండి పోతున్నాడు!


ఒకే ట్యూబుతో ఐదు రకాల ఫినిష్‌లు!
□ వివిధోపయుక్తమైనది—ఒక ట్యూబును వివిధ అప్‌కొలైట్ బేస్ పెయింట్లతో వాడవచ్చును. వెంటనే మీకు నచ్చిన ఫినిష్‌లు—అద్దము వంటి మెరుగు, మందమైన మెరుగు, మేట్ (తళతళలాడని) మెరుగు, హేమర్, మెటాలిక్ వంటి ఫినిష్‌లు—వస్తాయి.
□ వీటికి అప్‌కొలైట్ బేస్ పెయింట్లను ఎంచుకోండి: సింథెటిక్ ఎనామిల్, అక్రిలిక్ ఎమల్షన్, డెకోప్లాస్ట్ వాల్ ఫినిష్, సింథెటిక్ మేట్, హేమర్ మరియు మెటాలిక్ మరియు అక్రిలిక్ వాషెబిల్ డిస్‌టెంపర్.
□ కావలసిన రంగు తక్షణమే తెచ్చేది మేజిక్‌టచ్.
మేజిక్‌టచ్
కావలసిన రంగును తక్షణమే తెచ్చేది
Apcolite
majiktouch
ఎక్కడ రంగు కావలెనో
అక్కడ
ఏషియన్ పెయింట్స్
ఏషియన్
పెయింట్స్
LPE-AIYARS A. 192A TEL

కొత్త సీరియల్ ప్రారంభం !





'ప్రియమైన అన్నాయ్ !

జాబు అందింది. జాబు వ్రాయడం ఆలస్యమే అయ్యింది. అందుకు కారణం వుంది. చెప్పనా మరి ? యిప్పుడే ?

నీ మనస్సు నిండుగా మంచి గంధం. మల్లెల పాన్పు నీ అంతరంగం. ఇంత నిర్మలమూర్తివైన నీకు చెల్లాయినన్న తలపే చాలు నాకు. ఎంతో హాయినిస్తుంది.

నా మనస్సులో ఓ వింత ఆలోచన కదులుతోంది. బహుశః ఆ నా ఆలోచన నీకు నచ్చదేమో ! ఎందుకో తెలుసు నాకు.


పువ్వులా పెంచుకున్నావు చెల్లాయిని. నవ్వులతో నిండి నందనవనమై విరియాలనుకున్నావు. బృందావనమై వెలగాలి నా జీవితం అని ఆశీర్వదించుతున్నావు మనసారా.


ప్రతి మనిషికీ ఆత్మీయతా, అనురాగం అందాలి. ఆ రెండూ నీవైనా కున్నావు. అయినపుడెందుకురా అన్నా? భయం నాకు!? అర్థబలం అంతగా లేనివాళ్ళ అదృష్టమన్నందుకోవడం కష్టమే !

అలా అని మనసు చంపుకున్నాననుకోకు. లేదు. అంతగా తొందరపడదీ చెల్లాయి అంతరంగం.

మనస్సు నిండుగానున్న మధువులాంటి మమతతోనే పెంచుకున్న అతను రా అన్నాయ్! నేను!

అయినా రాజశేఖరం బావకేం తక్కువ?





రాధ అక్కయ్య అనురాగమయి. అమృతం కన్నా తీయని అనురాగాన్ని పంచి యిచ్చింది బావకు. వెన్నెలకన్నా చల్లని అంతరంగాన్ని అలయంగా మలచింది. 'ఆ పవిత్ర ప్రేమ తోనే జీవితాన వెలుగులు పండించుకోవాలి. ఆనందం నింపుకుని దివ్యలమై పోవాలి,' అనుకున్నారు అక్కా బావలు.

కాని వాళ్ల ఆశాసౌధం పునాదులతోనే రూపుమాసి పోయింది.

బావ జీవితం వెలుగుల్ని పండించుకోలేక పోయింది. విషాదాన్ని జీర్ణం చేసుకోలేక పోయింది.

అందుకే అత్తయ్య బాధపడుతోంది. మనో వ్యథతో కుమిలిపోతోంది. 'జీవిత సంధ్యాసమయాన నా హృదయాన రగులు తూన్న అగ్నిగుండాన్ని చల్లార్చి ఆవేదన లేకుండా చేయి తల్లీ! హాయిగా కళ్లు మూస్తాను. అత్తయ్య ఏ లోకంలో వున్నా తప్పక ఆశీస్సులతో శుభం పలుకుతుంది, నీకు' అంది అత్తయ్య.

ఉహూ! ప్రార్థించింది. ఏం చేయను మరి?

ఈ దానం కర్ణుడు కవచకుండలాల్ని దేవేంద్రునికిచ్చినట్లుందంటావా?! రాజ శేఖరం బావతో సుఖాన్ని అందుకోలేనా అన్నాయ్!? ఆనందాన్ని పొందలేనంటావా? అందుకు అండగా నీవు నిలబడలేనంటావా?

ఎందుకీ సమస్యల తోరణాన్ని గుచ్చి మరీ మెడలో వేసుకుంటావు? అని ప్రశ్నిం చుతావు నువ్వు!

ఏమో రా! అన్నాయ్! ఈ సాహసాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానించాలనే నిశ్చ యించుకున్నాను. అందుకే అత్తయ్యకు మాట యిచ్చాను. బావను నా మనస్సున నిల్పుకోగలననీ. మమతల పందిరివేసి మధు వును కురిపించగలననీ.

'అన్నయ్య లేడనుకున్నావా!' అంటావు! అంతేగాదు. 'నీ మనస్సంత దూరంగా జరిగి పోయిందా యిపుడే!' అని కళ్లల్లో నీరు

వింపుకుంటాడు నా అన్నయ్య.

లేదన్నాయ్! అంత లోతుగా ఆలోచించకు. మరీ యింతగా తొందరపడకు.

కరుణా విభవుడైన కృష్ణుని సాక్షిగా చెబుతున్నాను—

మందహాస కాంతులతో లోకాన వెలుగులు నింపించే ఆ నా బంగారు ప్రభువు, మందరగిరిధారికి ప్రణమిల్లి మనస్సు విప్పుతున్నాను—

అన్న మనస్సు నేనాడూ నొప్పించలేదీ చెల్లాయి. నా మనస్సున విరిసిన మమతల మల్లెలతో అన్నకో ఆలయం మలుచుకున్నా నేనాడో.

నా మనస్సు నీకు తెలుసు, అందుకే యింతగా సాహసించాను. బావకు ఏవో వ్యసనాలున్నాయట. కోపగించకు. అసహ్యంతో ఆలోచనల్లో పడి అపార్థం జేసికోకు. ఎందుకంటావా?

మంచిని ప్రేమించి వున్నతిని సాధించడంలో గొప్పతనం లేదు. చెడుని ఎదుర్కొని ఆశయాల్ని నిలబెట్టుకోవడంలోనే నిజమైన గొప్పదనం వుంది. ఏమంటావురా? అన్నాయ్!

పసిపాపలా లాలించావు. అల్లరి దొంగా! అంటూ మురిపెంతో కరిగిపోయావు. 'చెల్లాయ్!' అంటూ అనురాగం నిండిన హృదయాన నా కోసం మమతల మల్లెల మాలల్ని అల్లి వుంచుకున్నావు.

ఓ సాహసానికి నా జీవితం బలైపోతుందేమోనని భయపడతావు. కానీ అలా

మన:షులూ...

కాబోదని నాకెందుకో అన్పించుతోంది.

అమ్మ ఒడి ఎరగను. అన్నయ్య కంఠాన మ్రోగిన జోలపాటల్లో అమ్మగొంతు విన్పించేది. ఆ ఆ కన్నులలో అమ్మ కన్పించేది, అమ్మకో రూపం మలచుకున్నా నా కన్నులలో వెలిగే అనురాగంతోనే. అందుకే నిన్ను కాదనలేను నేను. నన్ను కాదనలేవు నువ్వు. అత్తయ్యకు కోపంలో ఏమీ వ్రాయకు.

నీ అభిప్రాయం యిక్కడే చెప్పవచ్చు. వెంటనే బయల్దేరి రా! నీ ఆరోగ్యం కోసమే నా ఈ తహతహ. నా అన్నయ్య ఔన్నత్యం కోసమేనా ఈ ప్రయత్నమంతా.

చదువుకున్నవాడు. సంస్కారమెరిగినవాడు బావ. సంఘాన హోదాతో బతుకుతున్నాడు. ఆ హోదాకు మురిసిపోయి మోసపోవడంలేదు నేను. ఆ యింట్లో నృత్యం చేస్తూన్న సిరిని జూచి ఆశతో చేతులు కాల్చుకోవటం లేదు. మరేమిటని ప్రశ్నించుతావ్!

పరిస్థితుల ప్రభావానికి తట్టుకోలేక లోని మానవత్వాన్ని మరిచి దానవత్వానికి దాసోహమన్న సాటిమనిషిని మేల్కొల్పాలనే నా ఈ సాహసం.

రాధ అక్కయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలనే నా తహతహ. అత్తయ్య హృదయాన ప్రశాంతిని ప్రతిష్ఠించాలనే నా ఈ ముందడుగు, అర్థం జేసుకున్నావా!

అన్నాయ్! ఆశీస్సులందించగలవా యికనైనా! నీ ఆశీస్సులు లేనిదే ఈ చెల్లాయికి విజయం అందదు.

అమ్మను నీలో చూసుకున్నాను.
నాన్నను నీలో సృజించుకున్నాను.
లోకాన వున్న అనురాగమే నీవను కున్నాను.
నాకున్న సర్వమూ అన్నయ్యే నను కున్నాను.
కాదని అనగలవా? అన్నాయ్!
జాబు అందగానే వస్తావని ఆశించుతూ—
అందుకే ఎదురుచూస్తూ
మిగిలిపోతున్న—

నీ చెల్లాయి—
'మాధవి'

ఆలోచనలతో తన వునికినే మర్చిపోయాడతడు. మనస్సు నిండుగా ఏవో తెలియని భావాలు సంద్రాన అలల్లా లేచి పడుతున్నాయి.

జాబు చేతుల్లోనే వుంది. ముత్యాలు జల్లినట్లున్న అక్షరాల్ని కనులింకా చూస్తూనే వున్నాయి.

'ఎవరదీ! మాధవేనా వ్రాసింది?' ప్రశ్నించింది వంటయింటి గుమ్మంలో నిలబడిన అన్నపూర్ణమ్మ.

'అవునత్తయ్యా!' అన్నాడు సారథి ఆలోచనల్లోంచి తేరుకొని.

'రమ్మంటోంది!' అన్నాడు తిరిగి తానే. ఆ చెప్పడంలో వెళ్ళక తప్పదన్న భావం ప్రస్ఫుటంగా ధ్వనించింది.


'వెళ్ళి రా నాయనా! ఎందుకో వ్రాసిందో!'

'రాజశేఖరం ఎలాంటివాడంటావు! అత్తయ్యా!' తనను తానే ప్రశ్నించుకున్నట్లుందతని కంఠం. హఠాత్తుగా సంభాషణ రాజశేఖరం మీదికి తిరిగేసరికి కించిత్ ఆశ్చర్యం కలిగిందామెకు. కానీ సారథి ఏ వుద్దేశ్యంతో ప్రశ్నించాడో అర్థంగాకుండా పోయింది.

'ఎప్పటి రాజశేఖరం నాయనా!' ఆమె కంఠాన దుఃఖం వుబుకుపోతోంది. కనుల నిండుగా అశ్రుబిందువులు తళుక్కుమన్నాయి.

'అదే! రాధతోపాటు మీ యింట్లో వున్నపుడు!'

మద్రాసులో వున్న బీచి లాంటి - బీచి
మన వీధిలో పెట్టిస్తానని మాటిచ్చేను -
ఓట్లన్నీ నాకే వేసి గెలిపించారు




మీనోటి కంపు ఊరందరికీ తెలిసినా, మీకు తెలిసేది ఆఖరికే.



C I B A COSMETICS

మీ నోటివెంట చెడువాసన వచ్చే అవకాశం కలుగకుండా చూసుకోవటమే చాలా శ్రేయస్కరం. బినాకాగ్రీన్‌తో మీపళ్లు తోముకోవటం ఆరంభించండీరోజే. రోజంతా, మీరు విడిచే ఊపిరిని తాజాగా మధురంగా ఉంచ గలిగిన ప్రకృతియొక్క స్వకీయ దుర్గంధహారిణి, క్లోరోఫిల్ ఉంది బినాకా గ్రీన్‌లో.



Binaca Green

mcm/cg/2 tL

ప్రక్కనే వున్న అరుగుమీద కూర్చుండి పోయిందామె. సన్నని నిట్టూర్పుతోబాటు కంఠాన బాధ తరంగాలై దూకుతుంది.

క్షణమాత్రం ఆగి అన్నది కనులు వత్తుకుంటూ—

'అనురాగానికీ, ఆనందానికీ ప్రతిరూపం. ఇంతకన్నా ఎక్కువ చెప్పలేనయ్యా! అతడిని గురించి.'

రెండుమూడు నిమిషాలవరకూ నిశ్శబ్దంగానే వుండిపోయారిరువురూ.

'అనురాగం కరువైనపుడు అంతరంగాన్ని వ్యసనాల పాలుజేసిన మనిషి మళ్లీ బాగుపడగలడా అత్తయ్యా! ఆ మాత్రం నిగ్రహంలేని మనస్సున యింకా మమకారం వుంటుందా? మరోసారి మనిషిగా, అనురాగమూర్తిగా మారగలడా?' సందేహాలే ప్రశ్నలరూపంలో వెలికి వచ్చాయి.

'అనురాగం నిండిన మనస్సుగలవాళ్ల స్నేహాన మారవచ్చు' దిగులుగానే వుందామె స్వరం.

ఆ పైన మరో సందేహమూ రాలేదు—ప్రశ్నా లేదు అతనినుంచి. ఎదురుగా కన్పించుతూన్న బుద్ధ విగ్రహం వంకే చూస్తూండిపోయాడు.

అన్నపూర్ణమ్మగారి కనులలో గిర్రున తిరిగిన నీటిలో గతం తళుక్కున మెరిసింది.

*　　　*　　　*

చిన్నతనంలోనే భర్తను పోగొట్టుకున్న అన్నపూర్ణమ్మగారి హృదయం అనురాగానికి ఆలయం. పసిపాపలపై ఆమె కెనలేని మమకారం. అందుకే తమ్ముడి కూతురయిన రాధను తన యింట్లోకి తెచ్చుకుంది. మనస్సున దాచుకున్న మమతతోనే కన్నులలో వుంచుకుని మరీ పెంచుకుందా పసిపాపను.

లేమిలో వున్న తమ్ముడు, రాఘవయ్యగారికా పెంపకం అదృష్టదేవత వరించి వచ్చేన్ల సంతోషాన్ని కలుగజేసింది. రాధగాక, మాధవీ సారథుల భవిష్యత్తుల్నికూడ తీర్చిదిద్దాల్సిన బాధ్యత వున్న ఆయనకు అక్క కోరిక ఎంతో బలాన్ని యిచ్చింది. అందుకే సంతోషంగా యిచ్చారు రాధను.

ఉన్న ఆస్తితో మరో మేనత్త కొడుకు రాజశేఖరానికిచ్చి, రాధ జీవితాన ఆనందానురాగాల్ని పండించిందామె.

మనుషులా...

కానీ ఆ ఆనందం ఎన్నాళ్లో నిలువలేదు. వెన్నెల వెలుగులో, మనస్సున విరిసిన మమతల మల్లెల పందిరిక్రింద తమ జీవితాల్ని హాయిగా గడుపుకుందా మనుకున్నారా దంపతులు. వంశ పారంపర్యంగా వస్తూన్న క్షయ వ్యాధి రాధను మూడు మాసాల్లోనే బలి తీసుకొంది.

రాజశేఖరం భవిష్యత్తు కూలిపోయింది. ఆ యువకుని కలలు కరిగిపోయాయి. మధుర భావాలు పండించుకొన్న ఆతని హృదయం ఎడారిలా మారిపోయింది. రాధ మిగిల్చిన తీయని స్మృతులే ఆ ప్రేమపూర్ణ హృదయానికి రవ్వంత హాయినిచ్చేవి. కానీ మరుక్షణంలోనే ముందు పరుచుకున్న ఎడారివంటి జీవితం, మనస్సును పిండివేసేది. నిరాశతో నిట్టూర్పులు విడిచేవాడు 'ఏ ఆశాలేని తన జీవన తరువు ఫెళ్లున విరిగి పడినా బావుండును' అని లోలోన శపించుకునేవాడు.

మధురమైన కలలతో గడచిన రాత్రుళ్లు మదిలో మెదిలి నిదుర అన్న మాటే లేకుండా నిస్పృహతో నూపివేసేయి. డాక్టరుగా తనకు తెలిసిన మందులతో కొన్నాళ్లు ఆరోగ్యాన్ని కాపాడుకున్నాడు. కానీ రాధ స్మృతులు అతడి నొక్కక్షణం కూడా నిలువనీయడమే లేదు. హాస్పిటలు మూసివేశాడు. రోగుల్ని చూడటం మానివేశాడు. తాను డాక్టరునన్న మాటే మర్చిపోయాడు శూన్యం తప్ప ఏదీ మిగలని ఆ డాక్టరు జీవితం క్రమ క్రమంగా వ్యసనాలలో నిండిపోయింది.

మనస్సున రగులుతున్న బాధను మరిచిపోడానికి మద్యపానం మొదలెట్టాడు. ఆ నిషాలో నలుగుతూన్న మనస్సు పేకాటలో తనను తానే మరిచిపోయింది. ఈ వ్యసనాలకు బానిస అయిన కొడుకును చూసి కుమిలిపోసాగింది రాజ్యలక్ష్మమ్మగారి మాతృహృదయం. ఆవేదనతో, దుఃఖంతో ఆమె హృదయం ముక్కలు ముక్కలై పోతోంది.

ఏ మాట అన్నా విన్పించుకోలేని స్థితిలోకి వచ్చిన రాజశేఖరాన్ని చూసి కంట నీరు పెట్టుకునేదామె అనుక్షణమూ. బంగారు భవిష్యత్తున్న ఆతని బ్రతుకు బండలైపోవడం చూసి ఆ మమకారమూయి దుఃఖంతో నలిగిపోతోంది.

అందుకే రాధ చెల్లెలు మాధవిని జాబు రాసి మరీ రప్పించుకుంది. కొన్నాళ్లు తన మనోవ్యధను కొంత వరకైనా మరిచిపోగలనేమోనని.

అందాల ప్రోవు మాధవి విశాలమైన ఆ కనులలో చిరునవ్వు తళుక్కు లీనుతూంటుంది. ఎర్రని, సన్నని ఆ నాజూకయిన పెదవు లతి అందంగా కదులుతూంటాయి. ఎక్కువగా తెల్లని చీరలే కడుతూంది. మనస్సూ తెల్లన. మగువ అందమూ తెల్లన — అన్నట్లు పాలరాతి బొమ్మలా, వెన్నెల రేఖలా మెరిసిపోతూంటుంది.

మాధవి రాకతో నిశ్శబ్దం, నిరాశా పరుగుబుచ్చుకున్నాయి. ప్రశాంతత వెల్లి విరిసింది యింటి నిండుగా. పూల తీగలు క్రొత్త అందాల్ని సంతరించుకున్నాయి ఆ గృహంలోని ప్రతి వస్తువూ కొత్తదనాన్ని నింపుకొని ఆకర్షణీయతలో మెరిసిపోతోంది.

ఏ వేళలో ఏ పని చేయాలో ఆ పనే జరుగుతుంది. ఏ నౌకరు పనీ ఆలస్యం కాగూడదు—అపరిశుభ్రంగా కన్పించ గూడదు.

సంధ్యాకాంతులతో ఆ గృహాన సంతోషం కూడా పరవశించి నాట్యం చేసింది.

'అత్తయ్యా! భాగవతం చదవనా! బావా! రాత్రికి పెందరాడే రావాలి ఇంటికి. రాముడూ! యిలా రావమ్మా! ఈ గులాబీల్ని ఆ టేబిల్‌మీద వుంచిరా!' అంటూ ప్రతి మనిషితోనూ మాట్లాడుతూనే వుంటుంది ఎంత పనిలో నిమగ్నమై వున్నా. వ్యర్థంగా ఒక్క అక్షరమైనా వెలువడదా పెదవుల నుంచి. ఎవరి మనస్సూ నొవ్వనీయదు. చిన్నబోనివ్వదు. తాను ఎదుటివారి మనస్సున నిలబడినట్లు, మధురంగా మాట్లాడించుతుంది. అనురాగభరితమైన ఆమె కంఠం తీయగా, హాయిగా విన్పిస్తుంది.

ఆ కన్నులలో పరుగులు పెడుతూన్న నవ్వులతో కన్పించుతూ, ఎదుటివారి హృదయాలనిండుగా హాయి నిండేట్లుగా, ప్రవరిస్తుంది. 'వెన్నెలకన్నా చల్లని హాయి నిండుతుంది.' మాధవితో మాట్లాడినంత సేపూ' అనుకుంటాడు రాజశేఖరం లోలోన—

మాధవి వచ్చిన దగ్గర్నుంచీ యింటి దగ్గర రెండుమూడు గంటలు ఎక్కువ వుంటున్నాడు. తనకేం కావలసినా 'మాధవీ!' అంటూ సంకోచం లేకుండా ఆప్యాయంగా పిలుస్తాడు.

ఆమెతో ఎన్నో సంగతులు మాట్లాడాలని నిలబడిపోతాడు. ఏమో చెప్పాలని ఆరాటపడిపోతోందతని హృదయం. కానీ అనుకున్నంతగా మనస్సు విప్పి చెప్పలేడు. ఏదో అవ్యక్తభావం గొంతులో మీటలా నొక్కుతూంటుంది. 'మాధవీ'! అని పిలిచి మరీ ఆగిపోతాడు.

ఆమె 'బావా!' అని పిలిచి హాస్యోక్తులతో నవ్వించినంత సేపూ తనను తాను మరిచి మధురభావంలో వూగిపోతాడు.

కొడుకు మనస్సు కొంతలో కొంత సంతోషాన్ని పొందగలుగుతుందని, అందుకు 'మాధవి' కారణమనీ గ్రహించిన రాజ్యలక్ష్మమ్మగారి మనస్సు కొంతమేరకు కుదుటబడింది. అందుకే మాధవినా మాట అడిగింది. పసిపాపలా ప్రశ్నించింది.

వయోభారంలో, మహా వ్యధతో కుంగిపోతూన్న ఆ వృద్ధురాలి కోరికను నిరాకరించలేక పోయిందామె. అంగీకారాన్నీ బయటికి చెప్పలేక పోయింది. కానీ మనస్సులో నిశ్చయించుకుంది 'ఆవేదనతో మండిపోతూన్న ఆ మాతృహృదయాన ప్రశాంతి నెలకొల్పాలని' అందుకే అన్నకు వ్రాసింది రమ్మని.

* * *

వెన్నెల వెలుగుల్ని విరజిమ్ముతోంది. మల్లెలు పరిమళాల్ని వెదజల్లుతూన్నాయి మధురోహలు మనస్సున వూలలై సాగుతున్నాయి. మాధవి కిటికీలోంచి నిర్మలంగా మెరిసిపోతూన్న ఆకసం వంక చూస్తోంది.

అప్పుడే నిషాతో తూలుతూ లోనికి అడుగుబెట్టాడు రాజశేఖరం ఆరోగ్యం అంతగా బావుండక రాజ్యలక్ష్మమ్మగారెప్పుడో నడుం వాల్చారు.

అతడిని చూడగానే మాధవి కనులలో ఏదో భావం మెరుపులా మెరిసి మాయమైపోయిందొక్క క్షణంలోనే నెమ్మదిగా లేచి ఎదురుగా వెళ్ళి నిలబడింది.

ఆ యువకుడికి లోకమంతా వూయలలా వూగిపోతున్నట్లుంది. ఎదురుగా నిల్చున్న దెవరైనదీ అతడు వెంటనే పోల్చుకోలేకపోయాడు.

అతనివంకే చూస్తూన్న ఆమె కనులలో అశ్రుబిందువులు నిండుకొచ్చాయి.

'అక్కా! స్వర్గంలో వున్నావు నరకంలోకి త్రోశావు బావని. ఎలా ఈ మనిషిని మేల్కొల్పాలి? భగవాన్!' నిట్టూర్చిందామె బాధగా.

బూట్లు విడువకుండానే అక్కడేవున్న సోఫాలో పడుకుని కలవరించసాగాడతడు. కొన్ని మాటలు స్పష్టంగా వినిపించుతున్నాయి—

'డార్లింగ్! ఈరోజు ఓ పాట వ్రాసుకున్నాను నీ పైన. పాడనా! మరి! వింటున్నావా? ఏదీ! ఆ! యిలా రా! నీ చల్లని ఒడిలో తలవుంచుకోనా? ఆ నీ కన్నులలో నన్ను చూసుకుంటూ పాడనా! ఎంత బావుంటుందని?!

నవ్వుతూ వచ్చావు పువ్వులా
నవ్వులే పండాయి గుండెలో—
వెన్నెలే కురిసింది కన్నుల్లో—
ఎన్నాళ్ళు? మురిసింది? ఎన్నేళ్ళు?
మూన్నెళ్ళు? మిగిలిందా ముచ్చట!
కన్నీరె - మిగిలింది గుండెలో!
నీనాడ నవ్వావు—అపుడు
ఎవరివాడీరాజు—యిపుడు?
ఎవరివాడీరాజు—యిపుడు'

చివరి చరణం పెదవులపై కదులుతూండగానే దుఃఖంలో కంఠం బరపోయింది. కనులనుంచి కన్నీరు అవిరామంగా జారిపోతోంది.

మాధవి కాపాట వినగానే మనస్సు ఆర్ద్రమైపోయింది. సానుభూతితో కదిలిపోయింది. అతడికెలా వూరడించాలో తెలియక అలాగే బొమ్మలా నిల్చుండిపోయింది.


'బావా! ఎవరివాడి వేమిటి? ఎందుకింత నిరాశ? నీకు! నీ రాధకు చెల్లాయినే బావా! అక్కయ్యను శపించకు! వినలేను! బాధలో క్రుంగిపోకు! చూడలేను! అక్కా! భగవాన్! ఎందుకింత అగాధాన్ని త్రవ్వి వుంచావు తండ్రీ! ఏమంత ఆనందాన్ని అందుకుంటున్నావు ప్రభూ!? ఈ మమతాపూర్ణహృదయాన్నిలా ముక్కలుగా జేయడంతో ఎంత సంతోషాన్ని పొందావ్?' ఆవేదనతో లోలోన విలవిలలాడిపోయిందామె మనస్సు.

నేత్రాలనుంచి జాలువారుతూన్న కన్నీటిని వత్తుకుని బూట్లు విప్పి ప్రక్కగా వుంచింది. తలగడ తెచ్చి అమర్చింది. ఫాన్ కోసం స్విచ్ ఆన్ చేసింది.

చల్లని గాలికి ఆ భగ్నహృదయం నెమ్మదిగా తనను తాను మరచి నిదురలోకి జారిపోయింది.

మెల్లగా, చప్పుడు చేయకుండా తన గదిలోకి వెళ్ళిపోయింది మాధవి.

(ఇంకా వుంది)



వారఫలం

14-11-1969 శుక్రవారం మొదలు 20-11-1969 గురువారం వరకు

మేషం వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో అధిక వ్యయం జరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

వృషభం. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభించ గలవు. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వారం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించ గలవు. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది.

స్త్రీలకు— సంతోషకరమైన వార్తలను వింటారు దైవకార్యాలు నెరవేరతాయి.

మిథునం : కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా ఫలితం దక్కదు. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం మధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

సింహం : వ్యాపారంలో సాటివారిపోటీ పెరుగుతుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం ఆఖరులో అనుకోని చికాకులకు గురి కాగలరు.

స్త్రీలకు—దైవకార్యాలు నెరవేరతాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య : వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నైపుణ్యంగా లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

తుల : ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించ గలవు. సాటి వారితో పోటీ పట్టింపులు తగవు.

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

వృశ్చికం : వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

స్త్రీలకు— సంతోషకరమైన వార్తలను వింటారు. బంధువులకు సహాయం చేయగలరు.

ధనుస్సు . భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. స్థిరాస్థి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి..

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మకరం మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అభివృద్ధిని సాధించగలదు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కుంభం : లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు— అధిక వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం వ్యాపారంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. అధికవ్యయం జరుగుతుంది వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితులు యేర్పడతాయి.

స్త్రీలకు—సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది దైవకార్యాలు నెరవేరతాయి.

—మహేష్



మధురపూరితమైన పాలు - అది మిల్క్‌మేడ్



'మిల్క్‌మేడ్' అసలైన గడ్డపాలు
రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు నెస్లెవారి సృష్టి

నెస్లెస్ మిల్క్‌మేడ్ గడ్డపాలు పూర్తి మీగడ పాలు, శుద్ధి చేయబడిన పంచదార సమృద్ధిగా చేర్చి సిద్ధంగా తయారయేటట్టు మేళవింప బడ్డాయి....టీ కాఫీలకు ఎంతో రుచికరము పరిశుద్ధమైన మీగడ పాలు కాబట్టి శ్రేష్ఠమైన తీయని తినుబండారాలు బూరెలు. ఖీరు (పరమాన్నము) బర్ఫీ, వగైరాలు తయారుచేసుకోవచ్చు. పంచి గుమ్మ పాల రుచితో గుమగుమలాడుతూ వుంటాయి-చక్కెరకు అదనంగా ఖర్చువుండదు.

A, D, విటమినులు పుష్కలంగా వుండటంచేత మామూలు పాలకంటె మిల్క్‌మేడ్ ఉత్తమమైనది. పెరుగుతూన్న మీ పిల్లలకు కావలసిన పుష్టినిస్తూ శక్తి సామర్థ్యాలను కలిగిస్తుంది. నిరపాయకరమై పరిశుద్ధమై తాజాగా సౌకర్యంగా వుంటాయి. ఒకవంతు మిల్క్‌మేడ్‌ను రెండు వంతుల నీళ్లు కలిపితే ఒక డబ్బాకు సుమారు 1 లిటరు చిక్కని తీయని పాలు తయారవుతాయి. మీ పాలు పంచదార సమస్యలకు పరిష్కారమే—మిల్క్‌మేడ్.

NPI-5355 A



ఉన్నవ విజయలక్ష్మి

జ రి గి న క థ

ముకుందం, సుందరం, ప్రకాశం, శకుంతల, శశి సుభద్రమ్మగారి సంతానం. పొలంమీద వచ్చే ఆదాయమూ, ముకుందం తెచ్చే కొద్దిపాటి జీతమూ వాళ్ళకి జీవనాధారం. జగన్నాథం ఆ కుటుంబానికి అప్పుడు. ముకుందానికి పెళ్ళి అవుతుంది. జగన్నాధం చనిపోవడంతో ఆయన కొడుకులు అప్పు తీర్చమని తొందరపెడతారు. సుందరానికి గొప్పింటి సంబంధం కలిసివస్తుంది. అతనికి రమణితో అట్టహాసంగా పెళ్ళవుతుంది. తర్వాతివాళ్ళు — ప్రకాశం, శకుంతల, శశికికూడా పెళ్ళిళ్ళయి పోతాయి. అప్పు చేసినందుకు ముకుందానికి నిందలుమాత్రం దక్కుతాయి. వున్నయిల్లు కూడా అమ్మేసి వాటాలు పంచేసుకుంటారు.

14

దాదాపు 'పదిహేను సంవత్సరాలు గడిచి పోయాయి-ఈ సుదీర్ఘమైన కాలంలో సహజంగానే అనేకమైన మార్పులు కలిగాయి వారివారి అదృష్టాలనిబట్టి.

సుందరం బొంబాయిలోనే స్థిరపడి పోయాడు. స్వంత ఫ్లాటూ, కారూ, బ్యాంకిలో కొద్దోగొప్పో నిలవలూ, పెద్ద జీతం అతనికే లోటూలేదు—ముగ్గురు పిల్లలూ భార్యా తనూ సుఖంగా వున్నారు.

ప్రకాశం హైదరాబాద్లో స్థిరపడి పోయాడు. అతనికి డాక్టరేటు వచ్చింది—భార్యాభర్త లిద్దరూ వుద్యోగాలు చేస్తున్నారు—రత్నాల లాంటి ఇద్దరు పిల్లలు—ఇల్లూవాకిలీ అమర్చుకుని భార్యా బిడ్డలతో హాయిగానే బ్రతుకుతున్నాడు ప్రకాశం.

మోహన్ వుద్యోగంలో పెద్దగాపైకి రాలేక పోయినా అవకతవక ప్రవేశాలు వెయ్యకుండా వున్న వుద్యోగంలో కుదురుగా వున్నాడు—పదిమంది సంతానం—కుటుంబం పెద్దదే అయినా ఆమధ్య వాళ్ళ నాన్నగారుపోయిన తరువాత తనవాటా ఆస్తిచేతికి రావటంతో ఎలాంటి వడిదుడుకులు లేకుండానే గడిచి పోతోంది—పెద్దకొడుకుని మెడిసిన్ చదివించాడు—పెద్దకూతురికి పెళ్ళిచేసి అత్త వారింటికి పంపించాడు—మిగిలినవాళ్ళంతా ఇంకా చదువుకుంటున్నారు—అడంబరాలకీ దర్జాలకీ సావకాశంలేదు కాని సామాన్యంగా సాగిపోతోంది ఆ సంసారం.

సారధి—ఇదికాదు అదీ, అదికాదు ఇదీ అని నాలుగైదు వుద్యోగాలు మారినా అదృష్టవశాత్తు అతనికి దొరికినవన్నీ మంచివుద్యోగాలే — ప్రస్తుతం బెంగుళూరులో ఓ పెద్దకంపెనీలో పెద్దపదవి లోనే వున్నాడు — ముచ్చటగా ముగ్గురు పిల్లలూ, ప్రేమించేభర్తా, దేనికీ వెలితి లేని ఐశ్వర్యం — శశి జీవితం పూలబాట లాగే పోతోంది.

ఇంక ముకుందం—అతను అదేవూరిలో అదేవుద్యోగంలో వున్నారు—జీతంమాత్రం నెలకి ఓవంద రూపాయిలవాకా పెరిగింది. నేను కోరుకున్నచదువు ఆనాడే చదువుకుని వుంటే ఈపాటికి ఏ స్థితిలో వుండేవాడినో అనేవూహ ఒకటి రెండుసార్లు వచ్చినా, చదువులేకపోయినా — అదృష్టంతో పైకి వచ్చినవాళ్ళు లేరా—నాకింతే ప్రాప్తంఅని సరిపెట్టుకోవాలి అని మనస్సుకు నచ్చ పెట్టుకునేవారు...యశోదకికూడ గతంలో తను పొందలేక పోయినవీ, పెద్దరికం వహించి చేజేతులా వదులుకున్నవీ ఎప్పుడైనా గుర్తువచ్చినా, సరే గతాన్ని తవ్వుకుని ప్రయోజనం ఏముంది. ముందు సంగతి చూచుకోవాలి అని వివేకంతోనే మసులుకునేది—వాళ్ళకి మరో ఇద్దరు పిల్లలు కలిగారు—నలుగురు పిల్లలూ భార్యాభర్త చిన్న అద్దెఇంట్లో, తమకు కలిగినంతలోనే తృప్తిగా బ్రతికారు మొన్న మొన్నటివరకూ...

రెండు—నెలల క్రిందట వచ్చిన పెరాలిటిక్ స్ట్రోక్ నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదు అతను—ఒక కాలూ చెయ్యి స్వాధీనంలోలేవు.

'నాన్నగారి దగ్గరనుంచి వారసత్వంగా వచ్చినట్లుంది నాకీజబ్బు—మళ్ళీ లేచి మామూలుగా తిరుగుతాను అవేశా నాకేం లేదు' అనుకునేవాడు అప్పుడప్పుడు—అయినా ఆభయం కాని, తన మనస్సులో మరేదిగులుకాని పైకిచెప్పి ఇంట్లోవాళ్ళని బెదరగొట్టటానికి మనస్కరించక ఎదురు తనే వాళ్ళకి ధైర్యం చెప్తూండేవారు.

కాని ఆవాళ అతనిమనస్సు బొత్తిగా స్థిమితంగాలేదు—ఏం తలుచుకున్నా, ఏం ఆలోచించినా పిచ్చి ఎత్తుతున్నట్లే వుంది.

'యశూ' అనురాగం లొలికిసలాడు తూండగా ఆర్ద్రంగా పిలిచాడు తను ఖాళీ చేసిన పాలగ్లాసు తీసుకుని లోపలికి వెళ్తున్న భార్యని.

గ్లాసు వంటింటి గడపలో పెట్టి

వెనక్కి వచ్చింది యశోద.

'ఇలా, ఇక్కడ, నా దగ్గరగా కూర్చో' అంటూ మంచంమీద జాగా చూపించాడు.

పిల్లలు రావటానికింకా వ్యవధివుంది— వాళ్లు వచ్చేలోగా యశోదతో ఎంతో మాట్లాడాలి — గతం అంతా గుర్తుచేసుకుంటూ కష్టం సుఖం, మంచీ చెడూ అంతా మనస్సులువిప్పి ముచ్చటించుకోవాలి —అప్పటికికాని తనలో ఈ ఆరాటం అణగదు—పిల్లలఎదురుగా ఇలాంటి విషయాలు చెప్పుకోవాలంటే ఏమిటో తనకి మనస్సు వప్పదు—

'పాతిక సంవత్సరాలు కావస్తోంది మన పెళ్లయి—అప్పుడుకూడ ఓనాడు ఇలాగే నా దగ్గర కూర్చోపెట్టుకుని నీకు ఏన్నో విషయాలు చెప్పాను — గుర్తువుందా ...' ఆప్యాయంగా తనచేయి నిమురుతూ భర్త అడుగుతూంటే ఎన్నో అనుభవాలు అనుభూతులు స్మరణకివచ్చి యశోద కళ్లల్లో దుఃఖ ఆనందాశ్రువులు చిప్పిల్లాయి 'గుర్తువుంది' అన్నట్లు తల వూగించింది. జవాబు చెప్పటానికి నోరు పెగలక.

'నాకు తెలిసినంతవరకూ ఏనాడూ నా బాధ్యతలని నేను విస్మరించలేదు— ఎవరికీ ఎలాంటి అన్యాయాలూ చెయ్యలేదు — అక్రమంగా ప్రవర్తించలేదు ... మరి ... మరి, మన బ్రతుకులు ఇలా ఎందుకయాయంటావు'.

విరక్తిగా నవ్వింది యశోద. 'మన నుదుటిరాత ఇలా వున్నాయనుకుందాం — అంతకన్న మరి ఎవరిని ఏమనగలం ...'

'అంతే నంటావా.' పసిపిల్ల వాడిలా అమాయకంగా చూశాడు.

'మరి లేకపోతే ఏమిటి — ఆశలు అల్లుకోవడమే మనవంతుకాని, వాటిని అనుభవంలోకి తెచ్చుకోటం మన చేతులలో లేదు.' జీవితాన్ని కాచి వడబోసిన వేదాంతం తొంగి చూసింది యశోద మాటలలో.

ముకుందంలో పసితనం హఠాత్తుగా మాయం అయిపోయింది — ఆవేశం పొంగి వచ్చింది—'హు — ఆశలు ... భోగభాగ్యాలు లేవని నేను ఏడవటంలేదు — పదవులూ హోదాలూ లేవని బాధపడటంలేదు ... అందరి ప్రేమాభిమానాలూ పంచుకోవాలన్నీ, అందరితో మంచిగా వుండాలనీ అదొక్కటే నేను కోరుకున్నాను...కాని... చినరికి అదికూడ దక్కనివ్వకుండా అందరూ మనల్ని పరాయివాళ్లని చేశారు ... మనం వాళ్లకేం లోటుచేశామని మనతో ఇలా అంటీముట్టనట్లుగావుండి మనల్ని దూరంచేశారు ... మనం వాళ్లకేం అపకారం చేశాము? ... నీ ప్రోత్సాహం సహకారం లేకపోతే నేనింతటివాడిని కాలేకపోయే వాడిని అన్న సుందరం—మనయింటి పరి



స్థితులు నాకు తెలియవా అన్నయ్యా, నే నింక పైచదువుకి వెళ్లలేను. చేతనయిన వుద్యోగంచేసి నీకు సహాయంగా వుంటాను అని ఒకరోజున అన్న ప్రకాశం ... నీకు ఇబ్బంది అవుతుందని తెలిసికూడ నీకు వ్రాయటం తప్పటంలేదు. ఇలా డబ్బు తీసుకోటం నా కెంత బాధగావుందో నీకు తెలియదన్నయ్యా అంటూ ఆ రోజులలో కళ్లంట నీళ్లు పెట్టుకున్న శకుంతల ... నాకోసం ఇంతడబ్బు ఎందుకు ఖర్చుపెడతావన్నయ్యా ? వద్దు —నే నసలు పెళ్లేచేసుకోను ఇలాగే వుండిపోతాను అంటూ భగ్న హృదయంతో విరక్తిగా మాట్లాడిన శశి... వీళ్లందరూ ఇవాళ ఇంత ముభావంగా, ఉదాసీనంగా వుంటున్నారంటే నాకెంత బాధగావుందో నీకు తెలియదు — లోకంలో మనసులు కలియని మనుష్యులున్నారు. నువ్వెంత లంటే నువ్వెంత అని పోట్లాడుకున్న అన్నదమ్ములూ వున్నారు —అలాగే, ఇంకో అన్నయ్యా మాకు వ్యతిరేకంగా నువ్వీపని చేశావు అంటూ నా తప్పు ఎత్తి చూపిస్తే నేనింతబాధ పడకపోయేవాడిని — కారణం చెప్పకుండానే నామీద విరోధంపూని నన్ను

దూరం చేశారు...' మొదలుపెట్టినప్పుడు గొంతులో . పరవళ్లుతొక్కిన ఆవేశం క్రమంగా చల్లారిపోయి గొంతు మృదువుగా మారిపోయింది—చివరికి అందులో బాధా, దుఃఖమూ మిళితమైపోయాయి.

ఏం చెప్తుంది యశోద—అయినవాళ్ల దగ్గరనుంచి ఆత్మీయతని ఆశించటం దురాశ కాదుకదా—అది కూడ అందక మనిషి వ్యథతో కృంగిపోతూంటే ఏం చెప్పి ఓదారుస్తుంది—అయినా ఇప్పుడు భర్త అడిగిన ఈ విషయం తన మనస్సుకి ఎన్నిసార్లు తట్టలేదు ? అన్నిసార్లు అది సమాధానంరాని ప్రశ్నలాగే వుండిపోలేదా—

భర్త కనుకొలుకులలో నిలిచిన నీటి బిందువులను కొంగుతో ఒత్తుతూ, 'అసలే ఒంట్లో బాగుండలేదు—ఇప్పుడా విషయా లన్నీ ఎందుకు తలుచుకుంటారు.' అంది అనునయంగా.


'మరిచిపోవాలనే ఇన్ని సంవత్సరాలూ ప్రయత్నించాను — బాధని అణచివేసుకో గలిగాను అని భ్రమపడ్డాను—కాని ఇవాళ ఏమిటో నా మనస్సు బొత్తిగా వశంలో వుండటంలేదు.'

'నేను ఒక్కమాట చెప్తాను వింటారా—మీరు అర్థంలేకుండా బాధపడుతున్నారు కాని ఎవరి సంసారాలు వాళ్లకి ఏర్పడ్డాయి. ఎవరి బాధ్యతలు వారికున్నాయి. ఇంకొకరినిగురించి ఆలోచించే తీరికా ఓపికా వాళ్లకుండవు—ఏనాడో మీరుచేసింది ఇంకా గుర్తుపెట్టు

ఆశలూ—అనుభవాలూ

కుని కృతజ్ఞత చూపించమనో లేదవటం మనం పొరపాటుగా ఆలోచిస్తున్నామేమో—అతి ఆశకి పోతున్నామేమో...అయినా, మా నాన్నగారిఆస్తి ఖర్చుచేసే మమ్మల్ని పెద్ద వాళ్లనిచేశాడు కాని ఇందులో తనుచేసింది ఏముంది అని వాళ్లకి అనిపిస్తూ వుండొచ్చు...ఏమిటో...కన్నబిడ్డలే కాదను కుని తల్లితండ్రులని విడిచి వెళ్లిపోయిన సందర్భాలే చూస్తున్నాం అక్కడక్కడా ఇంక అన్నదమ్ములు అక్కచెల్లెళ్లు విశ్వాసం చూపించటంలేదు అనుకోటం బేలతనం కాదా...ఇదీ ప్రపంచంఅని అర్థం చేసుకుని వూరుకోవాలేకాని బాధపడి ప్రయోజనంలేదు' అంది యశోద.

'అవునులే' అన్నాడు ముకుందం అంత కన్న మరేమనాలో తెలియక...ఈ ప్రపంచంలో మనుష్యులంతా ఒక్కలాగే వుండరనీ, భవిష్యత్తులో వారివారి ప్రవర్తనని ముందుగా వూహించి చెప్పటం సాధ్యం కాదనీ ముకుందానికయినా తెలియని విషయం ఏమీ కాదు. కాని ఇన్ని సంవత్సరాలూ తన మనస్సులో పదిలంగా వూపిరి పోసు కుంటూ వచ్చిన ఒకే ఒక చివరి ఆశకూడ ఉదయం శకుంతల చెప్పిన మాటలతో హోరుగాలిలో ప్రమిదదీపంలా టప్పున ఆరి పోవటంతో అతను మరీ బెంబేలుపడి పోయాడు — మధ్యాహ్నం చెల్లెలు వెళ్లి




పోయేదాకా ఎలాగో నిగ్రహించుకుంటూ వచ్చిన ఆవేదన నిస్పృహ ఒక్కసారి భార్య ముందు వెళ్లబోసుకునేదాకా అతని మనస్సు నిలవలేదు.

అలసటగా కళ్లు మూసుకుని పడు కున్న అతనికి పదిహేనేళ్లగతం, తనపట్ల వాళ్ల ప్రవర్తన అన్నీ ఒక్కసారి మనస్సులో మెదిలాయి ...

'అమ్మ లేనే లేదు— ఉన్న ఇల్లూ అమ్మేసుకున్నాం ఇంక ఈ వూరితో మాకేం సంబంధం వుంది అని ఎప్పుడూ అనుకో కండి— అదివరకులాగే వచ్చి నాలుగురోజుల పాటు మా దగ్గరవుండి వెళ్తే మాకు తృప్తిగా వుంటుంది – పదిరోజులకైనా ఓ వుత్తరం వ్రాస్తూ వుండండి— బొత్తిగా దూరంగా వెళ్లిపోతున్నారు. మీ క్షేమం తెలి యటం కాస్త ఆలస్యం అయితే నామనస్సు మరీ కొట్టుకుపోతుంది.' అని మరీ మరీ చెప్పాడు ముకుందం ఇల్లు అమ్మేసిన డబ్బు తీసుకుని వాళ్లంతా వెళ్లిపోబోయేముందు.

సరే అని చెప్పి వెళ్లినవాళ్లు అప్పుడు వెళ్లగానేమాత్రం ఉత్తరాలు వ్రాశారు—వాటికి ముకుందం వెంటనే సమాధానాలూ వ్రాశాడు—తరువాత కొన్నాళ్లు ఏ నెలకో రెండు నెలలకో ఓ వుత్తరం వ్రాసేవారు. క్రమంగా అవి ఏ నాలుగైదు నెలలకో ఓ వుత్తరంగా మారిపోయాయి— ముకుం దం ఎంత బలవంతపెట్టి వ్రాసినా ఎప్పటికప్పుడు ఏవేవో ఇబ్బందులు ఏకరువుపెడుతూ చివరికి పదిహేను సంవత్స రాలలో మూడుసార్లు వచ్చారు—ఆ వచ్చి వున్న నాలుగురోజులూ వాళ్ల ప్రవర్తనా ఆ రాసేవుత్తరాలూ ఏమిటో ముభావంగా ముక్తసరిగా వుండేవికాని అతను ఆశించిన ఆత్మీయత అభిమానం వెల్లడి అయేవి కావు. వీళ్లు ఎందుకు ఇలా మారిపోతున్నారు. వీళ్లకి నేనేం అపకారం చేశాను అని ఎన్నో సార్లు తనలో తనే తర్కించుకున్నాడు ముకుందం — చివరికి అతనికి తోచింది ఒక్కటే ఆనాడు తను 'ఇదిగో మీ అందరి కోసం ఒక్కచిల్లిగవ్వ మిగుల్చుకోలేదు అని అర్థం వచ్చేలా, అర్థం వచ్చేలా ఏమిటి స్పష్టంగానే అన్నాడు—దానికే వాళ్లకి కష్టంతోచి కోపం వచ్చి వుంటుంది—నేను చెప్పిన దానిలో అబద్ధం ఏమీలేదు అని అనుకున్నాడే కాని నిజాన్నికూడ మనిషి

సవ్యమైన పెంపకానికి రక్ష బోర్న్‌విటా శక్తి!



ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటల్లో హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన పోషణకు అధిక శక్తి చాల అవసరం. తగిన శక్తిని సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వాలి. బోర్న్‌విటాతో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండగలరు.

రుచికరమైన శక్తి పోషకమైన బోర్న్‌విటా కోకో, పాలు, మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము. మరి దీనిని తయారుచేసేవారు—క్యాడ్‌బరిస్



శక్తి, ఉత్సాహం — మరియు రుచికోసం క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా!

Bensons/0391/TEL.

భరించలేడనీ అది వినటం ఎంతో కంట కింపుగా వుంటుందనీ తను అప్పుడు ఆలోచించలేకపోయాడు—కాని తరువాత తరువాత తరువాత ఆలోచిస్తుంటే వాళ్ల ప్రవర్తనకి ఆ ఒక్క కారణం తప్ప మరేమీ కనిపించటం లేదు. ఎంత స్వంత అన్నగారయినా మీకోసం ఇది చేశాను, అది పెట్టాను అని చెప్పుకుంటే అవతలివాళ్లకి పౌరుషం పొడచుకు వస్తుంది—'

'మీరు చెప్పిందికూడా కొంత నిజమే కావచ్చు—కాని కారణాలు వెతకాలంటే ఇంకా దొరుకుతాయి, వాళ్లంతా డబ్బుతో ఐశ్వర్యంతో తులతూగుతున్నారు, ఒకరింటికి ఒకరు రావటానికీ పోవటానికీ సమానస్థాయిలో వున్నారు—మనలాంటి బీద వాళ్లతో కలిసిమెలిసి వుంటే ఏ వేళ్టికి ఏ సహాయం చెయ్యాల్సి వస్తుందో అని భయపడివుంటారు' అనేది యశోద.

ఏదయితేనేం వాళ్లంతా కాస్త దూరదూరంగా అంటీ ముట్టనట్లే వుంటున్నారు.

ముకుందం జబ్బుపడగానే అందరికీ తలో వుత్తరం వ్రాయించాడు 'చూసి చాల రోజులయింది — మళ్లీ మిమ్మల్నందర్నీ చూడగలుగుతానో లేదో' అనే ధోరణిలో వున్న ఆ వుత్తరాలు అందుకుని ఎవరి వీలునిబట్టి వాళ్లు వచ్చి నాలుగేసి రోజులు వుండి వెళ్లారు...ఏవో ఇబ్బందివల్ల నాలుగు రోజుల క్రితందాకా రాలేకపోయిన శకుంతల

ఆశలూ— అనుభవాలూ

ఇవాళ ఉదయం చల్లగా ఓ వార్త బయట పెట్టింది—సుందరం కూతుర్ని శకుంతల కొడుక్కి చేసుకుంటోంది—అందరి అనుకూలం చూసుకుని రెండుమూడు నెలలలో లగ్నం పెట్టుకుంటారు—

వింటున్న ముకుందం, యశోద యెలాగో అయిపోయారు ఒక్క క్షణం— ఆ తరువాత సభ్యత కోసమైనా తమ సంతోషం వెలిబుచ్చార్సి వచ్చింది.

'మీ మేనరికాని వాళ్ల కంటికి మనం ఆనుతామటండీ — బాగా కట్నం వచ్చే సంబంధం చూసుకుంటుంది మీ చెల్లాయి' అని అంతవరదాకా యశోద నవ్వుతూనో, నిజంగానో అంటూనే వున్నా—

'ఎంతయినా నేను నోరు తెరిచి అడిగితే శకు కాదనదు — వాడి చదువయిపోగానే అడుగుతాను—ఏ వదినకి ముందుగా కూతురు పుడితే దాన్నే చేసుకుంటానని అది ఏనాడో మాట యిచ్చేసిందిగా—మనకి అల్లుడు దొరికిపోయినట్లే'—అని భరోసా యిస్తూండేవాడు ముకుందం.

తీరా ఇప్పుడు అతను అడుగుదామనుకునేసరికి వాళ్ల నిర్ణయాలన్నీ జరిగిపోయాయి.


'సుందరం అయితే బాగా కట్నం ఇస్తాడు, డాక్టర్ చదివిన అల్లుడ్ని ఇంకా పెద్ద చదువులు చదివించే స్తోమతా వుంది—నా దగ్గర ఏముంది' అనుకున్నాడు ముకుందం చివరికి...

'పోనీలెండి — వాళ్లమ్మాయి అదృష్టాన్ని చూసి మనం ఎందుకు ఏడవాలి.' అంది అప్పటిదాకా మౌనంగా భర్త చేయి రాస్తూ కూర్చున్న యశోద.

ఉలిక్కిపడ్డాడు ముకుందం. 'లేదు యశో—లేదు—వాళ్ల అదృష్టాన్ని చూసి నేను ఈర్ష్య పడటం లేదు—మన దురదృష్టాన్ని తలుచుకుని కృంగి పోతున్నానంతే...నీకూ తెలుసు—ఇరవై ఏళ్లయినా నిండకుండా నేను వుద్యోగంలో చేరాను—అన్ని బాధ్యతలూ తీర్చుకునేసరికి పదిహేనేళ్లు పట్టింది—ఈ మధ్యకాలంలో నా గురించి నేను ఒక్కనాడైనా ఆలోచించలేదు. నా సుఖం, సంతోషం కొంచెం అయినా చూసుకోలేదు. రెండు జతల బట్టలతో నేను కాలక్షేపం చేస్తూ, పెద్ద వాళ్లని పెద్ద చదువు చదువుతున్నాడు—పదిమందిలో తిరుగుతున్నాడు అని సుందరానికి— ఆ తరువాత ప్రకాశానికి కావలసిన బట్టలు కుట్టించేవాడిని......చేతిలో డబ్బు లేకపోయినా పండగపూట ఆ పిల్లల్ని చిన్నబుచ్చకూడదని రెండు రవికెల గుడ్డలయినా తెప్పించి, శకుంతలకి, శశిరేఖకి యిచ్చి తృప్తి పడేవాడివి నువ్వు—ఉన్నంతలో మనం వాళ్లకేం లోపం చేయలేదు... వయస్సులో అంతగా తేడా లేకపోయినా వాళ్లంతా నా కంటికి పసివాళ్లలాగే కనిపించేవారు. నేనూ వాళ్లకి తండ్రిస్థానంలో వున్నట్లే అనిపించేది. అలాగే వాళ్లూ నన్ను తండ్రిలాగే గౌరవించి అభిమానిస్తారనీ, అవసరంలో ఆదుకొని మన ప్రక్కన నిలబడతారనీ, మన హరినీ, రామూన్నీ దగ్గర పెట్టుకుని పెద్ద చదువులు చదివిస్తారనీ రోహిణికి మేనరికం అవుతుందనీ ఎన్ని అనుకున్నాను—ఎన్ని ఆశలు పెట్టుకున్నాను—ఏ ఒక్కటీ కాలేదు—అంతా తలుచుకుంటూంటే నాకు మనుష్యుల మంచితనంలోనే నమ్మకం పోతోంది,' అన్నాడు ముకుందం ఆవేశపడిపోతూ—

యశోద కాసేపు ఏమీ మాట్లాడలేదు. ఆ తరువాత మెల్లిగా అంది—

'సరేలెండి—ఒకరిని అనుకోటం దేనికి, మనం ఇంతే పెట్టిపుట్టాం అనుకుంటే తీరిపోతుంది...ఏదో అయిపోయింది. రోహిణికన్నా నాలుగేళ్లు చిన్నది జ్యోతి—



మరిదీ అమ్మాయి పెళ్ళి తలపెట్టినప్పుడు మనం ఇంకా ఎన్నాళ్ళు వూరుకుంటాం— ఇంక ఎప్పుడయినా పై సంబంధం చూడాల్సిందే కదా!'

దాన్ని గురించే ఆలోచిస్తున్న వాడిలా ఒక్క నిముషం నిదానంగా చూసి తరువాత అన్నాడు...

'నేనూ అదే అనుకుంటున్నాను — ఆ కళ్ళు అమ్మిన డబ్బు మూడు వేలూ బ్యాంకిలోనే వుండగా — ఇన్నాళ్ళా ఎన్ని ఇబ్బందులు వచ్చినా వడ్డీ తప్ప అసలు కదపనే లేదు. ఆ డబ్బుతో అమ్మాయిపెళ్ళి అయిందనిపించవచ్చు.'

'అంతే మరి— పెద్ద పెద్ద కట్నాలూ కానుకలూ ఎక్కడ్నించి తెచ్చి ఇవ్వగలం— దాని అదృష్టం ఎలా వుంటే అలాగే అవుతుంది...' అంటున్న యశోద వీధి వాకిట్లో పిల్లల మాటలు వినిపించి ఇంక ఆ సంభాషణ త్రుంచేసింది.

దీర్ఘాలోచనలో మునిగి పోయిన వాడిలా ఎటో చూస్తూ వుండిపోయాడు ముకుందం.

పది రోజులు గడిచి పోయాయి...పిల్లల పరీక్షలు అయిపోయాయి.

మధ్యాహ్నం పెద్ద కూతుర్ని పిలిచి దగ్గర కూర్చోపెట్టుకొని—'చూడు తల్లీ, నేనూ మీ అమ్మ ఒకటి అనుకుంటున్నాం' అంటూ మొదలుపెట్టి తన మనస్సులోని మాట బయట పెట్టి వూరుకున్నాడు ముకుందం.

తండ్రి మాటలు నాలుగూ వినేసరికే సంగతి ఏమిటో అర్థం చేసుకోగలిగిన రోహిణి దానికి కారణం కూడ వూహించుకోగలిగింది—'సరే— ఆ డబ్బుతో నా పెళ్ళి చేసేస్తారు — మరి రేవతి మాటేమిటి — తమ్ముళ్ళ చదువులెలాగ? అసలీ సంసారం ఎలా గడుస్తుందనుకుంటున్నారు?' అంది నిదానంగానే.

అదంతా మేము ముందుగానే ఆలోచించి అట్టే పెట్టుకున్నాము—అన్నట్లు మొదలు పెట్టాడు ముకుందం. 'ఇన్ని సంవత్సరాలూ వాళ్ళనే నమ్ముకుని ఉద్యోగం చేసినందుకు అంతో యింతో గ్రాట్యుటీ అదీ యివ్వకపోరు నా షాపువాళ్ళు—దాంతో కొంత రేవతి పెళ్ళికని విడిగావుంచి మిగిలిన దాంతో జాగ్రత్తగా గడుపుకుంటాం కొద్ది రోజులు— ఈలోగా నా ఆరోగ్యం బాగయితే

నేను క్రమక్రమంగా పనిలో చేరతాను మళ్ళీ వాళ్ళనే అడిగి—లేకపోయినా, ఇక హరి పి యూ.సీ అయిపోయినట్లే కదా, వాడివే ఎక్కడో అక్కడ...'

'నాన్నారూ.' బాధని ఆవేశాన్ని అణుచుకోలేక కెవ్వున ఆర్తనాదం చేసినట్లే పలికింది రోహిణి గొంతు...కళ్ళు తుడుచుకుంటూ వెళ్ళి తండ్రి మంచంమీద కూర్చుంది — అతని చెయ్యి ఆప్యాయంగా నిమురుతూ అంది.

'మీకు త్వరలో నయం కావాలని ఎప్పటికీ దేవి తిరగాలని మేమంతా కోరుకుంటున్నాం—కాని మీరు మళ్ళీ షాపుకి వెళ్ళి పని చెయ్యటానికి మాత్రం మేమెవ్వరం ఒప్పుకోము— ముప్ఫై సంవత్సరాలపాటు ఈ సంసారంకోసం మీరు ఎంతో శ్రమ పడ్డారు—మీ శరీరము మనస్సుకూడ అలిసిపోయాయి—మీకు విశ్రాంతి అవసరం—నేను ఒక్కటే అనుకుంటున్నాను—ఓ నెల రోజులు కళ్ళు మూసుకుంటే రిజల్ట్సు వస్తాయి—అయినా నాటికోసం ఆగకుండా ఇప్పట్నుంచే నా ప్రయత్నాలు మొదలు పెట్టదలుచుకున్నాను—ఎక్కడో అక్కడ ఉద్యోగం దొరక్కపోదు—హరిని బొత్తిగా పి. యూ. సీ తోనే చదువు మానమనటం న్యాయంకాదు—వాడినికూడ కనీసం వాలా బియ్యే అయినా చదివించాలి—రేవతీ రాముం కూడ బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలి...'

ఆశలా — అనుభవాలా

కూతురి ఆలోచనలకి వివేకానికి విస్తుపోతూ అలా గుడ్లు అప్పగించి చూస్తూ వుండిపోయాడు ముకుందం, అతని కళ్ళల్లో నీటిపొరలో అతని అంతరంగం ప్రతిఫలిస్తోంది—

కూతురి మాటలు వింటూ యశోద హడలిపోయింది. 'బాధ్యతలూ, కర్తవ్యాలూ వల్లించటంలో ఆ తండ్రికి కూతురనిపించుకుంది ఇది—ఇరవై ఏళ్ళు వచ్చిన ఆడపిల్ల పెళ్ళయి నేడో రేపో అత్తారింటికి వెళ్ళుందనుకున్నది, ఉద్యోగంజేసి సంసారం పోషిస్తుందా—మిగిలినవాళ్ళ చదువులూ అవీ ఇవీ అంటూ ఇక పెళ్ళీ పేరంటం లేకుండా ఇలాగే వుండిపోతుందా.' అనిపించి ఆ మాటే పైకి అంది.

'అవునమ్మా—ఆడపిల్ల జీవితం తీర్చి దిద్దలేకపోయామనేబాధ మమ్మల్ని శాంతిగా బ్రతకనిస్తుందా—రేవతి పెళ్ళికి ఇప్పుడేం తొందర లేదు...ఆ డబ్బులో మేం ఎలాగో గడుపుకుంటాం — ఈలోగా హరి బియ్యే చదువుకోవచ్చు—నువ్వు మా మాట కాదనకమ్మా' అన్నాడు ముకుందం.


'ఉహూ—ఏవేవో చెప్పి నన్ను మభ్య పెట్టకండి — రూపాయికి విలువ అనేది లేకుండాపోయిన ఈ రోజుల్లో ఆ విశ్వనాథం గారు వాళ్ళు ఇచ్చే డబ్బు ఎన్నాళ్ళు వస్తుంది మీకు—ఈ సమయంలో మీకు మందులు పళ్ళూ పాలూ ఎన్నో కావాలి—అన్నింటికీ మీరు ఇబ్బంది పడుతూంటే నా దారిన నేను పెళ్ళిచేసుకుని వెళ్ళిపోయి సుఖంగా వుండగలననే అనుకుంటున్నారా, ఒకవేళ పెద్దత్తయ్య మీ మాటకి ఔనన్నా నేనీ సమాధానమే చెప్పేదాన్ని—లదేమిటమ్మా అలా చూస్తున్నావు—నేనే మొగపిల్లవాడినయితే నా సంపాదన వాడుకోటానికి మీకెలాంటి అభ్యంతరమూ వుండేదికాదు కదా. మరి ఇప్పుడు మాత్రం ఎందుకింత బాధపడతారు—నేనయినా ఎప్పటికీ ఇలా బ్రహ్మచారిణిగా వుండిపోతానని అనటం లేదు — కనీసం హరినయినా చేతికి అంది రానివ్వండి. — అప్పుడయినా ... ఇదుగో... ఇప్పుడే చెప్పేస్తున్నాను, నన్నూ నా చదువునీ ఉద్యోగాన్నీ చూసి ఇష్టపడి వచ్చినవాడినే చేసుకుంటానుకాని ఒక్క కానీకూడ కట్నం ఇవ్వటానికి వీలులేదు.' అని రోహిణి పట్టుదలగా అంటూంటే, అప్పటిదాకా కిటికీదగ్గర నిలబడి అంతా వింటున్న హరి 'సరే ఇప్పటిదాకా నీ అభిప్రాయాలు చెప్పావు ఇక నన్ను చెప్పనీ.' అంటూ వచ్చి మంచంమీదే అక్కగారి ప్రక్కగా కూర్చున్నాడు. 'నువ్వు ఒక్కదానివీ కష్టపడి సంపాదిస్తూంటే నేను చూస్తూ కూర్చుంటాననుకున్నావా — బియ్యే చదువుతూనే పార్టుటైము జాబ్ ఏదైనా నేనూ చేస్తాను — బాధ్యతని ఇద్దరం పంచుకుందాం.'

'అమ్మ రోహిణీ — బాబూ, హరీ.' అంతకన్న మాటలు పెగలని ముకుందం స్వాధీనంలో వున్న ఒక్క చేత్తోనే ఇద్దరినీ నిమురుతూ వుండిపోయాడు — 'ఇదుగో, చూశావా, వీళ్ళు...మన బిడ్డలు...మనల్ని సుఖపెట్టటంకోసం ఏం చేస్తామంటున్నారో విన్నావా.' అన్నట్లు ఆర్ద్రంగా భార్యవైపు చూశాడు.

యశోదకి దుఃఖం పెల్లుబికి వచ్చింది—చివరికీనాటికి కాలం ఇలా వచ్చిందా అనిపించింది ఇద్దరికీ.

* * *

మూడు నెలలు గడిచిపోయాయి—రోహిణి బియ్యే హరి పి యూ సీ ప్యాసయ్యారు—నెల రోజుల్లోపలే ఇద్దరికీ ఉద్యోగాలు కూడ దొరికాయి—కాలేజీ చదువుతోపాటు



ఈ ప్రయాసకూడ విందుకురా అని ఎంత మంది చెప్పినా హరి వినలేదు — 'చదువుకి ఇబ్బంది అవుతోందని ఎప్పుడు అనిపిస్తే అప్పుడే మానేస్తాను. ఇప్పుడు నాకేం కష్టంగా లేదు, అంటూ ఉబలాటపడ్డాడు.

రేవతి ఫోర్తుఫారం రామం ఫస్టుఫారం చదువుతున్నారు.

సాయంకాలం దీపాలవేళ—ఇంకా రోహిణీ హరీ ఆఫీసుల నుంచి రాలేదు —

వాళ్ళకోసం ఎదురు చూస్తూ రేవతీ రామం ఇందాకటి నుంచి వీధి వరండాలోనే తచ్చాడుతున్నారు.

వంటపని ముగించుకుని వచ్చి భర్త దగ్గర కూర్చుంది యశోద — అతని ఆరోగ్యం అదివరకటి కన్న కాస్త మెరుగ్గానే వుంది—అయినా ఇంకా లేచి తిరిగే స్థితిలో లేదు.

అవాళ రోహిణీ, హరీ ఇద్దరూ మొట్ట మొదటి జీతం అందుకుంటారు—ఆ స్ఫురణే ఆ భార్యాభర్తలిద్దరికీ చెప్పుకోలేనంత సంతోషాన్ని కలిగిస్తోంది. ఏమిటో తెలియని ఆవేదననీ రగిలిస్తోంది...

'పిల్లింకా రాలేదేమిటే,' అన్నాడు ముకుందం కిటికీలో నుంచి బయటికి చూస్తూ.

'వస్తారు— షాపులన్నీ క్రిందా మీదా చెయ్యొద్దూ,' అంది యశోద లైటు స్విచ్చివేస్తూ.

మాటలోనే వచ్చారు వాళ్ళు — వీధి గుమ్మం దగ్గరే వాళ్ళని చుట్టేసి చేతిలో ప్యాకెట్లన్నీ లాక్కుని లోపలికి తీసుకు వచ్చారు రేవతీ రామం—

హరి అవాళ్టికి పని త్వరగా తెముల్చుకుని అక్కగారితో కలిసి బజారుకి వెళ్ళాలనీ తమ మొదటి జీతంతో ఇంట్లో అందరికీ బట్టలూ బహుమతులూ తేవాలనీ వుదయమే ఇద్దరూ అనుకున్నారు...

నలుగురూ కలిసి ప్యాకెట్లు విప్పి చాప నిండా పరిచేశాడు — వాళ్ళ వుత్సాహానికి పట్టపగ్గాలు లేకుండా వున్నాయి.

వాళ్ళ వంకే చూస్తున్న ముకుందం, 'ఆ బాజాలెక్కడో.' అన్నాడు ప్రక్క వీధిలో మ్రోగుతున్న బ్యాండు మేళం చెవుల్లో పడి.

'ధర్మారావుగారి కూతురి పెళ్ళికదూ— వూరేగింపుకి బయలుదేరినట్లున్నారు' అంది యశోద.


ఆ ధర్మారావుకి కూడ ముకుందం వయస్సే వుంటుంది. అతనిలాగే చిన్నతనంలోనే బాధ్యతలు పైనబడ్డాయి — తల్లీ తండ్రీ పోయినా ధైర్యంగా నిలదొక్కుకుని ముగ్గురు తమ్ముళ్ళనీ ఇద్దరు చెల్లెళ్ళనీ పైకి తీసుకు వచ్చాడు. అతను చేసేది మేష్టరు వుద్యోగమేకాని ఒక తమ్ముడిని ప్లీడర్ని మరొకడిని డాక్టర్ని చేశాడు—మూడోవాడు కూడ ఆ వూళ్ళోనే స్కూలు మేష్టరు—లాయరూ, డాక్టరూ కూడ అక్కడే ప్రాక్టీసులు చేస్తున్నారు— అంతా కలిసే వుంటున్నారు—పిత్రార్జితం కాస్త పాడు చేసుకోలేదు సరికదా [illegible]రి సంపాదనతోనూ దాన్ని ఇంకా వృద్ధి చేసుకున్నారు — అందరికీ పిల్లలూ పాపలూ వున్నారు — ఆ ఉమ్మడి కుటుంబంలో బయటి వ్యవహారాలన్నీ ధర్మారావు చూసుకుంటాడు ఇంటి వ్యవహారాలన్నీ ఆయన భార్య చూసుకుంటుంది—అత్తవారిళ్ళల్లో సంసారాలు చేసుకుంటున్న ఆడబిడ్డలు రావటం పోవటం, ఆ కుటుంబాన్ని చూస్తుంటేనే అందరికీ ముచ్చటగా వుంటుంది...


అదే తలుచుకుంటున్న ముకుందం ఆ ధర్మారావుతో తనని పోల్చి చూసుకున్నాడు—ఇద్దరికీ చిన్నతనంలోనే బాధ్యతలు మీద పడ్డాయి. ఇద్దరివీ పెద్ద కుటుంబాలే — ఇద్దరికీ పెద్ద చెప్పుకోదగ్గ ఆస్తి లేదు—ఇద్దరివీ అంతంత మాత్రపు వుద్యోగాలే... అయితేనేం అతను చాకచక్యంగా ఆ బరువుని ఎత్తుకుని అవలీలగా దింపి అవతల పెట్టాడు. అందరూ హాయిగా వున్నారు— కాని తనకి ఆ బరువుని ఎలా ఎత్తుకోవాలో తెలియలేదు. చివరికి గమ్యం చేరుకునే లోపునే ఆ బరువు క్రింద పడి తనే నలిగిపోయాడు— దీనికి కారణం ఏమిటి? తన అప్రయోజకత్వమూ లేక తన దురదృష్టమూ ... సుదీర్ఘమైన నిట్టూర్పు వెలువడింది ముకుందం గుండెలలో నుండి.

ఒక్కసారి జాలిగా భార్యవైపు చూసి ఆ తరువాత తపనగా, అభిమానంగా బిడ్డల వైపు చూసుకున్నాడు.

'భగవంతుడా, మేమిద్దరం జీవితాన్ని గురించి ఎన్నో కలలు కన్నాం, మరెన్నో ఆశలు అల్లుకున్నాం, కాని అందులో ఒకటీ నిజం కాలేదు— అది కేవలం మా దురదృష్టమే— అందుకు నేను ఎవ్వరినీ నిందించను — ఇక ఇప్పుడు నేను నిన్ను కోరుకునేది ఒక్కటే—మా దురదృష్టమే మా బిడ్డలకీ పట్టనివ్వకు—కనీసం వాళ్ళ భవిష్యత్తు అయినా ఉజ్వలంగా వుండేలా చెయ్యి. వాళ్ళ జీవితాలు పూలబాటల్లో సాగిపోయేలా చెయ్యి—ఇదే నా కోరిక.' అనుకుంటూ ఆ సర్వాంతర్యామిని వుద్దేశించి ఆంతర్యంలోనే అంజలి ఘటించాడు, ఆశని జయించలేని మానవుడు— ముకుందం.

(అయిపోయింది) ●





అరిగిపోతున్నది ఒళ్ళు!
కష్టించి పనిచేసే ప్రతినిమిషం
ఖర్చవుతుంటుంది
వంట్లో గ్లూకోస్.
అలుపు అనగా గ్లూకోస్‌కొఱకు
శరీరము పెట్టు మొఱ.
గ్లాకోస్-డి, శుద్ధ గ్లూకోస్
పౌడర్, నిమిషాలమీద
తిరిగి శక్తి కలిగిస్తుంది.
మీ శరీరంలో శక్తిని పుట్టించే మూలధనమే గ్లూకోస్. శరీరంలో
గ్లూకోస్ తగ్గినకొలది మీరు బాగా డస్సిపోతారు. అప్పుడే వెంటనే
గ్లూకోస్ పుచ్చుకోండి. తీయగనుండు గ్లాక్సోస్-డి పాలలోగాని,
పళ్ళరసాలలోగాని, మంచి నీళ్ళలోగాని, లేదా వట్టిగగాని తీసుకోవచ్చు.
గుర్తుంచుకోండి, అందరు కోరేది గ్లాక్సోస్-డి యే.
కొన్ని పైసలకే దొరకును తక్షణ శక్తి
గ్లాక్సోస్-డి
గ్లాక్సో యొక్క గ్లూకోస్ పౌడర్
GLAXOSE-D
CA-GL 4a tel

ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

పి. ఎస్. ఆర్, హైద్రాబాదు

...పెళ్లి సరదాకోసం చేసుకొంటూరా అందరూ? లేక మీరలా భావిస్తున్నారా?

కొందరు ఏడుస్తూ పెళ్ళాడుతారా ఏం? జీవితంలో 'సరదా'ని చంపేసుకున్నాక ఏం మిగులుతుందండీ?.. పెళ్లి సరదాగ పోషించవలసిన బాధ్యతే కదా?

అందమైన వస్తువేదైనా కనబడితే మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తుంది నాకు. కాని మర్యాదకు భంగమేమో అని మానుకొంటాను...

చూడ్డం తప్పుకాదు. స్టేర్ చేయడం అమర్యాద!

శి. వి. ఎస్. ఆర్, కడప

కలలోకూడా ఊహించని పరిస్థితులు ఏర్పడి భగ్నజీవి అయిన వానికి మీరిచ్చే సలహా ఏమిటి?

చివికిన బ్రతుకును అతుక్కోడానికి ప్రయత్నించడం తప్ప వేరేం ఉంటుందండి?

ఎ. వి. ఆర్. ఎ. గుంతకల్లు

రామలక్ష్మిగారూ కాలివేళ్లకి మెట్టెలూ చేతికి గాజులూ ముక్కుపుడక మంగళసూత్రం లేకుండా ఉండడం వివాహిత లక్షణం అనిపిస్తుందా? స్టయిల్‌కోసం వాటిని విసర్జిస్తున్న వారికి మీ సలహా?

స్టయిల్ కోసం నల్లపూసలు వేసుకునే వాళ్లని ఏం చేస్తున్నాం అన్నపూర్ణగారూ.. మీ పిచ్చిగాని వివాహపు పవిత్రత ధరించే మంగళసూత్రం లోనూ రూపాయి కాసంత బొట్టులోనూ, రాసుకున్న పసుపు దట్టంలోనూ ఉందని యింకా నమ్ముతున్నారా? హవ్వ!!

జె పి ఆర్. నెల్లూరు

చుట్టు చెంగావి చీరలు మీకిష్టమా? వి మా పక్కం పాకీవాళ్లు కట్టుకుంటారు !

వారికి నప్పుతుందండి. అందుకే వాళ్లలో అంత అందంగా ఉంటారు.

కె వి. కె ఆర్. పూనా

11—7—69 సంచికలో పి. జి. వి. చుండూరుగారికి కావలసిన జవాబు...

ఆర్మీలో మిలటరీ నర్సింగ్ సర్వీసులో స్త్రీలు చేరవచ్చు. అవివాహితులు, విడాకులు పుచ్చుకున్నవారు; భర్తనుండి విడిపోయినవారు, ఎటువంటి బాదరబందీ లేని వితంతువులు... టువంటి విద్యార్థినులను ఢిల్లీ, జలంధర్ కంటోన్‌మెంటు, సికింద్రాబాదు, బెంగుళూరు, జోర్హాట్ వీటిలో వున్న సేనల ఆస్పత్రులలోని నర్సింగు పాఠశాలలలో ప్రొబేషనరీ నర్సులుగా ప్రవేశ పెట్టుకొంటారు. పదిహేడు నుంచి ఇరవై తొమ్మిది సంవత్సరాలలోపుగా వుండాలి వారి వయస్సు. వారికి మూడు సంవత్సరాలు శిక్షణ యిస్తారు. మెట్రిక్, హెచ్. యస్‌సి. లో గాని దానికి సమానమైన పరీక్షలోగాని ఉత్తీర్ణులై ఉండాలి. వసతి, భోజనం ఉచితం. యూనిఫారమ్ అలవెన్సు, ఉచిత వైద్యం, ప్రయాణసౌకర్యం స్టయిఫండు యిస్తారు. శిక్షణ తరువాత కనీసం 3 సంవత్సరాలు పని చేసేట్టుగా బాండు సంతకం చేయాలి. 'డైరెక్టర్ జనరల్, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ డి. జి/ఎమ్. యస్. ఎస్. పి. హెచ్. క్యూ. పోస్టు. న్యూఢిల్లీ—11. చిరునామాకు వ్రాయవచ్చు. రామలక్ష్మిగారూ, యీ వివరాలు ప్రశ్నావళిలో వేసి తోటి సోదరీమణులకు తెలియచేయండి. థ్యాంక్యూ.

చాలా థాంక్సు బ్రదర్. వివరాలన్నీ సేకరించి పంపించావు. ఉత్సాహం ఉన్నవారికి పనికి వస్తాయి.

కె ఎ. ఆర్. (అప్పాజీ!)
విశాఖపట్నం-4

సాహిత్య అకాడమీ బహుమతి నందిన కథల సంపుటి అప్పుడప్పుడు పత్రికలలో చదువుతూంటాం. దీనికేమైనా పోటీ పెడతారా? అచ్చయిన తరువాత పోటీకి పంపాలా? లేక వాళ్ల దృష్టికి వచ్చిన వాటిలోంచే ఎంచి బహుమతి ఇస్తూంటారా?

సాహిత్య అకాడమీ బహుమతుల ఎన్నిక—పరీక్షను తతంగం అంతదిట. దాన్నో పట్టాన అర్థం చేసుకోవడం కష్టం. పలువురు ప్రముఖులు సూచించిన పుస్తకాల జాబితాలోంచి ఓ లిస్టు ఏరి, పలువురికి దాన్ని పంపి, వారు ఏరిన వాటిలోంచి మళ్లీ ఏరి..ఇలాగే, పోటీ ఏం లేదు!

ఆర్. ఎమ్. 99 ఎ. పి ఓ.

నాగరీకముగా తాగే పెద్దలు మధిరా పాత్రలను వారు త్రాగే ముందు ఒకదానినొకటి తాకించి శబ్దం చేస్తారు. దీనికి అర్థం ఏమై ఉండును.

వైన్ కళ్లకు కన్పిస్తుంది. నోటికి రుచి తెలుస్తుంది కాని వినిపించదు కదా? అందుకని ఓ సారలా, 'ఉన్నాను' అనిపించి త్రాగుతారు!

ఎ. పి, ఎ ఎన్. పెదపట్నం లంక

మీరు పరిమళా సోమేశ్వర్‌ను చదివి బావగారిని అదుపులో పెట్టారా? లేక పెట్టడానికిప్పుడు ప్రయత్నిస్తున్నారా?

మొక్కగా వంగనిది మానైనాక వంగుతుందా? ఆలస్యం అమృతం విషం అన్నారు కదా పెద్దలు. పెళ్లి చేసుకోగానే తర్ఫీదిచ్చేశాను!

ఎం. కె ఆర్ విజయవాడ

మీకేం యిష్టం ?

సరదాగా ఉండడం, స్నేహితులు, పిల్లలు, యిల్లూ వాకిలి.

ఆర్. ఎల్. వాల్తేరు

కలవని మనసులు విధి దగ్గర చేసినప్పుడు వారి జీవితాలెలా ఉంటాయి ?

మన పెళ్లిళ్లన్నీ ఏమిటి? విధి దరిచేర్చినవే కదా నూటికి తొంబై ఎనిమిది పాళ్లు బాగానే ఉంటాయి. ఆ రెండు పాళ్లూ భూతద్దంలోంచి చూసి పెళ్లికాని అమ్మాయిలు భయపడుతూ ఉంటారు.

ఎన్. ఎస్. కె పార్వతీపురం

భర్తలను లొంగదీసుకోవడం ఎలా ? అను దాని ప్రభావం నారీలోకంలో ప్రముఖ స్థానం పొందితే పురుష ప్రపంచంలో విప్లవం లేవదా? స్త్రీ పురుషు లిరువురూ సమానులే కదా ? యిందులో లొంగదీసుకొనడం అనడం ఎందుకు ?

పరిమళ పెట్టిన టైటిల్ తప్పేట్టింది సోదరీ, అదే భర్తలను మెప్పించడం ఎలా అన్నా సరిపోయేది! నిజమే ఒకరికొకరు లొంగిపోయినవారే భార్యాభర్తలు. ఒకరినొకరు లొంగదీసుకునే ప్రశ్నేలేదు. ఆ సంగతి ఆమెకి మాత్రం తెలియదా ఏం?!

మనిషికీ మరో మలుపు

జానకీబాల



ఆ వీధిలోకి వెళ్ళిచూస్తే ఓ చిన్న డాబా ఇల్లు కనిపిస్తుంది. ఒక వరండా— దానికి కుడిప్రక్క సిమెంటు స్తంభం మీదికి ప్రాకి ఒత్తుగా పెరిగిన సన్నజాజి ఉంటాయి.

వరండా గుమ్మానికి రంగు రంగుల తెర వ్రేలాడు తోంటుంది.

ఆ వరండాలో ఒక ప్రక్కగా నరసరావు పేట వాలు కుర్చీలో కాళ్ళు జాపుకు కూర్చుని, భవాన్స్ జర్నల్స్, డివైన్‌లైఫ్ సొసైటీ పుస్తకాలూ, చదువుకుంటూ, ఓ ముసలాయన ఎప్పుడూ అక్కడ కనిపిస్తాడు.

మొహంలో చికాకు తొణికిసలాడుతూ అప్పుడప్పుడు ఆయన పిల్లల్ని వేసే కేకలు ఆ వీధంట తిరిగే జనానికి పరిపాటే—

సాయంత్రాలవేళ 'పశుపతి రావుగారూ' అంటూ పక్కింటి మేడ ఆచార్లుగారు వంకర చేతికర్ర తిప్పుకుంటూ ఆయింటి మెట్లెక్కుతాడు. ఇద్దరూ కాస్సేపు చదరంగం ఆడుతారు

ఆరోజు శనివారం—పూర్తిగా తెల్లారి పోయింది. పశుపతిరావు ఓసారి అట్నుంచి ఇటుదొర్లి,

'వెధవ దోమలూ—వెధవ సంతానూ— దిక్కుమాలినయిల్లు... నిద్రపట్టిచావదు— నా బతుక్కి వీధరుగు దొరికింది పడక్కి— వీ—ధ—రు—గు...' అని గొణుక్కుంటూ లేచి, పక్కబట్టలు మడత పెట్టడం ప్రారంభించాడు.

ఆ కోడలు మహారాణిగారు, వంటింట్లో దిగమారిపోయింది గావును— కాకపోయినా, పొద్దెక్కుతోంటే. మంచంమీద పడుకున్న మావఁగారు బతికాడో, చచ్చాడో చూడ అక్కర్లేదూ — కాస్త పక్క బట్టలు అందుకుని మడత పెడితే తప్పా—

ఆలోచనలు సాగిపోతున్నాయి. అయినా పాపం, ఆ పిల్లకేం తెలుసు-తను లేచాడో లేడో!— రాత్రి దోమలతో నిద్ర పట్టక, బద్ధకంగా పడుకుని ఉంటాడని లేపలేదేమో !

ఏదో వెలితి—ఒంటరితనం— అసంతృప్తి— మనసులో నలుమూలలా అలుము కుంటున్నాయి.

ఏభై అయిదు సంవత్సరాలు మీద పడే వరకూ చేసిన సర్వీసేకాక, మరో మూడేళ్ళ ఎక్స్‌టెన్షన్ సర్వీసుకూడా చేసి, రిటైర్డ్ విశ్రాంతి అనే బరువైన బాధ్యతని విసుగ్గా భరిస్తున్నాడు.

భార్య పోయి ఇంకా సంవత్సరంకూడా కాలేదు. ఆయనకా యింట్లో ఎవరూ లేదు లేరనిపిస్తుంది. మనస్సులో చిత్రమైన అనుమానం—తన నెవ్వరూ ప్రత్యేకంగా చూడరనీ, తన జీవితం ఇంక త్వరలో ముగిసిపోవాలనీ—ఇంకా ఏవేవో ఊహలు—

వీధరుగుమీద ఉన్న చెంబుడు నీళ్ళతో మొహం కడగడం పూర్తిచేసి, తన కుర్చీలో మొహం తుడుచుకుంటూ కూర్చు న్నాడు.

'కాఫీ తీసుకోండి'—స్టీలుగ్లాసు పుచ్చుకుని నిలబడిన రాజ్యాన్ని తేరిపార చూశా డాయన.

ఆమె ఆయన్ని కన్నతండ్రిలాగ ఆదరించి చూస్తుంది.

మితభాషిణిగా, అణకువతో, ఎదుటివారి మనసెరిగి, మసలగలిగే రాజ్యంమీద కూడా అతనికి ఈ మధ్య చికాకు కలుగుతోంది.

ఆయనకో ప్రత్యేకత కావాలి. కాని— రాజ్యం ఆయనని అందరితో సమానంగా చూస్తోంది.

కాని, తను ఆ యింట్లో ప్రత్యేక వ్యక్తి.

అది ఈనాటిది కాదు. ముప్ఫయి సంవత్సరాలుగా తను ఆ యింట్లో ప్రత్యేక వ్యక్తి.

ఒక అన్న, ఒక తమ్ముడుతో పశుపతిరావు సామాన్య సంపన్నుల యింట్లోనే పుట్టాడు.

అన్నగారు చదువూ, సంధ్యా లేకుండా ఉన్న భూవుల్ని చూసుకుంటూ గడపడం, తమ్ముడు పినతండ్రిగారికి దత్తత వెళ్ళి పోవడంతో, పశుపతిరావొక్కడే చదువుకుని, ఉద్యోగస్థుడయ్యాడా యింట్లో.

అందుకని, ఆయనతల్లి, ప్రత్యేకంగా చూసేది అందరికంటె. అతనికని రోజూ ప్రత్యేకించి పెరుగు తోడు పెట్టించడం, అతని కిష్టమైన కూరలూ, పదార్థాలూ ప్రత్యేకించి చేసేది. ఆమెకీ అదే అలవాటైపోయింది.

ఆ ప్రత్యేకత, ఆ సుఖం, మొన్న మొన్నటివరకూ—అంటే భార్య పోయే వరకూ, సాగింది.

ఆమె మరణంతో అతనిలో బలహీనతలు బైటపడి తలెత్తుతున్నాయి.

కోడలు రాజ్యం నలుగురితోనూ చేస్తుంది నలుగురితోనూ పెడ్తుంది.

పశుపతిరావు, రాజ్యం ఇచ్చిన కాఫీ తాగి, గ్లాసు పక్కన పెట్టాడు.

మనుమరాలు సుగుణ అది తీసుకుని లోపలికి వెళ్ళిపోయింది.

తెలుగువార్తలు వస్తున్నాయి ఏది వెంట వెడుతూ ఆచార్లుగారు పలకరించారు—

'ఏం రావుగారూ—డాక్టరు దగ్గరకి వెళ్ళారట నిన్న—అమ్మాయి రాజ్యం చెప్పింది. అసలేమిటి! ఇప్పుడెలా ఉంది!—' అంటూ.

'ఆఁ...బాగానే ఉన్నానండీ—కొంచం రక్తపు పోటు వుంది. ఆహారం జాగ్రత్తగా తీసుకోవాలి—'

పశుపతిరావు మాటలు పూర్తయేలోపల ఆచార్లుగారు గేటుదాటారు—వస్తానంటూ.

పశుపతిరావు స్నానాదికాలు పూర్తిచేసుకుని, దేవుడిముందు కూర్చున్నాడు.

అలవాటుపడిన ఆ పూజా కార్యక్రమం చేసేస్తున్నాడు. కాని, అతని మనస్సు మనస్సులో లేదు.

ఇంట్లో హడావిడిగా వుంది. పిల్లలు, స్కూలు టైమయిపోతోందని, అన్నాలు పెట్టమని గొడవ చేస్తున్నారు.

వంట ఎంతవరకూ అయిందీ ఒకమాటు వంటింట్లోకొచ్చి, అడిగి వెళ్ళాడు భానుమూర్తి.

రాజ్యం అటు పిల్లలతో, ఇటు పనితో సతమతం అవుతోంది.

ఆఖరివాడు బుజ్జి, తల్లి కొంగుపట్టుకుని అడుగుతున్నాడు—

'అమ్మా, ఆ కూర ఎందుకలా తీస్తున్నావే!'

ఆమె ఓర్పుతో సమాధానం చెబుతోంది—

'అది తాతగారికి బాబూ—డాక్టరుగారు తాతగారిని ఉప్పు తినొద్దన్నారు కదూ—అందుకని, ఉప్పు వెయ్యకుండా తీసేస్తున్నాను.'

'ఎందుకే అలాగన్నారూ.'

'తాతగారికి ఒంట్లో బాగుండలేదని అన్నారుగాని...నువ్వలా వెళ్ళి ఆడుకో... అన్నం ఉడకగానే నీకు పెడతా...విసిగించకు—'

పశుపతిరావు పూజ నించి లేచాడు. పూజలో వున్నంత సేపు, ఆయనకి ఈ సంభాషణ అంతా వినిపిస్తూనే ఉంది.

ఆయనకోసం తీసిన, ఆ ఉప్పు లేని కూరమీద చాలా కోపం వచ్చింది.

మునుపటి రోజుల్లో తనకోసం జరిగిన ప్రత్యేకత వేరు.

ఇప్పుడు—

తనకొక రుచీ, పచీ లేని ప్రత్యేకత.

పశుపతిరావుకి వయస్సు వచ్చినకొద్దీ, ఒక విధమైన మనస్తత్వం ఎక్కువవుతోంది. తన ఆరోగ్యం కోసం వాళ్ళు తనకి చేసేది నచ్చక, ఏదో తీరని అన్యాయం జరిగిపోయినట్టనిపిస్తోంది.

'భోజనానికి రండి తాతగారూ...' అంది సుగుణ.

ఏదో ఆలోచిస్తూ కూర్చున్న అతనికి వినిపించలేదు.

'తాతగారూ...మిమ్మల్నే...అన్నానికి...' చెయ్యి పట్టుకుని కుదుపుతున్న సుగుణ కంటబడింది అప్పటికి.

'ఆఁ...ఆఁ...వస్తున్నానమ్మా — నువ్వు నడు...' లేచాడాయన.

కంచంలో ఉప్పు లేని కూర—పథ్యం పచ్చడి.

'నెయ్యి వొద్దన్నారు డాక్టరు గారు—మానివెయ్యనా?' రాజ్యం ప్రశ్నించింది.

ఆ కంచం ఎత్తి ఆమె మీదికి విసరాలన్నంత కోపం, ఏడుపు వచ్చాయి ఆయనకి.

కోపం దిగమింగేసుకున్నాడు. నోటంట మాట పెగలక, సౌంజ్ఞలతోటే గడిపి, ఏం వేయించుకున్నాడో, ఎలా ముగించుకున్నాడో, అలవాటు లేని భోజనం అయిందనిపించాడు.

లేచి, ముందు గదిలో తనకోసం వేసిన మంచందగ్గర కొచ్చాడు.

ఆ మంచంమీద బుజ్జిగాడు లేచి నిలబడి గంతులువేస్తూ ఏవో పాటలు పాడుతున్నాడు.

వాళ్ళ బామ్మ బతికుండగా పిల్లల్ని నోరెత్తనిచ్చేది కాదు. నిశ్శబ్దంగా అన్నం తినడం, అటో యిటో ఆడుకోవడానికి పోవడం—అంతేగాని, యిలా కేకలూ, ఈలలూ వేస్తే వీపు విమానం మోత మోగించేది.

ఏదీ! ఇప్పుడు తనని చూసేవాళ్ళేరీ!—

వాణ్ణి నోరు మూయించమని రాజ్యంతో చెప్పడం సిగ్గుచేటు! —ఖర్మ...

ఒకటే అరుపులు కేకలు—'ఒరేయ్ బుజ్జి—నువ్వవతలికి వెళ్ళి ఆడుకో' అన్నాడాయన.

'నువ్వే అవతలికి పో'—

అనాలోచితంగా వాడిచ్చిన సమాధానం పశుపతిరావుని ఉడికించింది.

'ఛీ వెధవా—వెళ్ళు ముందు'—కేకలేసి, కళ్ళెర్రజేశాడు.

'అవెమ్మాయ్—' అంటూ వాడు ఏడుపు మొదలెట్టాడు. రాజ్యం వాణ్ణి ఊరుకోబెట్టలేక మరి రెండు తగిలించింది.

వాడు గోల.

పశుపతిరావు మనసు వికావికలైపోయింది.

లిట్ క్విజ్ నెం 58 — 18 క్లూలు

1. ఏ వ్యక్తి యొక్క అధికారము/సంపన్నత అడుగంట నారంభించునో, అతడు తనకు విద్వేషపూరితులైన విమర్శకులే తప్ప మిత్రులు లేనట్లు తరచుగా గుర్తించును.

2. మనము చేయు పనులను తూచి చూచునట్టియు, మరియు కొలచునట్టియు, అనుమతించునట్టియు లేక నిరాకరించునట్టియు ఒక మౌన న్యాయ నిర్ణేత మనలో ప్రతి వారిలో నున్నాడు. ఆన్యాయనిర్ణేతను మనము మోసముతో / లంచమిచ్చి వశపరచుకొనలేము.

3. చింత/భయము ప్రజల ఆరోగ్యమును, ఆనందమును నిశ్శబ్దముగా హరించును.

4. ఇవి విరుద్ధమైన / అస్థిరమైన విలువలు గల రోజులు.

5. మనము దేనిని వాంఛించెదమో దానిని కాక దేనికి అర్హులమో/దేనిని అర్పించెదమో, దానినే మనము జీవితములో పొందెదము.

6. పని కాక, వ్యాకులత మనలను ఉత్సాహ రహితునిగా/అలసిన వానినిగా జేయును.

7. విద్య / నివేదాపన యొక్క మహత్తర కార్యములో, ఏ వ్యక్తియు అందుబాటులో లేనివాడు కాడు.

8. ఈ ప్రపంచపు నాయకులు ఎల్లప్పుడు ఆవేశ / ఉత్సాహ పూరిత వ్యక్తులుగనే యుండిరి, మరియు ఉన్నారు.

9. మానవుని వలెనే, అనుభవము / అభివ్యక్తత ఆరంభములో బలహీనము, ప్రయోజనశూన్యమునైనను, కాలానుగతముగా పౌఢత్వమును మరియు పట్టుత్వమును పొందును.

10. క్షమా/దయాగుణము యొక్క శీతల బిందువులచే మాత్రమే ప్రతీకారాగ్ని చల్లార్పబడగలదు.

11. మీరు ఆరోగ్యంగా/ప్రసన్నంగా నున్నప్పుడు మాత్రమే మీ శరీరము, మీ మనస్సు, మరియు మీభావనలు సంతులితముగానుండును.

12. మనోవికారము / సినిమాల యొక్క ప్రభావమునకు మనమెంతో, పిల్లలు కూడ అంతగనే లోనగుదురు.

13. మనమందరము, ప్రేమింపబడుచున్నట్లును, మరియు, గౌరవింప/ఆకాంక్షింపబడుచున్నట్లును భావింప నపేక్షింతుము.

14. ఆధునిక కాలము వైజ్ఞానిక/సామ్యవాద ప్రవృత్తి కలిగియున్నది.

15. మనము, ఏ విషయమునైనను, దానియందు ప్రతిభ/అభిరుచి లేనిదే, నేర్చుకొనలేము.

16. తర తరాలుగా, అధ్యాపకుల/ఆధ్యాత్మిక వేత్తల పట్ల సమాజము యొక్క వైఖరి మిక్కిలి అసంగతముగా నున్నది.

17. ప్రశాంత, సుస్థిర వదనము వెనుక భీతి/బాధ మరుగుపడి యుండగలవు.

18. తన భావన/సమయములో జీవించు మానవుడు యదార్థముగా బీదవాడే.

No. 58

(1) A man whose authority/prosperity begins to slip often discovers that he has no friends, only hostile critics.

(2) There is a silent judge in each of us weighing and measuring our acts, approving or disapproving. We cannot **Bluff**/**Bribe** this judge.

(3) **Care**/**Fear** silently robs people of good health and happiness.

(4) These are times of **Conflicting**/**Melting** values.

(5) We get from life not what we would ask for, but what we **Deserve**/**Donate**.

(6) Not work but worry makes us **Dreary**/**Weary**.

(7) In the high task of **Education**/**Emancipation**, no man is an island.

(8) The leaders of this world always have been and are men of **Emotion**/**Enthusiasm**.

(9) Like man himself, **Experience**/**Expression** is feeble and apparently purposeless in its infancy, but acquires maturity and strength with age.

(10) The fire of revenge can only be quenched by the cool drops of **Forgiveness**/**Kindness**.

(11) When you are **Healty**/**Hearty**, your body, your mind, and your emotions are in balance.

(12) Children are just as susceptible to the influence of **Moods**/**Movies** as we.

(13) We all like to feel that we are loved and **Respected**/**Wanted**.

(14) The modern age has a **Scientific**/**Socialistic** temper.

(15) We cannot learn anything without having a **Talent**/**Taste** for it.

(16) Through the ages, society has been highly ambivalent in its attitudes to **Teachers**/**Thinkers**.

(17) **Terror**/**Trouble** can hide behind a calm, composed face.

(18) **Poor** indeed is the man who lives only in his own **Thought**/**Time**.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు ఆఫీషియల్ సొల్యూషన్ తో పాటు లిట్ క్విజ్ వీక్లీలో ప్రచురించబడును. లిట్ క్విజ్ వీక్లీ ఉచిత కాపీని అడిగి తీసికొండి.

పశుపతికి మరో మలుపు

...జాకి 'ఈ యింట్లో మరో రెండు గదుల్లో, మంచాలు ఖాళీగా వున్నాయి. ఎక్కడ పడుకున్నా, తననెవ్వరూ కాదనరు. కాని, తనెందుకో చికాగ్గా వున్నాడు. చిన్న వాడితో తనకి వంతాలేమిటి? ఫలితం— వాడికి దెబ్బలు

ఇలా ఆలోచనలతో పశుపతిరావు నిద్రలోకి జారుకున్నాడు.

మెలకువ వచ్చేసరికి, భానుమూర్తి ఆఫీసునుంచి వచ్చివున్నాడు. పిల్లలందరూ హడావిడిగా స్నానాలు చేసి మంచి మంచి బట్టలు వేసుకుంటున్నారు.

సుగుణ పరుగునవచ్చి— 'తాతయ్యా— మేం సినిమాకి వెళ్తున్నాం. నువ్వొస్తావా, మంచి సినిమా— ఊ...వస్తావా?'

కాళ్లకి బూట్లు తొడుక్కుంటూ అంటోంది.

'ఎంచక్క సినిమా...' అంటూ బుజ్జిగాడు తాతగారి దగ్గరకొచ్చి చొక్కా గుండీలు పెట్టమన్నాడు.

వాడి ముఖం చూడడానికి పశుపతిరావుకి బాధేసింది. వాడదేమీ పట్టకుండా—

'తాతయ్యా! నువ్వు కూడా వస్తావు కదూ— బలే బలే — నువ్వూ నేనూ ఒక చోట— ఏం...' అంటూ బుల్లిబుల్లి చేతులతో చొక్కా సర్దుకుంటున్నాడు.

భానుమూర్తి 'నాన్నా, మీరు కూడా రండి, సరదాగా తిరిగొద్దాం—' అంటూ గదిలో కొచ్చాడు.

'రండి...అని ఇంకా నెమ్మదిగా అంటూ' రేవతింటుండి— తప్పకుండా రావాలి. రండి మరి—' అంటూ రాజ్యం కాఫీ తెచ్చి యిచ్చింది.

'లేదమ్మా— నేను రాలేను — అయినా మీరంతా హాయిగా వెళ్లిరండి. నేను కాసేపు అలా పార్కులో కూర్చుని, తరవాత ఇంటికొచ్చి, విశ్రాంతిగా పడుకుంటాను. ఆచార్యులుగారొస్తానన్నారు అంతగా తోచకపోతే ఓ ఆట చదరంగం వేస్తాం.'

'ఆఁ...ఎందుకంత యిది! సరదాగా తిరిగి రావచ్చు రండి—'

'ఎందుకూ? ఎంత? తొమ్మిదివ్వరకల్లా వచ్చేస్తారు గదమ్మా...వెళ్లండి— వెళ్లండి— టైమవుతోంది.'

'వంట్లో స్వస్థతగా లేకపోతే చెప్పండి మానేస్తాం మేంకూడా—మరోసారి అంతా

మనిషికి మరో మలుపు

కలిసే వెళ్ళచ్చు' అంది రాజ్యం.

'అబ్బెబ్బే...అంతసేపు సినిమాలో ఏకధాటిగా కూర్చోలేను. మరేం లేదు. వెళ్ళండి'

వాళ్ళు వెళ్ళిపోయారు

ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. పశుపతిరావు మనస్సు ఖాళీ అయిపోయింది. తను రానంటె, తనని బతిమాలి, తన కోసం ఆగిపోతామని కూడా అన్నవాళ్ళు వెళ్ళిపోగానే, అతనికి మనస్సు చివుక్కుమంది.

తనీ వంటరితనం భరించలేడు. మనిషికి కొంత వయసొచ్చేవరకూ తల్లితోడుంటుంది. ఆ తరవాత భార్య తోడుంటుంది. తనకి ఈ యిద్దరూ దూరమయ్యారు. తను జీవితం త్వరగా ముగించాలి. తను చనిపోతే! పశుపతిరావు గుండె దడదడలాడింది. లోకంలో ఎంతోమంది చనిపోతున్నారు. వారిలో తనూ ఒకడు.

తనకోసం ఎవరు బాధపడాలి? ఎవరూ బాధపడరు. అదేవిటి? భాను తనకోసం ఎంతో ఏడుస్తాడు. పది సంవత్సరాలుగా తనతో కలసి మెలసి వున్న రాజ్యం బాధపడదూ?

ఎందుకు పడదూ—

ఆమెకు తనంటే ఎంతో ఆపేక్ష. ఒకసారి అందికూడా—

మిమ్మల్ని చూస్తుంటే, మా నాన్నని చూసినట్టుంటుందని.

కాని...

ఎందుకో—అందరికీ...

ఏదో ఆలోచించుకుపోతున్న అతని మనసులో ఒక జ్ఞాపకం మెదిలింది. తన పెంషన్ కాగితాలు వచ్చాయి. రేపు వెళ్ళి డబ్బు తీసుకోవాలి. నాలుగునెలల మొత్తం.

రేపు తెచ్చి, రాజ్యంచేతిలో పెట్టాలి. ఆమెనీ, పిల్లల్నీ, మంచిబట్టలు కొనుక్కోమని చెప్పాలి. కాకపోతే, ఆ డబ్బు దాచవలసిన అవసరం ఏముంది. ఏమీలేదు—

తనని కొడుకు పోషించకపోయినా, తన జీవితం వెళ్ళదీసే స్తోమతు తనకుంది. రేపు ఈ రోజులా మర్చిపోకుండా డబ్బు తేవాలి...

పార్కుకి వెళ్ళబుద్ధికాలేదు, ఆచార్యులు గారు రాలేదు. పశుపతిరావు సగం నిద్రలో ఆలోచనలతో అటూ ఇటూ దొర్లుతూంటే, తలుపు చప్పుడు...పిల్లల గొడవ—

హడావిడిగా అందరూ ఇంట్లో జొరబడ్డారు.

'నిద్రపోతున్నారా!' అడిగింది రాజ్యం.

'లేదమ్మా—ఇప్పుడే నడుం వాల్చాను. సినిమా బాగుందా?'

'బాగానే వుంది.'

రాజ్యం త్వరగా బట్టలు మార్చుకొని భోజనాలు ఏర్పాటు చేసింది. పశుపతిరావు కంచంలో గోధుమపిండి పుల్కాలు.

అవే కావాలని బుజ్జి మారాం పెట్టాడు.

నోరు తెరిచి, అడగకపోయినా, సుగుణకి కూడా అవి తినాలని వుంది. అది గ్రహించి, ఇద్దరికి చెరొకటి పెట్టి, తను తిన్నాడు. ఆకలి తీరలేదు. వెలితిగా వుంది.

రాజ్యం మరికొంచం తయారు చేసి వుంటే బాగుండేదనిపించింది.

బుజ్జి, ఆర్రాత్రి తాతగారిదగ్గరే పడుకున్నాడు. పశుపతిరావు పసివాణ్ణి దగ్గరకి తీసుకుని పడుకున్నాడు.

* * *

ఎండ చుర్రున మాడుస్తోంది. రిక్షా కోసం అటు ఇటూ చూసి, నడక సాగించాడు పశుపతిరావు. కాళ్ళు దడదడ లాడుతున్నాయి. ఏభై సంవత్సరాలు దాటగానే, రిటైర్‌మెంట్ ఎందుకవసరం అన్నారో, ఇప్పుడర్థమవుతోందతనికి.

రిక్షాల జాడలేక. అలాగే నడుస్తూ జేబులో డబ్బు చూసుకున్నాడు. రెండు వందల డెబ్బయి ఉన్నాయి.

ఈ డబ్బు రాజ్యానికిచ్చేయాలి. తెలివైన పిల్ల: డబ్బు వృధా చెయ్యదు.

భాను, రాజ్యం, ఒక వంద, మిగిలినది పిల్లలకి—

ఏవో ఆలోచనలు...నడక...ఆయాసం. కళ్ళు తిరుగుతున్నాయి...హాస్పటల్ గుమ్మం ఎక్కుతూ 'హమ్మయ్య' అనుకున్నాడు.

డాక్టరు సుందరం సాదరంగా పలకరించి, పరీక్ష చేశాడు.

'ఎలాగైనా, మీరు ఆలోచనలు బాగా తగ్గించాలి.' అన్నాడు.

'తీవ్రంగా ఆలోచించడం, వ్యధ పడడం రక్తపు పోటుకి మంచిది కాదు. అయినా మీకు బాధ్యత ఏమీ లేదుగా! — అన్నీ మీ భాను చూసుకుంటాడు కదా!' అన్నాడు.

'అవునోయ్—నాకెందుకూ? ఏం ఆలోచించనే!—' అన్నాడు ఏమనాలో తోచక.

సుందరం, మందులషాపులో కొనాల్సిన మందులుకూడా కుర్రాడిచేత తనే తెప్పించి, రిక్షా పిలిపించి, ఇంటికి పంపాడు పశుపతిరావుని.

గుమ్మంలో రాజ్యం నిలబడి, రిక్షాలోంచి దిగే పశుపతిరావుని చూసి, చటుక్కున లోపలికి వెళ్ళిపోయింది. తనని పలకరించకుండా, ఆ విధంగా లోపలికెందుకు వెళ్ళిందో అర్థం కాలేదతనికి.

రిక్షావాడికి డబ్బులిచ్చేంతలో సుగుణ చల్లటి నీళ్ళ చెంబుతో రెడీగా నిలబడి వుంది. కాళ్ళు కడుక్కుని, అయిదు నిమిషాలు విశ్రాంతి తీసుకున్నంతలో, భోజనానికి పిలుపు వచ్చింది. అది పూర్తవగానే రాజ్యాన్ని పిలిచి, డబ్బు చేతిలో పెట్టి, పిల్లల్నీ, ఆమెనీ బట్టలు కొనుక్కోమన్నాడు.

'ఎందుకండీ యిప్పుడు—' అంది.

'దానికేముంది. ఎప్పుడైతే యేం! తీసుకోమ్మా! ఏదో నీకూ, పిల్లలకి బట్టలు వస్తాయి కదా...'

'ఏమిటో మీకంతా పిచ్చి...' రాజ్యం డబ్బు జాగ్రత్తగా అందుకుని లోపలికి వెళ్ళిపోయింది.

ఇలా అప్పుడప్పుడు డబ్బు ఇవ్వడం, కోడలి మంచితనం సంపాదించుకుని, నీ ఉనికి గట్టి చేసుకోవడానికి కాదూ? అని మనస్సు నిలదీసినప్పుడు. ఖంగారు పడిపోతూ...తన బలహీనత కప్పి పెట్టుకోవడానికి ప్రయత్నం చేస్తాడు పశుపతిరావు.

* * *

సాయంత్రం పార్కునుంచి తిరిగివచ్చిన పశుపతిరావుకి ఇంట్లో హడావిడిగా ఉండడం కనిపించింది.

చీకటి పడుతోంది. అతను కుర్చీలో కూర్చోగానే, పిల్లలు, కొత్త బట్టలు తెచ్చి చూపించడం మొదలుపెట్టారు.

సుగుణ—బుజ్జి—పెద్దాడు—అంతా ఎంతో ఆనందంగా నవ్వుతూ, ఒకళ్ళ మాట ఒకళ్ళు వినిపించుకోకుండా—ఒకరి

కోకరు అడ్డంవస్తూ, కసురుకుంటూ— పశుపతిరావుకి బట్టలు చూపిస్తున్నారు.

'ఇది సుగుణ గౌను.'

'ఇది బుజ్జిగాడి లాగు'

'ఏమ్ బాగులేదు'—పెద్దాడి కామెంట్.

బుజ్జిగాడి తారస్థాయి ఏడుపు.

పశుపతిరావు మందలిస్తూ బుజ్జిని దగ్గరగా తీసుకుంటూ, 'ఈ లాగు బాగు లేదన్నవా డెవ్రడా—అబ్బో! దీనికి చమ్కీ కూడా వుందిరా! పెద్దాడి లాగు చూడు బోసిగా...' బుజ్జిగాడు కళ్ళు తుడుచుకుని నవ్వాడు.

పశుపతిరావుకి నవ్వొచ్చింది. కూడదనుకుంటూనే తనకేమైనా వాటిల్లో కొన్నారేమోనని చూశాడు...ఛ...ఎలా తెలుస్తుంది వాళ్ళకి? తనేమైనా కొనమన్నాడా?—నవ్వుకున్నాడు తన లౌకికానికి—కాని—

'ఒరే నాన్నా బుజ్జీ... మరి...మరి... నాకేదిరా చొక్కా...' అని అనకుండా వుండలేకపోయాడు

'అమ్మా!...నే చెయ్యను...అమ్మ నడిగి కొని పెడతా నుండేం...ఏం...' అంటూ వాళ్ళోంచి జారిపోవడం మొదలుపెట్టాడు.

పశుపతిరావుకి గుండె ఝల్లుమంది.

మళ్ళీ నవ్వుతూనే — 'ఏమనగూడదు తాను?' అన్నాడు

'ఏమంటా...ఏమనంటే ... మరేమో... తాతయ్య యేడుస్తున్నాడూ...నో చొక్కా కొందాం...అనే—ఏం...'

ఈ మాటలు పసివాడు తెలియక అన్నా అతనికి కొట్టినట్టయింది.

వాడు వాళ్ళోంచి జారిపోయి పరిగెడుతుంటే, చటుక్కుని పట్టుకుని, 'హోరి వెధవాయా—నాకే వున్నాయి డబ్బులు. నేనే కొనుక్కుంటాను...' అన్నాడు.

'అమ్మా! నీ డబ్బులు దాచుకునీ... మా డబ్బులు అడిగావా...ఆం...చెప్తానుండు అమ్మతో.' చేయి జారిపోయాడు బుజ్జి.

సుగుణ, పెద్దాడు బట్టలు మడతలు పెడుతున్నారు, వాళ్ళల్లో వాళ్ళు వెక్కిరించుకుంటూ—నవ్వుకుంటూ— బట్టల్ని పొగుడుకుంటూ.

పశుపతిరావుకి సిగ్గూ, ఉక్రోషం వచ్చాయి కుర్రవెధవ జారిపోయాడు. లేకపోతే జబ్బ పుచ్చుకుని, ఆ నాలుక తెగ్గోసి పారేసును.

'మీ'...'మా'...ట! వీడెవడో!—

అతనికి ఉడుకుమోత్తనం వచ్చింది.

వాడు వెళ్ళి కోడలిదగ్గర అలా అంటే, ఎంత కుర్ర వెధవ...నవ్వులాటకన్నా...ఏం అనుకుంటుంది? వాళ్ళేం అనుకున్నారో అసలు! — ఏం కొనుక్కున్నారో! తనే వాళ్ళకి డబ్బిచ్చి — ఇలా అంటే, ఆ అమ్మాయి భానుని పంపించి తెప్పిస్తుందేమో!...ఛీ ఇలా మాట్లాడా డేమిటి తనీ వేళ!

పశుపతిరావుకి తనమీద తనకే అసహ్యం వేసింది.

కుర్రవెధవ...బుజ్జిగాడు కాదు—తను—

అయినా, ఈ వుడుకుమోత్తనం ఎందుకు తనకి? వాడితో తను వేళాకోళాని కన్న మాట పట్టుకుని—లోపల్లోపల వాళ్ళతో అనలేక, ఇలా బయట పడ్డానని

వాళ్ళ అనుకుంటే! — ఛీ...ఛీ...

పశుపతిరావు ఒక్కఉదుట్న కుర్చీలోంచి లేచాడు.

బుజ్జిగాడు ఈ నడవలోనే తిరుగుతున్నాడింకా. వంట యింట్లోకి వెళ్ళకుండా పట్టుకుని అలా తీసుకుపోతే!

వాడు—నగుణతో ఘర్షణ పడుతున్న వాడల్లా పశుపతిరావుని చూసి— 'ఊఁ... వేదియ్యను. అమ్మా చూడవే! తాతయ్యకి...'

అరవబొయ్యేవాణ్ణి పట్టుకుందుకు గబుక్కున సరదాపరుగు నటిస్తూ పరిగెట్టబోయిన పశుపతిరావుకి బొడ్డునుంచి జారిన పంచె కొస కాళ్ళల్లో చిక్కుకుని తెట్టికిల పడ్డాడు.

శరీరానికేదో కుదుపు...కుర్ర వెధవ—చెప్తాడు...నాకు తెలుసు—నేను పసి వెధవ కంటె నికృష్టంగా వున్నాను.

రాజ్యానికి నేనన్న మాటలు వాడు చెప్ప కూడదు. అయ్యో! పరపతి...మెహర్బానీ...మొహమాటం...అంతా నీచత్వం—

మెరుపు మెరిసి ముక్కలైనట్టు, ఒకే క్షణంలో మెదడు కుదిపేసే లనేక ఆలోచనలు!

వణుకు ఎక్కువైంది.

పిల్లలు గొల్లుమనడం, లీలగా...బుజ్జిగాడు అక్కడే వుండి యేడవడం...కనిపించాయి.

తన ఆలోచనల కింకా స్వస్థత చిక్క లేదు.

రాజ్యం గాబోలు...చెయ్యి ఆసరా యిచ్చింది...వెళ్ళి పడుకున్నాడు.

ఆయాసం ... ఊపిరి అందనట్టుగా ఉంటోంది.

తను వణుకుతున్నాడు గావును!

'ఏమిటి? ఏం జరిగింది — ఆఁ—ఏం చేశార్రా వెధవల్లారా!' అడుగుతోంది.

రాజ్యం—'పొండి ఇక్కణ్ణించి — ఒరే పెద్దాడా, మీ నాన్నని పిల్చుకురా—శ్రీనివాస చేనేతకొట్టుకి వెళ్తానన్నారు...ఇంకారాలేదు ...చూడు; చప్పున రమ్మను... ఉఁ— వెళ్ళ—'

పశుపతిరావు స్థిమితపడి మాట్లాడుదా మనుకుంటూ ఉండగా యీ మాటలు వినిపించాయి. మళ్ళీ గాబరా—వీడు చెప్పేసివుంటాడు. రహస్యంగా కబురంపి వుంటుంది. ఏదీ...ఇప్పుడేగా...అనవసరం...ఛీ... చెత్త ఆలోచనలు అనుకుంటూనే, ఎందుకూ కొరగాని ఆలోచనలు చేస్తున్నాడు.

మెదడు అలిసేకొద్దీ, బాధ యెక్కువవుతోన్నట్టుంది. ఏదో మగత...

మళ్ళీ కళ్ళుతెరిచేసరికి పక్కన డాక్టరు సుందరం, కొడుకు భాను ... వున్నారు. మంచానికి పక్కనే స్టూలుమీద ఏవో బట్టల పాకెట్లున్నాయి.

సుందరం అంటున్నాడు.

'ఈ బ్లడ్‌ప్రెషర్ వున్నవాళ్ళున్నారే—ప్రతి చిన్న విషయాన్ని చాలా సీరియస్‌గా, తీవ్రంగా, ఆలోచిస్తారు. అలాంటప్పుడు యీ రకంగా పాల్పిటేషన్ రావడానికి అవకాశం ఉంది. ఇంట్లో అందరూ మీనాన్నని కనిపెట్టుకునివుండి, ఎక్కువ సంతోష పెట్టడానికి ప్రయత్నించాలి.

కళ్ళిప్పిచూసిన పశుపతిరావు గొంతుకలో కొంచం హార్లిక్స్ పోసింది రాజ్యం.

'నాన్నగారు, చేనేత బట్టలు ఎక్కువ ఇష్టంగా వాడతారు, అందుకని, అందరికీ మామూలు బట్టలుకొని, ఆయనకోసం ప్రత్యేకంగా శ్రీనివాసాలోకి వెళ్ళాను. ఇవిగో ఇవికొని పేక్‌చేయిస్తున్నాను...ఏదీ...వాళ్ళని పంపి గంటకూడా కాలేదు...అక్కడో ఫ్రెండ్ కలిస్తే మాట్లాడుతూ ఉండిపోయాను—ఇంతలో మావాడొచ్చాడు — ఖంగారుగా వచ్చాను.' భాను సుందరంతో ఇంకా ఏదో మాట్లాడుతున్నాడు.

పశుపతిరావింకేమీ వినలేదు.

తన మనస్సుకి తగిన జబ్బే, తనకి వచ్చిందనిపించింది. ప్రతిదీ అనుమానం—ఎదుటివారిని అనుమాన దృష్టితో చూడడమే సరిపోతోంది.

పెద్దతనం వచ్చినకొద్దీ, పసితనంలో లాగా, ఇతరుల మీద ఆధారపడడం సహజం. అయినా, పసితనపు మూర్ఖత్వం తనది గాని, బుజ్జిగాడిది కాదు.

నాన్నగారికి విశ్రాంతి కావాలట!

ఉండకూడనిదే విశ్రాంతి! అది ఎక్కువయే యీ ఆలోచనలు!

నాకు అటెండవాల్సింది వాళ్ళుకాదు. ప్రతి విషయాన్ని స్పోర్టివ్‌గా తీసుకుని, వాళ్ళందరి ఆనందాన్ని తనూ పంచుకోవాల్సిన వయస్సిది!

'నాన్నా...ఎలాగుంది—' మంచంమీద, దగ్గరగా కూర్చున్నాడు భాను.

అతని చేతిని ఆప్యాయంగా తన చేతిలోకి తీసుకుంటూ—

'నాకేం భయంలేదు కదురా?' అన్నాడు పశుపతిరావు.

'మేమంతా ఉండగా మీకు భయం ఎందుకు?' అన్నాడు భాను.

'అవును—'

తృప్తిగా ఊపిరిలీసుకుని, విశ్రాంతిగా సర్దుకుని, వొత్తిగిలి పడుకున్నాడు పశుపతిరావు. ●



ఇప్పుడు చిన్న సైజు కూడా లభిస్తున్నది.

లేఖా వాణి



విజయ నిర్మల

టి. ఎస్. వేదవతి, నంద్యాల

మీరు నటించిన తొలి హిందీ చిత్ర మేది? మీరు నటించిన తొలి తెలుగు చిత్రమేది?

జ: తొలి హిందీ చిత్రం 'హంస్ పంఛీ ఏక్ డాల్ కే'. తెలుగులో చిన్నప్పటి తొలి చిత్రం: 'పాండురంగ మహాత్మ్యం'. ఎదిగిన తర్వాత హీరోయిన్‌గా నటించిన తొలిచిత్రం 'రంగుల రాట్నం'

ఎ. వి. ఆర్. కృష్ణ, కామారెడ్డి

'బంగారు గాజులు' లో సోదరిగా ఎనలేని ప్రేమ నందించారు. 'సోదరి'గా కలకాలం నిలచేందుకు ప్రతిగా మీ ఫోటో పంపిస్తారా?

తప్పకుండా.

ఎం. కె. రాజశేఖర్, హిందూపురం

మీరు నటించిన చిత్రముల మీకు నచ్చిన చిత్రమేది?

'సాక్షి'

వి. సుభాషిణి, చీరాల

మా చీరాలలో మీ 'అభిమానసంఘము' పెట్టుటకు నిర్ణయించుకున్నాము— మీకు ఏమైనా అభ్యంతరమా? తెల్పండి.

మీరంత గట్టి నిర్ణయానికి వచ్చాక కాదనడానికి నేనెవర్ని?

పి. దేవప్రసాద్, గుంతకల్

మీరు ఇంతవరకు ఎన్ని చిత్రాలు పూర్తి చేశారు? మీ అడ్రస్ ప్లీజ్?

ఇంతవరకు సుమారు 25 చిత్రాల్లో నటించాను. అడ్రసు: బి 222, 67 వ వీధి, అశోక్ నగర్, మద్రాసు 33.

వై. సుమంత, సామర్లకోట

నా అభిమాన నటుడు హీరో కృష్ణ గారి చిరునామా దయచేసి తెలుపుతారా?

ఇద్దరిదీ ఒకటే చిరునామా.

కృష్ణగారి ప్రక్కన నాయికగా నటిస్తున్న చిత్రాలెన్ని?

18 చిత్రాల్లో.

కె. ఉమాపతి, తంగెడపల్లి

మీ నటనాచాతుర్యాన్ని ప్రదర్శించుకోవడానికి సినిమారంగంలో అవకాశం కలగజేసినవా రెవరు?

తమిళంలో నాగిరెడ్డిగారు. తెలుగులో బి. యన్. రెడ్డిగారు. మళయాళంలో విన్సెంట్ గారు.

యస్. ఉష, వెల్లూరు

నిర్మలక్కయ్యా, కృష్ణ మిమ్మల్ని ఏమని పిలుస్తారు?

'నిర్మలా' అని పిలుస్తారు.

ఇ. శ్రీరామచంద్రమూర్తి, తాడేపల్లిగూడెం

అక్కయ్యా, నువ్వంటే నాకు చాలా యిష్టం. నీవు నటించిన చిత్రాల్లో 'బొమ్మలు చెప్పిన కథలు'లో 'చంప' పాత్ర నాకు చాలా నచ్చింది. ఇప్పుడు ఏయే చిత్రాల్లో నటిస్తున్నారు?

ఇప్పుడు నటించి విడుదలకు సిద్ధంగావున్న చిత్రాలు 'మళ్ళీ పెళ్ళి' 'మా నాన్న నిర్దోషి' 'బందిపోటు భీమన్న' 'తాళిబొట్టు'.

డి. యమ్. కె గాంధి, హైదరాబాదు

యన్. ఎ. టి. వారి 'పాండురంగ మహాత్మ్యం'లో కృష్ణుని పాత్రలో మీరే నని, కాదని మా మిత్రుడు వాదించుకొనుచున్నాము. మీరు ఎవరితో ఏకీభవిస్తారు?

పాండురంగ మహాత్మ్యంలో కృష్ణునిగా వేసింది నేనే!

చెట్టి ఆనందరావు, వినుకొండ

మీరు నటిస్తున్న ఇతర భాషల చిత్రాలు ఏమైనా వున్నాయా? అభిమానులకు మీ ఫోటోలు పంపుతారా?

వున్నాయి పూలరంగడు (తమిళం), నిశాగంధి (మళయాళం). అభిమానులకు ఫోటోలు పంపుతాను

టి. రామచంద్రారెడ్డి, అనంతపురం

చాలమంది నటీనటులు స్వంత బ్యానర్ మీద సొంత చిత్రాలు తీస్తున్నారు కదా! మీరూ కృష్ణ నాయకీ నాయకులుగా ఒక చిత్రం తియ్యరాదా? అది తప్పక విజయం పొందుతుందని భావిస్తున్నాను.

సినిమా తీస్తున్నాం. మీ అభిమానానికి ధన్యవాదాలు.

వి. శాంతకుమారి, వెంకటగిరి

అక్కా, మీ జన్మస్థలమేది? తల్లిదండ్రులెవరు?

జన్మస్థలం మద్రాసు. తండ్రి రామమోహనరావు. తల్లి శకుంతల.


మీకు ఏ పువ్వు ఇష్టము?

ఇష్టమైన పువ్వు—మల్లెపువ్వు

పి వి. కుమారి, రాజమండ్రి

ఎన్. టి. ఆర్.తో మీరు ఏ చిత్రములో నటిస్తున్నారు? ఆ చిత్రం పేరేమిటి?

'పెత్తందార్లు'లో నటిస్తున్నాను.



'సిపాయి చిన్నయ్య'లో నాగేశ్వరరావు ద్విపాత్రాభినయం

చిత్రసమీక్ష :

సిపాయి చిన్నయ్య

కథా సంవిధానం ఎలావున్నా, సాంకేతికంగా మన చిత్రాలస్థాయి పెరుగుతున్నదనడానికి ఇటీవలి కొన్ని చిత్రాలు ఒక ఉదాహరణ. సాంకేతికంగా సంపన్నమైన చిత్రాలు వాటి ప్రత్యేకతను తప్పకుండా నిలబెట్టుకుంటాయి.

రామానాయుడు అభ్యుదయ భావాలుగలయువ నిర్మాత. ఆయన ప్రతి చిత్రంలోనూ ఏదో ఒక ప్రత్యేకత కొట్టొచ్చినట్టు కనబడుతుంది. పట్టిన కథనల్లా బంగారం చేయగల సామర్థ్యం ఆయనకే చలనచిత్ర రంగంలో సుస్థిరస్థానాన్ని చేకూర్చి పెట్టింది ప్రజలకి ఆయన చిత్రంపై విశ్వాసముంది. ఈసారి కూడా ప్రజల విశ్వాసాన్ని తప్పకుండా ఇనుమడింపజేశాడు 'సిపాయి చిన్నయ్య.'

కొన్ని దృశ్యాలు ఎంతో అద్భుతంగా వున్నాయి. వాటి చిత్రీకరణలో వ్యయప్రయాసలే ఆయా సన్నివేశాలకి మెరుగు పెట్టాయి. ఇవి మన చలనచిత్ర రంగం పురోగతికి ఉదాహరణగా నిలుస్తూ చిత్రాన్ని వైశిష్ట్యపూరితంగ తీర్చిదిద్దాయి

చిత్రానికి సంబంధించిన వారంతా సహకరిస్తూ 'టీమ్ స్పిరిట్'తో పనిచేస్తేనే గాని ఇలాంటి చిత్రాన్ని నిర్మించడం కష్టం. అలాంటి సహాయ సంపత్తిని చూరగొన్న నిర్మాత ఎంతయినా అభినందనీయుడు.

ద్విపాత్రాభినయం కథలు ఎత్తుగడ ఎలావున్నా, ఒకరు కొకరుగా మారకపోతె అందులో విశిష్టత కనిపించదు కాని, ఉత్తమమైన అభిరుచితో నిర్మాణం సాగినప్పుడు కథలో కొత్తదనం దానికదే ఏరుగెట్టుకొస్తుంది. సిపాయి చిన్నయ్యలోకూడ అదే జరిగింది.

నాగేశ్వరరావు చిరస్మరణీయమైన నటన ఈ చిత్రంలో కనిపిస్తుంది. వయసుతో సంబంధంలేని ఉత్సాహమైన నటన ఆయన ద్విపాత్రభినయానికి మెరుగు పెట్టింది. ద్విపాత్రబినయమా? ఇద్దరు నాగేశ్వరరావులా చిత్రంలో వున్నది? అని భ్రమపడేంత వుజ్జ్వలంగా ఆయన రెండు పాత్రల్ని తీర్చిదిద్దారు. కెమెరా ట్రిక్కేకావొచ్చు; కాని, కెమెరా నటనలో సహజత్వాన్ని తీసుకొనిరాలేదు. రెండు విభిన్న పాత్రల వాచికాభినయాలు ఒక ఫ్రేమ్‌లో చూపించడం కెమెరామెన్‌కి ఎంత కష్టమో నటుడికీ అంతే కష్టము. ఇందులో నాగేశ్వరరావు కనబరిచిన నటనా వైదుష్యం ప్రత్యేకించి పేర్కొనదగింది. జగ్గయ్య హుందా అయిన నటన కథకి మరింత బలాన్నిచ్చింది. కె. ఆర్. విజయ పాత్ర, ఆ పాత్రలో ఆమె నటన మనసును బాగా కదిలిస్తుంది భారతి నటన అందరినీ అలరిస్తుంది. పాత్ర చిన్నదయినా విశేషమైన ప్రజ్ఞ కనబరిచారు రాజ్‌బాబు అతని అసలైన నటనకి ఈ పాత్ర మచ్చుతునక. మిగతా ముఖ్య పాత్రలని సత్యనారాయణ, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, రావి కొండలరావు, పండరీబాయి మొదలైనవారు పోషించారు. ఎల్ విజయలక్ష్మి నృత్యం ఒక మంచి ఆకర్షణ.

యం. యస్ విశ్వనాథం సంగీతసౌరభం అంతగా కనిపించక పోవడానికి కారణం బహుశా దానిని మింగేసే భారీ చిత్రీకరణే కావొచ్చు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ సహజంగా చక్కగా అమరింది.

నూతన పోకడలతో ఈ చిత్రం ఇంత సర్వాంగ సుందరంగా మలచిన దర్శకుడు జి వి ఆర్. శేషగిరిరావు కృషి బహుధా ప్రశంసనీయం సన్నివేశాలని సర్వజనరంజకం చెయ్యడంలో తనకు తానే సాటి అనిపించుకున్నారు ఈ యువ దర్శకుడు.

మాటలు భమిడిపాటి. ఆత్రేయ రాశారు. పాటలు దాశరధి, ఆత్రేయ, ఆరుద్ర, దేవులపల్లి రాశారు.

రంగుల్లో యస్. యస్. లాల్ కెమెరా భంగిమలు, భాస్కరరావు ఫోటోగ్రఫీ చిత్రంలో ప్రతి అడుగునా మెచ్చే విధంగా వున్నాయి ముఖ్యంగా క్లయిమాక్సు మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేంత మనోహరంగా వుంది.

ఏ కోణంలో చూసినా ఉన్నతస్థానాన్ని అందుకోగల సురేష్ మూవీస్‌వారి 'సిపాయి చిన్నయ్య' నిర్మాత డి. రామానాయుడు కృషి ఎంతయినా ప్రశంసనీయం

—సికరాజు

మీకు తెలుసా?

హిందీ నటి ఆశాపరేఖ్ డాక్టరమ్మ కావాలనుకుంది; కానీ విధి ఆమెను నటిని చేసింది.

తమిళ హాస్యనటుడు నాగేష్ తీరిక దొరికినప్పుడల్లా 'బిలియర్డ్స్' ఆడటం అలవాటు.

పద్మశ్రీ శ్రీమతి పి. భానుమతి చిత్ర లేఖనంలో సిద్ధహస్తురాలట.

ప్రముఖ దర్శక నిర్మాత శ్రీ ఎల్. వి. ప్రసాద్ రోహిణీ పిక్చర్స్ 'తెనాలి రామకృష్ణ' చిత్రంలో మహామంత్రి తిమ్మరసు పాత్రను అద్భుతంగా పోషించారట.

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ నిర్మించిన మొదటి తెలుగు చిత్రంలో తమిళ నటుడు శ్రీ శివాజీగణేశన్ నాయక పాత్రను ధరించాడు.

హిందీ నటుడు శ్రీ అశోక్ కుమార్‌కు గ్రామీణ సంగీతం అంటే చాలా ఇష్టం. పోతు తీరిక దొరికితే తను టేపులో రికార్డు చేసిన పాటలను వినడం అలవాటు.

హిందీ నటి వహీదారహ్మాన్‌కు మద్రాసు సమీపంలో వ్యవసాయక్షేత్రం ఒకటుంది.

నిర్మాత, నటి సావిత్రికి సినిమా పత్రికను స్థాపించాలని పేరు అక్షరాల ఆకాంక్ష.

మున్ముందు చిత్రాలలో నటించనని చెప్పిన హాలీవుడ్ నటి శ్రీమతి ఎలిజబెత్ టెయిలర్ ప్రస్తుతం అరు చిత్రాలలో కథానాయికగా నటించడానికి అంగీకరించిందట.

శ్రీ ఎం. జి. రామచంద్రన్ నిర్మిస్తున్న 'ఇన్ద క్యాగల్' షూటింగు ఇరాన్‌లో జరుగగలదని, అందులో పాల్గొనడానికి కుమారి జయలలిత అగ్రరాజ్యానికి వెళ్ళగలదని తెలుస్తుంది.

సినిమా

కల్పనాచిత్ర నిర్మించనున్న 'సోమరిపోతు' చిత్రంలో శ్రీ కృష్ణ కథానాయకుడి పాత్రను ధరిస్తారు. శ్రీ బాబురావు నిర్మించే ఈ చిత్రానికి భమిడిపాటి రాధాకృష్ణ సంభాషణలను, జి. కె. వెంకటేష్ సంగీతాన్ని సమకూర్చగలరు. శ్రీ వి. రామచంద్రరావు డైరెక్టు చెయ్యగలరు.

* * *

శ్రీ నాగేశ్వరరావు తండ్రీ కొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్న 'ధర్మదాత' చిత్రం శారద స్టూడియోలో శరవేగంతో తయారౌతూంది. శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎడిటరు దర్శకుడు సంజీవిగారే. తల్లిగా శ్రీమతి షావుకారు జానకి, ప్రేమించి పెండ్లాడే యువతిగా కుమారి కాంచన నటిస్తున్న ఈ సాంఘికంలోని ప్రధానపాత్రలను నాగభూషణం, పద్మనాభం, గీతాంజలి రమణారెడ్డి, రేలంగి, సూర్యకాంతం పోషిస్తున్నారు. ఈ చిత్రానికి లక్ష్మీఫిలింస్ పంపిణీదారులు. ఈ చిత్రానికి పినిసెట్టి మాటలను, చలపతిరావు సంగీతాన్ని, వెంకటరత్నం కెమెరాను నిర్వహిస్తున్నారు.

* * *

శ్రీ డి. మధుసూదనరావు నిర్మిస్తున్న అన్నపూర్ణా పిక్చర్స్ వారి సాంఘికం శారదలో త్వరితగతిని తయారౌతూంది. శ్రీమతి సులోచనారాణి కథకు శ్రీ డి. వి. నరసరాజు సంభాషణలను సమకూర్చారు. శ్రీ ఓ. యోగానంద్ దర్శకత్వం నెరపుతున్న ఈ చిత్రంలోని ముఖ్య భూమికలను నాగేశ్వరరావు, నాగభూషణం, గుమ్మడి, పద్మనాభం, కృష్ణంరాజు, భారతి, చంద్రకళ, మంజుల, సూర్యకాంతం ధరిస్తున్నారు. ఈ చిత్రానికి రాజేశ్వరరావు సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం నవయుగద్వారా విడుదలవుతుంది.

* * *

పినప్ పిక్చర్స్ అధినేత శ్రీ ఎ. గోవిందరాజన్ నిర్మిస్తున్న సాంఘిక చిత్రం యొక్క షూటింగు మద్రాసులోని వారి స్వంత స్టూడియోలో జరుగుతూ వుంది. శ్రీ వి. మధుసూదనరావు దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రానికి శ్రీ ఆత్రేయ రచనను, రాజేశ్వరరావు సంగీతాన్ని, వెంకటరత్నం ఛాయను నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, పద్మనాభం, కృష్ణంరాజు, కె. వి. చలం, వాణిశ్రీ, కాంచన, గీతాంజలి పోషిస్తున్నారు. ఈ చిత్రం నవయుగా ఫిలింస్ద్వారా విడుదలవుతుంది. ఈ చిత్రానికి శ్రీ శాస్త్రి సహనిర్మాత.

* * *

జగపతి ఫిలింస్‌వారి 'అక్కా చెల్లెలు' షూటింగు శారద స్టూడియోలో పూర్తయింది. శ్రీ ఆత్రేయ మాటలను, మహదేవన్ సంగీతాన్ని, వెంకటరత్నం కెమెరా శాఖలను నిర్వహించిన ఈ చిత్రాన్ని ఎడిటరు శ్రీ ఎ. సంజీవి డైరెక్టు చేసారు. శ్రీ వి. కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణ, గుమ్మడి, పద్మనాభం, 'షావుకారు' జానకి, విజయనిర్మల, సూర్యకాంతం, శాంతకుమారి, విజయలలిత, రమాప్రభ ముఖ్య పాత్రలను



'మా నాన్న నిర్దోషి'లో విజయలలిత

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

